ఇతర రాష్ట్రాలు, ప్రపంచ దేశాల ముఖ్యమైన పరిణామాలు
సామాజిక, ఆర్థిక, రాజకీయ పుస్తక సమీక్షలు
ప్రతి ఆదివారం 'వార్త' మెయిన్‌లో ఒక పూర్తి పేజీ

epaper.vaartha.com WWW.VAARTHA.COM

తెలుగు జాతీయ దినపత్రిక

# వార్త

విజయవాడ : fb.com/vaartha

PUBLISHED FROM VIJAYAWADA, HYDERABAD, VISAKHAPATNAM, RAJAHMUNDRY, KADAPA, NIZAMABAD, ONGOLE, WARANGAL, TIRUPATHI, ANANTAPUR, KURNOOL, KARIMNAGAR, MAHABUBNAGAR, KHAMMAM, NELLORE, NALGONDA, GUNTUR, TADEPALLIGUDEM,SRIKAKULAM

7-9-2022 బుధవారం సంపుటి : 28 సంచిక : 218, పేజీలు : 10+4 వెల : 6.50



దసరా ఉత్సవాలకు శరవేగంగా ఏర్పాట్లు 6లో

ఆసియాకప్‌లో భారత్‌పై శ్రీలంక గెలుపు 'ఆట'లో



బంగ్లా ప్రధాని షేక్ హసీనా మంగళవారం న్యూఢిల్లీలో ప్రధాని మోడీతో భేటీ దృశ్యం

## గౌతంరెడ్డి సంగం బ్యారేజి

# జాతికి అంకితం

### గత మూడేళ్లలో ఒక్క కరవు మండలం లేదు

### ఈసారి 175 సీట్లు ఖాయం: సిఎం జగన్

**సంగం(నెల్లూరు) సెప్టెంబర్ 6 ప్రభాతవార్త:** దివంగత నేత వైఎస్ రాజశేఖర్‌రెడ్డి ఆశయసాధనలో భాగంగా ప్రాజక్టులకు అధిక ప్రాధాన్యత ఇస్తున్నట్లు రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి తెలిపారు. శ్రీ పొట్టిశ్రీరాములు నెల్లూరు జిల్లాలోని మేకపాటి గౌతంరెడ్డి సంగం బ్యారేజిని ప్రారంభించిన అనంతరం దివంగతనేత వైఎస్ రాజశేఖర్‌రెడ్డి, మేకపాటి గౌతంరెడ్డి విగ్రహాన్ని ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గత ప్రభుత్వాలు సంగం, నెల్లూరు బ్యారేజిలు విస్మరిస్తే రూ 358 కోట్లు వెచ్చించి రెండు బ్యారేజిలు పూర్తి చేశామని తెలిపారు. సంగం బ్యారేజి పూర్తి అయినందువల్ల ఆత్మకూరు నియోజకవర్గం, సర్వేపల్లి, కోవూరు, నెల్లూరు రూరల్,కావలి నియోజకవర్గాల రైతాంగానికి ఎంతో ఉపయోగపడుతుందని అన్నారు. భగవంతుడి దయవల్ల రాష్ట్రంలో విస్తారంగా వర్షాలు కురుస్తున్నాయి. మూడు సంవత్సరాలలో ఒక్క మండలంకూడా కరువుమండలంగా ప్రకటించలేదనిఅన్నారు. బ్రిటిష్ హయాంలో ఏర్పాటు చేసిన సంగం ఆనకట్ట దెబ్బతిని పోతే ఎవ్వరు పట్టించుకోలేదని, దివంగనేత వైఎస్ రాజశేఖర్‌రెడ్డి రెండు బ్యారేజిలు శంకుస్థాపన చేస్తే ఆరెండు బా ్యరేజిలు పూర్తి చేశానని తెలిపారు. గత ప్రభుత్వం సంగం బ్యారేజి కోసం కేవలం 30 కోట్లు మాత్రమే ఖర్చు చేసిందని చెప్పారు.రెండు సంవత్సరాలు


సంగం బ్యారేజీవద్ద నదీ పూజచేస్తున్న సీఎం జగన్

కరోనా,వరదలు అనేక సమస్యలు వచ్చినా ఎదుర్కొన్నామన్నారు. గౌతంరెడ్డి నాకు మంచి మిత్రుడు ఆయన భౌతికంగా దూరం అయినా చిరస్థాయిగా అందరి మనస్సులో ఉండాలని సంగం బ్యారేజికి ఆయన పేరు పెట్టడం జరిగిందన్నారు. అనంతరం మాజీ ఎంపి మేకపాటి రాజమోహన్‌రెడ్డి మాట్లాడుతూ సంగం బ్యారేజి నిర్మాణానికి నా బిడ్డ గౌతంరెడ్డి పేరు పెట్టినందుకు ≫2

## భారత్ జోడో నేడు ఆరంభం

### కన్యాకుమారిలో కాంగ్రెస్ అగ్రనేతలు

**న్యూఢిల్లీ, సెప్టెంబరు 6:** అధికార ఎన్‌డిఎ కూటమి నియంతృత్వపాలనను అంతమొందిస్తామని, నిరుద్యోగం, ధరల పెరుగుదల, దర్యాప్తు ఏజెన్సీలను విపక్షనేతలపై ప్రయోగించి కక్షపూరిత రాజకీయాలకు పాల్పడుతున్న బిజెపికి చెక్‌పెట్టేందుకు కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలోనిర్వహించ తలపెట్టిన భారత్‌జోడో యాత్రకు పార్టీపరంగా అన్ని ఏర్పాట్లు పూర్తిచేసారు. కన్యాకుమారినుంచి ఈ యాత్రను ప్రారంభించేందుకు పార్టీశ్రేణులు అన్నీకూడా తమిళనాడుకు చేరుకున్నాయి. మొత్తం 3500 కిలో మీటర్ల మేర పాదయాత్రను నిర్వహించి అధికార బిజెపి ఆగడాలను ప్రజల్లోకి తీసుకెళతామని కాంగ్రెస్‌పార్టీ ముందునుంచీచెపుతోంది. ముందుగా శ్రీపెరొంబుదూరులో దివంగత ప్రధాని రాజీవ్ గాంధీ స్మృతి వనంవద్ద నివాలులు అర్పించిన అఅనంతరం యాత్రను ప్రారంభిస్తారు.

ఈ శతా బ్దంలోనే భారత్‌జోడో యాత్రను అతిపెద్ద యాత్రగా పేర్కొంటున్నారు. కక్షపూరిత రాజకీయాలు, భయాందోళనలకు గురిచేసే కుట్రలకు వ్యతి రేకంగా జరిగే ర్యాలీలో అన్ని వర్గాలు పాల్గొనాలని ఇప్పటికే కాంగ్రెస్ పార్టీ పిలుపునిచ్చింది.

## ఆ '144'పైనే బిజెపి గురి!



### జెపి నడ్డా అధ్యక్షతన అమిత్‌షా, మంత్రులు భేటీ

### ప్రతి కేంద్రమంత్రికి 4 నియోజకవర్గాలు అప్పగింత

**న్యూఢిల్లీ, సెప్టెంబరు 6:** 2024 సార్వత్రిక ఎన్నిల్లో గెలుపే లక్ష్యంగా బిజెపి వ్యూహాలు మొదలు పెట్టింది. ఇందులో భాగంగా పలు రాష్ట్రాల పరిధిలోని 144 లోక్‌సభ స్థానాలపై ప్రత్యేకంగా దృష్టి సారించేందుకు సిద్ధమైంది. ముఖ్యంగా గతంలో ఎన్నడూ గెలవని లోక్‌సభ నియోజకవర్గాల్లో ఈసారి ఎలాగైనా పట్టు సాధించాలని భావిస్తోంది. ఇందుకోసం ప్రత్యేక రోడ్‌మ్యాప్‌ను రూపొందించేందుకు ముఖ్యనేతలతో నేడు మేధోమథనం జరపనుంది. గత లోక్‌సభ ఎన్నికల్లో అతి తక్కువ మెజార్టీతో నష్టపోయిన నియోజకవర్గాలను ఈసారి ఎలాగైనా పార్టీ ఖాతాలోకి తీసుకురావాలన్న లక్ష్యంతో కాషాయదళం ఉంది. 144 స్థానాల్లో తక్కువ మెజార్టీ రావడంతో ఈసారి ఆ సీట్లు తమకే వచ్చేవిధంగా చూస్తే లోక్‌సభలో మరింత పుంజుకుని ఏకైక అతిపెద్ద పార్టీగా అవతరిస్తామని భావిస్తోంది. అయితే ఇప్పటికే ఈ స్థానాల్లో 100 సీట్లకుపైగా ప్రతిపక్షాలుగెలిచాయి. వాటిలో కాంగ్రెస్‌అత్యధికంగా 53స్థానాలు గెలుచుకుంది. బిజెపి కేంద్ర కార్యాలయంలో ≫7


పోలీసు స్టేషన్‌లో ఒకరి ఆత్మహత్య 2లో


## కాకినాడ కేంద్రీయ విద్యాలయంలో 18మంది విద్యార్థులకు అస్వస్థత

**కాకినాడ రూరల్, సెప్టెంబరు 6, ప్రభాతవార్త:** కాకినాడ రూరల్ మండలం వలసపాకల గ్రామ పంచాయతీ సమీపంలో గల కేంద్రీయ విద్యాలయం విద్యార్థులు ఒక్కసారిగా కళ్ళు తిరిగి వాంతులు చేసుకోవడం స్థానికంగా సంచలనం సృష్టించింది.ఈ పాఠశాలలో సుమారు 420 మంది విద్యార్థులు చదువుతున్నారు. ప్రతీ రోజూలానే మంగళవారం స్కూల్‌కి వెళ్లిన విద్యార్థుల్లో 6వ తరగతి చదువుతున్న విద్యార్థులు ఒక్కసారిగా అస్వస్థతకు గురయ్యారు. అసలు ఏం జరిగిందో అర్థం కాని పరిస్థితి అస్వస్థతకు గురైన విద్యార్థులను స్కూల్ ప్రధాన ఉపాధ్యాయుడు, సిబ్బంది హుటాహుటీన స్థానిక కాకినాడ ప్రభుత్వ హాస్పిటల్‌కు చేర్చారు. అయితే ఇలా ఒక్కసారిగా విద్యార్థులు ఊపిరి పీల్చుకోవటానికి ఇబ్బంది పడటం, వాంతులు చేసుకోవటం అర్థం కాని ప్రశ్నగా మిగిలింది.

సోమవారం టీచర్స్ డే సందర్భంగా స్కూల్లో ఉపాధ్యాయులు వేడుకలు నిర్వహించారు. ఆ వేడుకల సందర్భంలో స్నోస్ప్రే ఉపయోగించారు. సదరు వాసన బయటకు వెళ్లకుండా మంగళవారం తరగతి గదిలోకి వెళ్లిన విద్యార్థులు పీల్చటంవల్ల ఒక్కసారిగా అస్వస్థతకు గురైనట్లు కొంతమంది భావిస్తున్నారు. మంగళవారం 6వ తరగతి చదువుతున్న విద్యార్థి పుట్టినరోజు కావటంతో క్లాస్ రూంలో సహచర విద్యార్థులకు చాక్లెట్‌లు పంచాడు. అది తినడం వల్ల ఈ విధంగా అస్వస్థతకు గురైనట్లు కొంతమంది చెబుతున్నా చాక్లెట్ ≫2





E-book today at www.marutisuzuki.com or visit your nearest Maruti Suzuki dealership. | Maruti Suzuki vehicles are now available under CSD & CPC* | For bulk order, mail at: nishant.vijayvergia@maruti.co.in.

AUTHORISED DEALERS: CENTRAL ANDHRA: VISHNU CARS PVT. LTD.: (NELLORE) CALL: 9100776888. NOVELTY REDDY & REDDY: (BHIMAWARAM) CALL: 9948814222. MITHRA AUTO: CALL: 8297174444. SANTOSH: CALL: 9209094999. VARUN: CALL: 9885260333. BHARGAVI: (NELLORE) CALL: 9848074447. JAYALAKSHMI: (GUNTUR) CALL: 7093522444, (ONGOLE) CALL: 9618599433. REDDY & REDDY MOTORS: (ELURU) CALL: 9133377574. E-OUTLETS: VARUN: (GUDIWADA) CALL: 9885260333, (JAGGIAHPET) CALL: 9885260333, (NUZVID) CALL: 9885260333. MITHRA AUTO: (MACHILIPATNAM) CALL: 8886063493. JAYALAKSHMI: (CHIRALA) CALL: 9100980063, (TENALI) CALL: 9100790152, (NARASARAOPET) CALL: 9959963538. BHARGAVI: (KAVALI) CALL: 7658923339, (GUDUR) CALL: 7658923339. REDDY & REDDY: (JANGAREDDY GUDAM) CALL: 9912911455, (TANUKU) CALL: 9553514455.

**Offer includes consumer offer, retail support, exchange offer, and ISL/ Corporate offer (wherever applicable) on S-Presso (MT Petrol- V & V+ variants only). ^Gold coin offer up to ₹5 000 is Applicable on select Models/ variants of S.Presso and value of coin may vary depending on variant. Gold coin offer is valid on Invoicing till 30th September 2022. ***Terms & Conditions apply. Finance scheme details mentioned in the Advertisement are at the sole discretion of the financier and terms and conditions as specified by the financier shall apply. Credit at the sole discretion of the bank. ^^Up to 100% on-road funding is provided by select financiers only. The terms and conditions are subject to change without any prior notice. Accessories and features shown in the pictures may not be a part of the standard equipment and may vary according to the variant. #As certified by Test Agency Under Rule 115 (G) of CMVR 1989. (CMVR is an Acronym for Central Motor Vehicles rules, 1989). Mileage Mentioned is for VXI(O) AGS & VXI+(O) AGS. *For details on functioning of safety features, including airbags, kindly refer to the owner's manual. Creative Visualization. The black glass is the vehicle is due to the lightning effect. Images used are for illustration purposes only. Colors shown may vary from actual body colors due to printing on paper. All offers are brought to you by Maruti Suzuki dealers only. Offers may vary from variant to variant. All offers shown are valid for limited period & for limited stock only. For more details, please contact your nearest ARENA dealership. Maruti Suzuki India Limited reserves the right to discontinue offers without notice. Above offer is valid till 30th September 2022.



మంగళవారం న్యూఢిల్లీలో రాష్ట్రపతి ద్రౌపది ముర్ముతో భేటీ అయిన బంగ్లా ప్రధాని హసీనా

# జాతికి అంకితం

≫ ముఖ్యమంత్రి జగన్‌మోహన్‌రెడ్డికి నా కుటుంబం రుణపడి ఉంటుందని అన్నారు. సంగం వద్ద మూడు నదులు కలుస్తాయని పినాకిని, బీరాపేరు, బొగ్గేరు అందువల్లనే దీనిని సంగంగా పిలుస్తున్నారని ఇక్కడ ప్రసిద్ధి చెందిన దేవాలయం కూడా ఉందన్నారు. గౌతంరెడ్డి చిత్తశుద్ధితో సంగం ఆనకట్ట వద్ద నదిలో నిమజ్జనం చేయడం జరిగిందని అన్నారు. దివంగతనేత వైఎస్ రాజశేఖర్‌రెడ్డి మొదలు పెట్టిన ప్రాజెక్టులన్నీ సిఎం జగన్‌మోహన్‌రెడ్డి పూర్తి చేస్తున్నారని ప్రశంసించారు. రానున్న రోజులలో 175 స్థానాలకు 175 స్థానాలు తప్పక వస్తాయని తెలిపారు. అలాగే 25 ఎంపి సీట్లు వస్తాయని చెప్పారు. కేంద్రంలో సంకీర్ణ ప్రభుత్వం ఏర్పడడం ఖాయమని ప్రత్యేక హోదా వస్తుందని చెప్పారు. మేదావులు సైతం జగన్‌మోహన్‌రెడ్డిని అభినందిస్తున్నారని ఆయన ప్రశంసించారు. జలవనరులశాఖామంత్రి అంబటిరాంబాబు మాట్లాడుతూ తండ్రి శంకుస్థాపన చేస్తే తనయుడు ప్రారంభోత్సవం చేయడం అద్భుతమన్నారు. స్వతంత్రం వచ్చిన తరువాత ఏ ప్రభుత్వం ప్రాజెక్టులపైన దృష్టి పెట్టలేదన్నారు. దివంగతనేత వైఎస్ రాజశేఖర్‌రెడ్డి ప్రాజెక్టులపైన దృష్టి పెట్టారని ప్రశంసించారు. మేకపాటి వారి కుటుంబం జగన్‌మోహన్‌రెడ్డి కష్టకాలంలో ఆయన వెన్నంటి వున్నారని,సంగం బ్యారేజికి గౌతంరెడ్డి పేరు పెట్టడం అభినందనీయమని అన్నారు.అనంతరం ఆత్మకూరు శాసనసభ్యులు మేకపాటి విక్రమ్‌రెడ్డి మాట్లాడుతూ మా అన్న మేకపాటి గౌతంరెడ్డి పేరు సంగం బ్యారేజికి పెట్టినందుకు సిఎంకి ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. ప్రతి పేదవాడు ఎదగాలన్నదే జగనన్న ధ్యేయమని అన్నారు. ఎంజిఆర్ బ్యారేజ్ వల్ల 5 లక్షల ఎకరాలకు పుష్కలంగా నీరు అందుతుందని అన్నారు. ఆత్మకూరు సోమశిల ఎస్‌హెచ్ రోడ్ వేయాలని ఆయన కోరారు. సంగం మండలంలో పొర్లుకట్టలు అత్యంత కీలకమని చెప్పారు. రాబోయే ఎన్నికలలో ఆత్మకూరు నియోజకవర్గం టాప్ టెన్‌లో ఉంటుందని చెప్పారు. జిల్లా కలెక్టర్ చక్రధర్‌బాబు మాట్లాడుతూ గౌతంరెడ్డి సంగం బ్యారేజి, నెల్లూరు బ్యారేజ్ ప్రారంభం కావడంతో 5 లక్షల ఎకరాలు రెండు కార్లు సస్యశ్యామలంగా పండుతాయని అన్నారు. ట్రాన్స్‌పోర్టుమరో అభివృద్ధి చెందుతుందని చెప్పారు. ఈ కార్యక్రమంలో వ్యవసాయశాఖా మంత్రి కాకాణి గోవర్ధన్‌రెడ్డి, ఎంపి ఆదాల ప్రభాకర్‌రెడ్డి, వేమిరెడ్డి ప్రభాకర్‌రెడ్డి, వెంకటగిరి శాసనసభ్యులు ఆనం రామనారాయణరెడ్డి, మాజీమంత్రి అనిల్‌కుమార్‌యాదవ్, రూరల్ శాసనసభ్యులు కోటంరెడ్డి శ్రీధర్‌రెడ్డి, కావలి ఎమ్మెల్యే రామిరెడ్డి ప్రతాప్‌కుమార్‌రెడ్డి, రాజ్యసభ సభ్యులు బీదా మస్తాన్‌రావు, నేదురుమల్లి రాంకుమార్‌రెడ్డి, సూళ్లూరుపేట శాసనసభ్యులు కలివేటి సంజీవయ్య, ఎస్‌పి విజయరావు కార్యక్రమంలో పాల్గొన్నారు. ఆత్మకూరు,నెల్లూరు ఆర్‌డిఒలు, తహసిల్దారు జయవర్దన్,ఎంపిడిఒ ,స్దానిక నాయకులు మండల పార్టీ కన్వీనర్ పులగం శంకర్‌రెడ్డి,జడ్‌పిటిసి సభ్యురాలు రావులలక్ష్మీ, నాయకులు కంఠాబత్తినరఘునాదరెడ్డి,ఆనం ప్రసాద్‌రెడ్డి,రావుల ప్రసాద్‌గౌడ్,కోటంరెడ్డి బాలకృష్ణారెడ్డి, సూరా శ్రీనివాసులురెడ్డి,పగడాల రఘురామయ్య,కర్నాటి రవీంద్రరెడ్డి, సంగం సర్పంచ్ నిమ్మల రమణమ్మ, ఎంపిటిసి సభ్యులు ముడిమల్లికార్జునరెడ్డి, కాకుమదుసూదన్‌యాదవ్, ఫణీంద్రరెడ్డి, కరకంబాకం శంకరయ్య, రామారావు తదితరులు పాల్గొన్నారు.

# పోలీసుస్టేషన్‌లో ఒకరి ఆత్మహత్య


**పాలకొండ/శ్రీకాకుళం క్రైం, సెప్టెంబర్ 6 ప్రభాత వార్త:** శ్రీకాకుళం జిల్లా ఆమదాలవలస నియోజకవర్గం బూర్జ పోలీస్‌స్టేషన్‌లో ఒక వ్యక్తి అనుమానస్పదంగా మృతిచెందిన సంఘటన మంగళవారం రాత్రి తీవ్ర కలకలం రేపుతోంది. ఇదే మండలం సుంకరిపేట గ్రామానికి చెందిన మురపాక మహేష్(42) అనే వ్యక్తి బూర్జ పోలీస్ స్టేషన్‌లో మంగళవారం సాయంత్రం ఉరివేసుకొని మృతిచెందాడు. అయితే మహేష్‌ను రెండు రోజుల క్రితం ఒక కేసు విషయమై ఇంటరాగేషన్‌కు తీసుకు వచ్చినట్టు సమాచారం. వివరాల్లోకి వెలితే మూడు రోజుల క్రితం సుంకరిపేట గ్రామంలో మహేష్ భార్య విఆర్‌ఎగా పనిచేస్తున్న శ్రీదేవి ఆత్మహత్యకు పాల్పడింది. భర్త మహేష్ కారణంగా మరణించా డని ఆమె బంధువులు పోలీస్‌స్టేషన్‌లో ఫిర్యాదు చేశారు. ఈ విషయమై దర్యాప్తు చేసేందుకు మరుసటి రోజు భర్త మహేష్‌ను బూర్జ పోలీసులు స్టేషన్‌కు తీసుకువచ్చారు. అయితే దర్యాప్తు చేస్తుండగా మహేష్ పోలీస్‌స్టేషన్‌లోనే ఉరివేసుకొని ఆత్మహత్యకు పాల్పడినట్టుగా సమాచారం. ఇది గమనించి విషమపరిస్థితిలో ఉన్న మహేష్‌ను పోలీ సులు పాలకొండ ఏరియా ఆసుపత్రికి ప్రథమ చికత్స కోసం తరలించగా అక్కడ చికిత్స పొందుతూ ప్రాణాలు వదిలినట్టు ఏరియా ఆసుపత్రి వర్గాలు వెల్లడించాయి. మహేష్ మృతదేహాన్ని పోస్టుమార్టం రూంకు తరలించి పై అధికారులకు సమచారమందించారు. మహేష్ మృతికి గల కారణాలు తెలియాల్సి వుంది.

ఇదిలా వుండగా బూర్జ పోలీస్‌స్టేషన్‌లో మహేష్ మృతిచెందిన సంఘటన తీవ్ర కలకలం రేపుతోంది. ఇంటరాగేషన్ చేస్తుండగా మహేష్ ఆత్మహత్యకు పాల్పడడంతో మహేష్ పోలీసుల ఇంటరాగేషన్ వల్ల మనస్థాపంతో మృతిచెందాడా లేక ఏ ఇతర కారణాలతో మృతిచెందాడా అన్న అనుమానాలు రేకెత్తుతున్నాయి.

అయితే పాలకొండ ఏరియా ఆసుపత్రిలో బూర్జ, పాలకొండ పోలీస్‌స్టేషన్‌కు చెందిన ఎస్ఐలు, పోలీసులు పెద్దఎత్తున కావలా కాశారు. ఏరియా ఆసుపత్రి వద్ద మహేష్ బంధు వులు ఆందోళన చేయవచ్చన్న అనుమానం ఒకటి కాగ, పోలీసులు ఇంటరాగేషన్ ఫలితం మరో కారణం కావచ్చని బంధువులు ఆరోపిస్తున్నారు. సంఘటన తెలుసు కున్న శ్రీకాకుళం జిల్లా ఎస్పీ బూర్జ పోలీస్‌స్టేషన్‌కు వచ్చి ఆరా తీసినట్టు, అలాగే పాలకొండ ఏరియా ఆసుపత్రికి వస్తున్నట్టు తెలుసు కున్న మీడియా వర్గాలు పెద్దఎత్తున ఆసుపత్రి వద్దకు చేరుకుని విషయం తేటతెల్లం చేసేందుకు ప్రయత్నించాయి. అయితే ఎవరికీ మహేష్ మృత దేహాన్ని కూడా చూపించకపోవడం ఈ ఆత్మ హత్యపై అనుమా నాలు మరింత రేకెత్తుతున్నాయి.

# తెలంగాణలో 57 బిజెపి సెంట్రల్ టీమ్‌ల సర్వే

**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి, హైదరాబాద్, సెప్టెంబరు6:** తెలంగాణలో పట్టు బిగించేందుకు జాతీయ బిజెపి పావులు కదుపుతోంది. వచ్చే ఎన్ని కలో అధికారంలోకి రావడమే లక్ష్యంగా ప్రణాళికలు రూపొందిస్తోంది. ఇప్పటికే పార్టీ బలంపై రాష్ట్ర వ్యాప్తంగా సర్వే చేపట్టింది. ఇందులో భాగంగా తెలంగాణకు బిజెపి సెంట్రల్ టీమ్‌లను పంపింది. మూడు నెలలుగా తెలంగాణను బిజెపి సెంట్రల్ టీమ్‌లు జల్లెడపడుతున్నాయి. మొత్తం57 టీఎంలు రాష్ట్రానికి వచ్చినట్లు బిజెపి వర్గాలే చెబుతున్నాయి. ఇక పోలింగ్ బూత్లు వారీగా సెంట్రల్ టీంలు పూర్తి సమాచారాన్ని సేకరించాయి. ప్రతి నియోజక వర్గంలో ఆయాపార్టీల బలం, అభ్యర్థుల బలాబ లాలు, సామాజిక వర్గాల వారీగా డిటైల్డ్ రిపోర్ట్‌ను తయారు చేశాయి. సెంట్రల్ టీమ్స్ ఇచ్చిన రిపోర్ట్ ఆధారంగా మూడు రోజులుగా బిజెపి కార్యాల యంలో సమీక్షలు జరుగుతున్నాయి. నియోజక వర్గాల వారీగా ఆశావాహుల జాబితాను కూడా కమలం ఎపార్టీ సిద్ధం చేసింది. పని తీరు బాగా లేని పలువురు జిల్లాల అధ్యక్షులకు తీరు మార్చు కోకుంటే వేటు తప్పదని హెచ్చరికలు కూడా జారీ చేసింది. ఈమేరకు నాంపల్లి బిజెపి రాష్ట్ర కార్యాల యంలో ఎస్సీ మోర్చా,మహిళా మోర్చాలపై రాష్ట్ర అధ్యక్షుడు బండి సంజయ్ సమీక్ష నిర్వహించారు.



రాష్ట్ర ప్రభుత్వ క్యాన్సర్ వైద్య సలహాదారు నోరి దత్తాత్రేయుడుతో చర్చిస్తున్న మంత్రి విడదల రజిని

# 'ఆరోగ్యశ్రీ' ద్వారా అన్నిరకాల కేన్సర్ చికిత్సలు: మంత్రి విడదల రజిని

**చిలకలూరిపేట (పల్నాడుజిల్లా), సెప్టెంబరు6 ,ప్రభాతవార్త:** ఆరోగ్యశ్రీ పథకం ద్వారా అన్నిరకాల క్యాన్సర్ చికిత్సలు చేయటం జరుగుతుందని రాష్ట్ర వైద్య ఆరోగ్యశాఖా మంత్రి విడదల రజిని అన్నారు. రాష్ట్ర ప్రభుత్వ క్యాన్సర్ వైద్య సలహాదారుడు నోరి దత్తాత్రేయుడుతో ఆమె క్యాన్సర్‌పై ప్రత్యేకంగా చర్చించారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ క్యాన్సర్ పై పూర్తిస్దాయి విజయం సాధించటమే లక్ష్యంగా ముఖ్యమంత్రి వైయస్ జగన్‌మోహన్‌రెడ్డి పనిచేస్తున్నారని తెలిపారు. విలేజ్, వార్డుక్లీనిక్స్ ద్వారా తొలిదశలోనే క్యాన్సర్‌కేసులను గుర్తించి ప్రజలకు అవగాహన కల్పించేందుకు ప్రత్యేక ప్రణా ళిక రూపొందించామని తెలిపారు. క్యాన్సర్ స్క్రీనిం గ్‌పై గ్రామస్దాయి సిబ్బందికి శిక్షణ ఇస్తున్నామని, త్వరలో తీసుకువస్తున్న ఫ్యామిలిడాక్టర్ విధానం ద్వారా గ్రామస్దాయిలోనే క్యాన్సర్ రోగానికి సంబం దించి ప్రజలకు విస్తృత స్క్రీనింగ్ చేపడతామని తెలిపారు. క్యాన్సర్ తొలిదశలోనే గుర్తిస్తే సుల భంగా నయంచేయవచ్చునని తెలిపారు. రాష్ట్రంలోని మెడికల్ కాలేజీలలో క్యాన్సర్ చికిత్సకోసం లైనాక్ మిషన్లు ఏర్పాట్లు చేయాలని ఇప్పటికే ముఖ్యమంత్రి ఆదేశాలు జారీచేశారని తెలిపారు. విశాఖపట్నం, తిరుపతి, గుంటూరు నగరాలలో క్యాన్సర్ నివా రణకు సెంటర్ ఆఫ్ ఎక్స్‌లెన్స్ ఏర్పాటుకు సిద్దం చేస్తున్నామన్నారు. క్యాన్సర్ వైద్య సలహాదారుడు నోరి దత్తాత్రేయుడు మాట్లాడుతూ క్యాన్సర్‌లో 33శాతం వరకూ ముందుగా గుర్తించి చికిత్స అందిస్తే వెంటనే నయంఅవుతుందని అన్నారు. మహిళలలో వచ్చే నోటి, రొమ్ము, గర్భాశయ ముఖ ద్వారా క్యాన్సర్‌లలో 49శాతం ప్రాధమిక దశలోనే గుర్తిస్తే చికిత్సకు పెద్దగా ఖర్చుచేయవలసిన అవ సరం ఉండదన్నారు. వారికి పూర్తిగా నయంచేసే అవకాశంకూడా ఉందన్నారు. రొమ్ముక్యాన్సర్ ప్రాధమికంగా గుర్తిస్తే రూలక్షలోపు ఖర్చుతో 99 శాతం నయమయ్యే అవకాశం ఉందని ఆయన వివరించారు. నేషనల్ డేటాబేస్‌తో ఎపిలోని క్యాన్సర్‌డేటాను అనుసంధానించేలా ప్రత్యేక ఏర్పాట్లు చేశామని తెలిపారు. టాటా ఇనిస్టిట్యూట్ మద్దతుతో గొప్ప క్యాన్సర్ వైద్య చికిత్సా కేంద్రాన్ని ఏర్పాటు చేసుకోగలిగామని ఆయన తెలిపారు. రాష్ట్రంలోని క్యాన్సర్ చికిత్సకు పూర్తిగా వైద్యం అందిం చాలనే లక్ష్యంతో ముఖ్యమంత్రి ముందుకు వెళుతున్నారని ఆయన ఈ సందర్భంగా వివరించారు.

# విద్యార్థులకు అస్వస్థత

≫ తినని వారు సైతం అస్వస్థతకు గురవ్వటం అంతుచిక్కని మిస్టరిగా మారింది.

**తక్షణం స్పందించిన అధికార యంత్రాంగం..**

కేంద్రీయ విద్యాలయంలో విద్యార్థుల అస్వస్థత విషయం తెల్సిన రూరల్ మండల విద్యాశాఖాధి కారి గణేష్‌బాబు, డిఎస్పి వి.భీమారావు, రూరల్ సిఐ ఆకుల మురళీకృష్ణ, ఫుడ్ ఇన్‌స్పెక్టర్ నాగూర్, డిఎంహెచ్‌ఓ డాక్టర్ ఆర్.రమేష్, పండూరు పిహెచ్‌సి వైద్యులు నారాయణరావు, ఆరోగ్యశాఖ అధికారులు, ఆశా కార్యకర్తలు, పాఠశాలకు చేరుకుని పరిశీలించి తగుజాగ్రత్తలు తీసుకున్నారు.

**కేంద్రీయ విద్యాలయాన్ని సందర్శించిన ప్రముఖులు..**

కేంద్రీయ విద్యాలయంలో విద్యార్థులు అస్వస్థతకు గురైయ్యారన్న వార్త దావనంవ్యాపించింది. సదరు స్కూల్ చదువుతున్న దాదాపు 420 మంది విద్యా ర్థులు తల్లి దండ్రులు ఒక్కసారిగా తల్లడిల్లి పోయారు. సమాచారంతెల్సిన రాష్ట్ర జనసేన పిఏసి సభ్యులు పంతంనానాజీ, వైసిపి నాయ కులు రూరల్ మండలం జడ్పిటిసి సభ్యులు నురుకుర్తి రామకృష్ణ(కిట్టు), భారతీయ జనతా పార్టీ జిల్లా అధ్యక్షులు చిలుకూరి రామ్‌కుమార్, జిల్లా ప్రధానకార్యదర్శి రంబాల వెంకటేశ్వరరావు, కాళ్ల ధనరాజా, తదితరులు పాఠశాలకు చేరుకుని పరిశీలించారు.

ఈసందర్భంగా జనసేననాయకుడుపంతం నానాజీ మాట్లాడారు. జిల్లా కలెక్టర్ తక్షణం ఈ ఘటనపై విచారణ జరిపించాలని, విద్యార్థుల విషయంపై తగు జాగ్రత్తలుతీసుకునే విధంగా పాఠశాల సిబ్బంది, అధికారులను ఆదేశించాలని కోరారు. జడ్పిటిసి నురుకుర్తి కిట్టు మాట్లాడారు. కేంద్రీయ విద్యాలయంలో 6వ తరగతి చదువుతున్న బాల, బాలికలుఅందరూ సురక్షితంగా ఉన్నారని అదేవి ధంగా 18 మంది పిల్లలను కాకినాడ జిజి హెచ్ ఆసుపత్రికి తీసుకువెళ్లడం జరిగిందని, అక్కడ జిజిహెచ్ వైద్యాధికారులతో ఫోన్లో మాట్లాడగా అందరూ సురక్షితంగా ఉన్నారని, కొంతమంది విద్యార్థులు ఇప్పటికే కోలుకున్నారని, వారిని తమ తల్లిదండ్రులు ఇళ్లకు తీసుకువెళ్లడం జరిగిందని, హాస్పిటల్లో ఉన్న పిల్లలకు మెరుగైన వైద్యం అందిం చాలని వైద్యాధికారులను కోరారు.

కేంద్రీయ విద్యాలయ విద్యార్థులు అస్వస్థతకు గురికావడంతో విషయం తెల్సుకున్న కాకినాడ రూరల్ నియోజకవర్గం ఎమ్మెల్యే కురసాల కన్న బాబు, జిల్లా కలెక్టర్ కృతికా శుక్లా ప్రభుత్వ ఆసుపత్రుల్లో చికిత్స పొందుతున్న విద్యార్థులను పలకరించారు. తరగతి గదిలో జరిగిన సంఘట నపై ఆరా తీస్తూ వారి యోగ క్షేమాలపై హాస్పిటల్ సూపరింటెండెంట్‌ను పర్యవేక్షణలో అత్యుత్తమ వైద్యం అందించే విధంగా కృషి చెయ్యాలని ఆదేశిం చారు. విద్యార్థులు ప్రమాదం ఏమీ లేదని కొంత అస్వస్థతకు గురి కావడం జరిగింది తప్ప ప్రమాదం ఏమీ లేదని వైద్యులు వివరించడంతో ఆనందం వ్యక్తం చేశారు. ఈ సంఘటనపై విచారణ చేపట్టి సమగ్ర దర్యాప్తు చెయ్యాలని అధికారులకు ఆదేశాలు జారీ చేశారు. కేంద్రీయ విద్యాలయ విద్యార్థులకు స్వల్ప అస్వస్థత గురి కావడంతో 30 మంది విద్యార్థులను, వారి తల్లిదండ్రులకు ధైర్యం చెప్పి వారిని పలకరించడం జరిగిందని కాకినాడ రూరల్ నియోజకవర్గం మాజీ శాసనసభ్యులు పిల్లి అనంతలక్ష్మీ సత్యనారాయణ మూర్తి పేర్కొన్నారు. ప్రభుత్వ ఆసుపత్రిలో చికిత్స పొందుతున్న విద్యార్థులను పలకరించి వారి అస్వస్థతకు కారణ మైన విషయాలను తల్లిదండ్రులను విద్యార్థులను అడిగి తెల్సుకున్నారు.

# ఇద్దరు మంత్రులకు సచివాలయ బాధ్యత

**విశాఖపట్నం, సెప్టెంబర్ 6, ప్రభాతవార్త:** రాష్ట్రంలో ప్రభుత్వ పథకాలను నేరుగా ప్రజలకు చేర్చేందుకు ఉద్దేశించిన గ్రామ, వార్డు సచివాలయాల బాధ్యతలకు సంబంధించి ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్‌రెడ్డి సోమవారం ఓ నిర్ణయం తీసు కున్నారు. సచివాలయాల పర్యవేక్షణ బాధ్యతలను ఇద్దరుమంత్రులకు అప్పగిస్తూఆదేశాలు జారీచేశారు. గ్రామీణాభివృద్ధి శాఖా మంత్రి బూడి ముత్యాల నాయుడుకు గ్రామాల్లోని సచివాలయాల బాధ్య తలను అప్పగించగా, పట్టణాల్లోని వార్డు సచివాల






యాల బాధ్యతలను మునిసిపల్ మంత్రి ఆదిమూలపు సురేష్‌లకు అప్పగిస్తూ సీఎం జగన్మోహన్‌రెడ్డి ఉత్తర్వులు జారీ చేశారు.

# అమరావతి మాస్టర్ ప్లాన్ అక్రమాల కేసులో మాజీ మంత్రి నారాయణకు ముందస్తు బెయిల్

**విజయవాడ,సెప్టెంబరు6,ప్రభాతవార్తప్రతినిధి:** అమరావతి మాస్టర్ ప్లాన్,ఇన్నర్ రింగురోడ్డు అలైన్‌మెంట్‌లో అక్రమాలకు సంబంధించి ఏపీ సీఐడీ నమోదు చేసిన కేసుల్లో పురపాలకశాఖ మాజీ మంత్రి పొంగూరు నారాయణకు మంగళ వారం రాష్ట్రహైకోర్టులో ఊరటలభించింది. ఆయ నకు, మరో నిందితుడు హౌసింగ సొసైటీ డైరెక్టర్ అంజనీకుమార్‌కు ఏపీ హైకోర్టు ముందస్తు బెయిల్ లభించింది, అమరావతి మాస్టర్ ప్లాన్, ఇన్నర్ రింగురోడ్డు అలైన్‌మెంట్‌లో అక్రమాలు జరిగా యంటూ మంగళగిరి ఎంఎల్ఏ,వైకాంగ్రెస్ పార్టీ నాయకుడు ఆళ్ళ రామకృష్ణారెడ్డి చేసిన ఫిర్యాదు ఆధారంగా సీఐడీ కేసు నమోదు చేసింది. పురపా లకశాఖ మాజీ మంత్రి పొంగూరు నారాయణత పాటు అంజనీకుమార్, లింగమననేని రమేష్‌లతో సహా పలువురు ఈకేసులో నిందితులుగా ఉన్నారు. ఈ కేసులో తమను అరెస్ట్ చేయకుండా ముందస్తు బెయిల్ ఇవ్వాలంటూ నారాయణ, అంజనీకుమార్, లింగమనేని రమేష్‌లు ఏపీ హైకోర్టులో పిటిషన్లు దాఖలు చేసారు.వీటిని విచారించిన హైకోర్టు



అంజనీకుమార్,నారాయణలకు మాత్రమే బెయిల్ మంజూరు చేసింది. పొంగూరు నారాయణ తెలుగు దేశం పార్టీ అధినేత చంద్రబాబు మంత్రివర్గంలో పురపాలకశాఖా మంత్రిగా పనిచేసారు.ఆ కాలంలో ఆయన పలు అక్రమాలకు పాల్పడినట్లు మంగళగిరి ఎంఎల్ఎ ఆళ్ళ రామకృష్ణారెడ్డి అభియోగం.ఆయన ఫిర్యాదు మేరకు సిఐడి నారాయణతో సహా పలు వురిపై కేసునమోదుచేసి విచారణ జరుపుతుంది. ఈ కేసులో నారాయణను సీఐడీ అరెస్ట్ చేసే అవకా శాలున్నట్లు కథనాల ప్రచారం జరుగుతున్న నేప థ్యంలో ఏపీ హైకోర్టు ఆయనకు ముందస్తు బెయిల్ మంజూరు చేసింది.



## కరోనా సమాచారం

**ప్రపంచంలో**

మొత్తం బాధితులు 61.09 కోట్లు
మరణాలు-65.05 లక్షలు

**దేశంలో**

తాజా కేసులు - 4416
మరణాలు - 22

**తెలంగాణలో**

తాజా కేసులు- 141
మృతులు -0

## వారం - వర్జ్యం

7-9-2022 బుధవారం
శ్రీ శుభకృత్ నామ సంవత్సరం, దక్షిణాయనం, భాద్రపద మాసం, శుక్ల పక్షం, కార్తె పుబ్బ
ద్వాదశి రా.9-49; ఉత్తరాషాఢ మ.2-44
వర్జ్యం సా.6-28 ల 7-57
రా.కా. మ.12-00 ల 1-30
యమగండం ఉ.7-30 ల 9-00 వ
దుర్ముహూర్తం ఉ.11-36 ల 12-24 వ

## వార్తాఫలం

**మేషం:** సన్నిహితుల సహకారం లభిస్తుంది. వృద్ధుల ఆరోగ్యం పట్ల శ్రద్ధ వహిస్తారు.

**వృషభం:** దూర ప్రాంత ప్రయాణ సూచన లున్నాయి. మిత్రులను కలుసుకుంటారు.

**మిథునం:** వృత్తి విద్యా కోర్సుల్లో చేర తారు.శ్రమకు తగిన ప్రతిఫలం లభిస్తుంది.

**కర్కాటకం:** ధార్మిక కార్యక్రమాల్లో పాల్గొం టారు. ఆర్థికంగా బాగుంటుంది.

**సింహం:** మొండి బకాయిలు వసూలు. ధార్మిక కార్యక్రమాలు నిర్వహిస్తారు.

**కన్య:** వివాదాలకు దూరంగా వుండండి. బ్యాంకు రుణాలు తీర్చడంలో ఇబ్బందులు.

**తుల:** శుభ కార్యాలకు హాజరవుతారు. వ్యవసాయదారులకు బాగుంటుంది.

**వృశ్చికం:** ప్రత్యర్థుల వ్యూహాలను చాకచ క్యంతో ఎదుర్కొంటారు. గృహ యోగం.

**ధనుస్సు:** గతంలో ఆగిపోయిన పనులు తిరిగి ప్రారంభిస్తారు. శుభ యోగం.

**మకరం:** ధార్మిక కార్యక్రమాలు నిర్వహి స్తారు. క్రయ-విక్రయాలు సామాన్యం.

**కుంభం:** స్త్రీలకు శుభ యోగం. ఆదా యానికి మించిన ఖర్చులుంటాయి.

**మీనం:** ఉద్యోగులకు అదనపు బాధ్యతలు. దేశాంతర ప్రయాణ సూచనలున్నాయి.

- పాలకుర్తి సంతోష శర్మ, విజయపురి కాలనీ, హైదరాబాద్

SINGAM KUIL GREEN TUESDAY
DrawDate on:06/09/22

DAY - SINGAM SERIES Dr No:151
1st Prize Rs.100000/- 143269
2nd Prize Rs.7000/- 12216
3rd Prize Rs.3500/-
08884 09177 15840 26473 30385
52447 79760 79875 80979 90779
4th Prize Rs.200/-
0305 0735 0984 1443 1735 2585 5366
5401 6277 6757
5th Prize Rs.100/-
0656 2890 3124 3666 4764 6189 6733
7255 7472 8074
6th Prize Rs.50/-
0039 2021 3757 4852 6283 8084 9169
0120 2035 3908 4882 6284 8122 9184
0404 2105 3916 4902 6656 8201 9277
0534 2395 3981 4961 6738 8299 9305
0679 2417 4035 4983 6822 8357 9351
0815 2485 4104 4999 6981 8528 9452
0860 2648 4258 5075 7063 8531 9471
0955 2694 4500 5092 7096 8647 9541
0960 2738 4541 5405 7307 8708 9586
1115 2926 4577 5453 7337 8743 9877
1127 3168 4617 5744 7422 8746
1216 3181 4622 5869 7705 8847
1860 3329 4812 5913 7833 8939
1950 3564 4838 5933 7870 8981
1997 3728 4843 6191 7920 8997

DAY - KUIL SERIES Dr No:151
1st Prize Rs.100000/- 231528
2nd Prize Rs.7000/- 61339
3rd Prize Rs.3500/-
08642 12500 38387 45062 46110
68472 73908 74838 82714 87694
4th Prize Rs.200/-
0651 1632 3343 4970 5824 7104 7272
7943 8225 9240
5th Prize Rs.100/-
0258 2905 3415 5206 5946 6391 6688
7058 8935 9600
6th Prize Rs.50/-
0054 1164 2572 4996 6816 7700 8830
0071 1403 2787 5025 6826 7725 8835
0143 1425 3201 5030 6846 7835 9193
0235 1556 3228 5036 6889 7919 9296
0276 1633 3868 5295 6896 8005 9409
0361 1691 3905 5306 7022 8030 9561
0491 1756 3922 5428 7057 8033 9562
0613 1814 3936 5531 7194 8243 9605
0781 1910 3940 5593 7406 8314 9862
0914 1930 4033 5607 7423 8327 9981
1023 1997 4411 6011 7493 8443
1024 2199 4640 6270 7631 8566
1033 2331 4793 6337 7649 8616
1059 2386 4878 6442 7666 8727
1136 2425 4953 6463 7695 8749

ROSA DEER SUPER TUESDAY
DrawDate on:06/09/22

DAY - ROSA SERIES Dr No:151
1st Prize Rs.100000/- 865654
2nd Prize Rs.7000/- 97970
3rd Prize Rs.3500/-
05955 10434 33169 52375 55577
66487 69601 80256 81970 97761
4th Prize Rs.200/-
0164 1073 1215 5316 5860 5989 6497
6519 8835 8942
5th Prize Rs.100/-
0527 0839 1699 4755 5117 5496 5535
5684 5881 7718
6th Prize Rs.50/-
0071 2277 3949 5211 5926 7258 8636
0072 2382 3958 5234 5951 7287 8970
0241 2484 3990 5357 6217 7295 8987
0395 2492 3997 5358 6431 7365 8988
0630 2579 4132 5364 6474 7596 9004
0726 2590 4264 5373 6504 7703 9054
0750 2737 4425 5590 6536 7746 9060
0818 3152 4464 5592 6678 7887 9395
1196 3176 4544 5599 6718 7942 9450
1452 3240 4566 5733 6751 7994 9800
1625 3283 4593 5745 6822 8041
1688 3372 4978 5796 6884 8096
1789 3428 5036 5813 6939 8169
1971 3540 5077 5903 6963 8371
2079 3585 5146 5904 7109 8577

DAY - DEER SERIES Dr No:151
1st Prize Rs.100000/- 583971
2nd Prize Rs.7000/- 63399
3rd Prize Rs.3500/-
12639 32790 43943 48040 55104
68639 72373 79132 85536 91967
4th Prize Rs.200/-
1448 2786 4889 4978 5584 6072 6180
7750 7782 8735
5th Prize Rs.100/-
1053 3976 4862 4887 5148 5527 7582
7789 7970 9717
6th Prize Rs.50/-
0011 1340 2738 4561 6129 7567 8892
0033 1383 2931 4620 6171 7605 9016
0115 1489 2939 4906 6235 7644 9175
0272 1600 3089 5122 6268 7948 9213
0274 1692 3287 5161 6288 8007 9312
0521 1773 3395 5176 6307 8072 9349
0629 1778 3448 5317 6464 8190 9416
0667 2214 3474 5517 6561 8349 9597
0906 2294 3489 5540 6600 8379 9884
0910 2348 3754 5601 6627 8410 9977
0946 2428 3992 5733 6935 8480
0976 2536 3995 5767 6951 8512
0995 2632 4341 5817 6993 8611
1200 2651 4373 5918 7370 8626
1265 2728 4435 6040 7424 8721

THANGAM VAIRAM CHANCE TUESDAY
DrawDate on:06/09/22

DAY - THANGAM SERIES Dr No:151
1st Prize Rs.100000/- 664185
2nd Prize Rs.7000/- 22898
3rd Prize Rs.3500/-
06566 34053 36799 37677 50267
56931 66261 74366 89603 99267
4th Prize Rs.200/-
0681 2407 2603 2765 3374 4901 5107
6694 9615 9945
5th Prize Rs.100/-
0895 2611 2768 5133 6703 6707 6970
8201 8412 9969
6th Prize Rs.50/-
0012 1681 3363 4295 5915 6891 8830
0023 1708 3442 4411 5925 7306 8912
0112 1709 3477 4431 6123 7328 9040
0257 1730 3531 4755 6125 7500 9161
0384 1851 3592 4807 6270 7968 9265
0772 2059 3678 4927 6291 7983 9575
0860 2198 3751 5098 6302 8142 9601
0922 2237 3785 5161 6316 8210 9623
0942 2426 3811 5276 6396 8330 9689
1053 2475 3828 5522 6470 8418 9822
1134 2550 3873 5566 6515 8488
1218 2658 4130 5623 6539 8561
1349 2711 4195 5642 6639 8664
1367 2858 4215 5743 6773 8665
1572 2973 4284 5849 6814 8794

DAY - VAIRAM SERIES Dr No:10
1st Prize Rs.50000/- 395637
2nd Prize Rs.7000/- 22063
3rd Prize Rs.3500/-
03554 08896 14326 28780 34325
42110 69090 70414 75510 91278
4th Prize Rs.200/-
2623 2643 4013 4434 4702 7084 7506
7905 7966 9129
5th Prize Rs.100/-
1760 3217 4203 4526 4710 6084 6585
7906 8539 8806
6th Prize Rs.50/-
0068 2034 3677 5088 6381 8403 9261
0189 2159 3797 5102 6485 8482 9315
0281 2202 3803 5159 6682 8489 9324
0364 2485 4069 5181 6854 8555 9392
0500 2547 4133 5270 7044 8669 9556
0560 2563 4159 5301 7139 8723 9628
0567 2591 4368 5370 7181 8798 9779
0813 2598 4514 5473 7292 8808 9808
1028 2628 4635 5583 7663 8825 9965
1037 2657 4638 5694 7676 8905 9974
1136 2957 4759 6087 8071 8994
1567 3169 4760 6203 8163 9130
1788 3171 4928 6229 8280 9179
1815 3550 4965 6241 8289 9207
2029 3658 4974 6328 8353 9249

NALLANERAM MANI CHANCE TUESDAY
DrawDate on:06/09/22

DAY - NALLANERAM SERIES Dr No:151
1st Prize Rs.50000/- 375109
2nd Prize Rs.7000/- 48029
3rd Prize Rs.3500/-
03521 30409 43115 48305 58656
64620 66880 82393 90944 91745
4th Prize Rs.200/-
0843 0945 1409 2160 2454 4621 4822
5934 6222 9655
5th Prize Rs.100/-
3139 4072 4284 4551 6010 6255 6277
6569 7874 9954
6th Prize Rs.50/-
0006 1188 3089 4537 5748 7293 8831
0247 1198 3288 4655 5764 7298 9034
0261 1211 3316 4662 6025 7389 9127
0371 1444 3319 4683 6261 7399 9169
0448 1577 3425 4800 6459 7527 9178
0507 1608 3455 4921 6466 7537 9335
0573 1763 3539 5027 6476 7636 9438
0804 1866 3739 5036 6686 7692 9462
0839 1984 3897 5061 6725 8009 9492
0897 2144 3913 5113 6786 8218 9711
0925 2421 4024 5242 6893 8292
0975 2564 4062 5269 7034 8342
1045 2616 4120 5299 7111 8388
1059 3015 4273 5450 7212 8585
1073 3075 4488 5736 7225 8828

DAY - MANI SERIES Dr No:10
1st Prize Rs.50000/- 236453
2nd Prize Rs.7000/- 69406
3rd Prize Rs.3500/-
00513 09521 20768 26771 76916
79635 85254 89096 91181 97006
4th Prize Rs.200/-
0246 0322 0329 0505 1040 1168 4232
6151 6447 7914
5th Prize Rs.100/-
1455 2416 2807 3314 4009 6029 6221
7303 8452 9968
6th Prize Rs.50/-
0050 1762 3491 5014 6391 7601 8956
0068 1770 3595 5268 6533 7608 9187
0088 1838 3924 5377 6691 7660 9253
0131 1928 3988 5621 6825 7957 9424
0400 1937 4114 5692 6957 8070 9736
0401 1959 4226 5939 6981 8124 9874
0415 2134 4357 6006 6984 8126 9886
0451 2396 4433 6030 7041 8130 9889
0679 2563 4443 6053 7047 8338 9960
0760 2598 4580 6218 7151 8387 9979
1179 2654 4608 6241 7153 8461
1217 2737 4646 6260 7267 8470
1330 2891 4752 6279 7310 8554
1436 3330 4959 6288 7319 8558
1553 3362 4995 6383 7465 8574

KUMARAN VISHNU MOON TUESDAY
DrawDate on:06/09/22

DAY - KUMARAN SERIES Dr No:151
1st Prize Rs.50000/- 936901
2nd Prize Rs.7000/- 28501
3rd Prize Rs.3500/-
06190 11701 38454 41308 47542
50776 67726 70783 85422 89861
4th Prize Rs.200/-
2880 4121 4974 5023 6235 7357 7953
8438 8515 9477
5th Prize Rs.100/-
0063 1671 2002 2913 3237 4039 4645
7759 9226 9680
6th Prize Rs.50/-
0209 1830 3277 4331 5583 6978 9236
0464 2037 3434 4363 5626 7058 9539
0792 2058 3499 4450 5681 7099 9589
0851 2099 3507 4642 5730 7199 9613
1156 2116 3820 4914 5814 7386 9699
1217 2118 3861 4978 6034 7452 9791
1303 2221 3890 5004 6240 7514 9802
1306 2276 3956 5005 6245 7585 9874
1380 2374 4004 5082 6290 7756 9893
1391 2517 4089 5298 6367 7793 9980
1429 2518 4106 5348 6390 8124
1617 2582 4110 5415 6422 8244
1666 2772 4186 5456 6651 8280
1796 2923 4203 5558 6669 8321
1808 3022 4280 5581 6731 8471

DAY - VISHNU SERIES Dr No:151
1st Prize Rs.50000/- 734396
2nd Prize Rs.7000/- 45206
3rd Prize Rs.3500/-
24499 35382 38105 55691 63368
63664 69048 70081 88801 99962
4th Prize Rs.200/-
1691 1844 2236 5153 5191 7490 8110
8487 9049 9717
5th Prize Rs.100/-
2047 3240 4593 5567 6469 6622 7164
7165 7523 9653
6th Prize Rs.50/-
0218 1583 3563 4919 6399 7839 8971
0400 1623 3577 4948 6438 7947 9209
0416 1640 3597 5162 6603 7969 9214
0464 1727 3844 5284 6679 7980 9289
0511 2077 3876 5311 6800 8036 9586
0676 2221 3979 5445 6855 8045 9650
0813 2409 4019 5468 6933 8192 9746
0842 2755 4022 5668 6985 8224 9788
0881 2856 4186 5723 7012 8227 9806
0974 2857 4284 5725 7020 8329 9961
1023 3053 4347 5839 7048 8631
1097 3054 4552 5861 7118 8695
1258 3134 4696 6115 7229 8731
1381 3219 4760 6117 7346 8870
1446 3417 4844 6148 7544 8878

SWARNALAXMI LION CORAL TUESDAY
DrawDate on:06/09/22

SWARNALAXMI SERIES Dr No:151
1st Prize Rs.50000/- 657523
2nd Prize Rs.7000/- 79231
3rd Prize Rs.3500/-
13458 24325 35846 46644 57128
57981 68409 79960 81398 92436
4th Prize Rs.200/-
0170 0379 0526 1407 2634 7858 8018
8341 9172 9971
5th Prize Rs.100/-
0538 0674 1220 3806 3896 5824 6562
7888 8767 9812
6th Prize Rs.50/-
0035 1626 2901 4418 5793 7552 9094
0248 1693 3248 4517 5818 7622 9141
0420 1886 3287 4669 5945 7763 9148
0557 1924 3336 4691 5964 7807 9149
0690 2072 3506 4938 6036 8006 9261
0696 2110 3509 5151 6092 8050 9312
0698 2140 3533 5205 6234 8139 9420
0789 2353 3570 5265 6312 8322 9456
0818 2441 3617 5359 6609 8408 9462
0842 2543 3732 5386 6877 8479 9889
1026 2551 3908 5447 6966 8508
1150 2612 4042 5473 7126 8741
1332 2701 4130 5619 7282 8795
1338 2720 4236 5673 7354 8960
1614 2794 4279 5716 7439 9091

DAY - LION SERIES Dr No:10
1st Prize Rs.50000/- 178453
2nd Prize Rs.7000/- 45115
3rd Prize Rs.3500/-
12226 23363 34400 45659 56772
67724 78888 89305 89782 91244
4th Prize Rs.200/-
0627 1740 2704 3016 3464 4955 6027
7115 7793 8883
5th Prize Rs.100/-
0851 1392 1501 2429 2619 3403 3449
6160 6750 7466
6th Prize Rs.50/-
0033 1925 3382 4900 6422 7834 8932
0073 2126 3430 4969 6528 7867 8998
0420 2128 3472 5028 6617 7903 9298
0573 2332 3510 5101 6660 7987 9346
0645 2360 3599 5237 6664 8045 9461
0705 2486 3630 5323 6726 8219 9487
0749 2551 3816 5370 6736 8249 9499
0835 2637 3961 5418 6765 8373 9560
0867 2695 4345 5469 7143 8398 9870
1211 2977 4391 5566 7169 8516 9889
1357 3031 4516 5581 7363 8543
1454 3066 4563 5980 7490 8549
1536 3155 4773 6004 7590 8559
1549 3191 4820 6140 7597 8637
1645 3309 4860 6351 7723 8726

# సేంద్రియవ్యవసాయ రైతులను ప్రోత్సహిస్తాం

## కూరగాయల దాతల సేవలు అమోఘం: టిటిడి ఇఒ ధర్మారెడ్డి



**తిరుమల, సెప్టెంబరు 6 ప్రభాతవార్తప్రతినిధి:** దక్షిణ భారతదేశంలో సేంద్రీయ వ్యవసాయంతో కూరగాయలు పంటలు పండించే రైతులను అన్ని విధాలా ప్రోత్సహిస్తామని, టిటిడికి ఉదారంగా కూరగాయలు సరఫరా చేస్తున్న దాతలైన రైతులు సేవలు అమోఘమని టిటిడి ఇఒ ఏవి ధర్మారెడ్డి కొనియాడారు. ప్రతి ఏటా శ్రీవారి బ్రహ్మోత్సవాల సమయంలో కూరగాయల దాతలను పిలిచి, వారి సేవలను, దాతృత్వాన్ని కొనియాడుతూ సన్మానించడం పరిపాటి. ఈ ఏడాది ఈనెల 27నుంచి మొదలుకానున్న వెంకన్న సాలకట్ల వార్షిక బ్రహ్మోత్సవాలను దృష్టిలో పెట్టుకుని ఆంధ్రప్రదేశ్, తెలంగాణా, తమిళనాడు, కర్నాటక రాష్ట్రాలకు చెందిన కూరగాయల దాతలు, రైతులను మంగళవారం తిరుమలలోని అన్నమయ్యభవనంలో సమావేశమైన టిటిడి ఇఒ ధర్మారెడ్డి వారిని సగౌరవంగా సత్కరించారు.

ఈ సందర్భంగా ఇఒ రెడ్డి మాట్లాడుతూ గత 18 సంవత్సరాలుగా టిటిడికి కూరగాయల దాతలు 200కోట్ల రూపాయలు విలువైన కూరగాయలు ఉచితంగా సరఫరా చేశారన్నారు. ప్రతిరోజూ గాక ప్రత్యేక పర్వదినాల్లోనూ కూరగాయలు పలు రకాలుగా సరఫరా చేయడం అభినందనీయమన్నారు. తిరుమలకు వచ్చే భక్తులకు మరింత రుచిగా, శుచిగా ఆరోగ్యకరమైన అన్నప్రసాదాలు పంపిణీకి వీలుగా సేంద్రీయ వ్యవసాయంతో పండించిన పంటల కూరగాయలను రైతులు అందిస్తే బావుంటుందని సూచించారు. గోఆధారిత వ్యవసాయంతో పంటలు పండించిన రైతులు కూరగాయలను అందిస్తున్నారని, వీటితో అన్నప్రసాదాల తయారీ చేస్తున్నామన్నారు. 2004 నుంచి 17మంది దాతలు పూర్తిస్థాయిలో అవసరమైన అనేక రకాల కూరగాయలను అందిస్తుండటం అభినందనీయమన్నారు.

రానున్న రోజుల్లోకూడా సేంద్రీయ వ్యవసాయాన్ని ప్రోత్సహించి, ఆ దిశగా రైతులకు అవసరమైన అన్ని సహాయసహాకారాలు అందిస్తామని ఇఒ ధర్మారెడ్డి తెలిపారు. అనంతరం దాతలను ధుశ్శాలువ, శ్రీవారి లడ్డువడ ప్రసాదాలతో ఘనంగా సన్మానించారు. ఈ సమావేశంలో అన్నప్రసాదం డిప్యూటీ ఇఒ శెల్వం, కేటరింగ్ అధికారి జిఎల్ఎన్ శాస్త్రి, అన్నప్రసాదం ఎఇఒ గోపీనాథ్, నాలుగు రాష్ట్రాలకు చెందిన కూరగాయల దాతలు, రైతులు పాల్గొన్నారు.



# అహ్మదాబాద్‌లో టిటిడి వెంకన్న ఆలయం

## స్థలం కేటాయింపునకు గుజరాత్ సర్కార్ సుముఖత

**తిరుమల, సెప్టెంబరు 6ప్రభాతవార్తప్రతినిధి:** అఖిలాండకోటిబ్రహ్మాండనాయకుడు...కలియుగ ప్రత్యక్షదైవం శ్రీవేంకటేశ్వరస్వామి అందరిదేవుడుగా మరింత ఖ్యాతిచెందేలా, స్వామివారి పవిత్రత దేశ వ్యాప్తంగా విస్తరింపజేసేలా తిరుమల తిరుపతి దేవస్థానం అనేకచోట్ల వెంకన్న ఆలయాలను నిర్మిస్తోంది. ఇప్పటికే దేశరాజధాని ముంబై నగరంలో నవీముంబైలో సుమారు వందకోట్ల రూపాయలతో రేమాండ్స్ అధినేత సహకారంతో ఆలయ నిర్మాణానికి త్వరలోనే భూమిపూజ చేయనున్నారు. తాజాగా గుజరాత్ రాష్ట్రం అహ్మదాబాద్‌లో కూడా వెంకన్న ఆలయాన్ని నిర్మించేందుకు తిరుమల తిరుపతి దేవస్థానం శ్రీకారం చుడుతోంది. ఇందుకు గుజరాత్ ప్రభుత్వం సుముఖత వ్యక్తం చేస్తూ అవసరమైన అనువైన స్థలాన్ని కేటాయించేందుకు ముందుకువచ్చింది. గుజరాత్ ముఖ్యమంత్రి భూపేంద్ర రజినీకాంత్ పటేల్‌ను టిటిడి ఛైర్మన్ వైవి సుబ్బారెడ్డి, పాలకమండలి సభ్యుడు కేతన్‌దేశాయ్‌తో కలిశారు. టిటిడి దేశవ్యాప్తంగా సనాతన హిందూ ధర్మప్రచారానికి చేపట్టిన చర్యలను సుబ్బారెడ్డి భూపేంద్రపటేల్‌కు వివరించారు. జమ్మూలో శ్రీవారి ఆలయం నిర్మాణం జరుగుతోందని, ఇటీవలే భువనేశ్వర్‌లో ఆలయం ప్రారంభించామన్నారు. గుజరాత్‌లోనూ వెంకన్న ఆలయనిర్మాణానికి టిటిడికి ఉచితంగా భూమి కేటాయించేందుకు అనువైన అవసరమైన స్థలం కేటాయిస్తామని భూపేంద్రపటేల్ టిటిడికి హామీ ఇచ్చారు. ఈ సందర్భంగా టిటిడి ఛైర్మన్ సుబ్బారెడ్డి గుజరాత్ సిఎంకు శ్రీవారి తీర్థప్రసాదాలు అందజేశారు. స్వామివారి శేషవస్త్రం బహుకరించారు.

# జిపిఎస్ గురించి అయితే ఇకపై చర్చలు వద్దు

## ఎపిసిపిఎస్ ఉద్యోగ సంఘాల నేత మరియదాస్

**సచివాలయం సెప్టెంబర్ 6, ప్రభాతవార్త:** జిపిఎస్ గురించి మాట్లాడాలనుకుంటే ఇకపై అసలు చర్చలకు పిలవొద్దని ఏపీసీపీఎస్‌యూఎస్ అధ్యక్షుడు మరియదాస్ అన్నారు. మంగళవారం సిపిఎస్ ఉద్యోగ సంఘాలతో చర్చలు అసంపూర్తిగా ముగిశాయి. ఈ సందర్భంగా ఉద్యోగ సంఘాల నేతలు మాట్లాడుతూ పాత పింఛ్‌నపై మాట్లాడదామంటేనే తాము వచ్చామన్నారు. సమావేశానికి వెళ్లాక మంత్రులు జీపీఎస్ విధానంపైనే మాట్లాడదామన్నారని తెలిపారు. పాత పింఛను విధానంలోకి వస్తే ఒకట్రెండు వెసులుబాట్లకు మేం సిద్ధమని చెప్పామన్నారు. ప్రభుత్వం తరపు నుంచి పాత పింఛను విధానానికి వచ్చే ఉద్దేశం ఇసుమంత కూడా లేదని మంత్రులుఅన్నారని.. అలాంటప్పుడు చర్చలకు పిలవడం సరైన విధానం కాదన్నారు. అదే విధంగా ఉద్యోగ సంఘాల నాయకులు, టీచర్లపై పెట్టిన కేసులను ఎత్తివేయాలన్నారు. మహిళా ఉద్యోగులను కేసుల పేరుతో వేధిస్తున్నారన్నారు.

# బెంబేలెత్తిస్తున్న బెంగాల్ టైగర్



### విజయనగరం జిల్లాలో పులి సంచారం

### వారం రోజులుగా వంగర మండలంలో బీభత్సం

### రాజాం, సంతకవిటి మండలాల్లో పులి ఆనవాళ్లు

### అప్రమత్తమైన అటవీ, రెవెన్యూ శాఖలు

**ప్రభాతవార్త-పాలకొండ:** ఎక్కడి నుండి వచ్చిందో తెలియదు గాని ఓ పులి విజయనగరం జిల్లాను వణికిస్తోంది. ఫారెస్టు అధికారుల సందర్శనలో అది బెంగాల్ టైగర్‌గా చెప్పుకుంటున్నారు. విజయనగరం జిల్లా వంగర మండలంలో గత వారం రోజులుగా అక్కడ ప్రజలకు కంటిమీద కునుకు లేకుండా చేస్తోంది. కనబడిన ఆవులు, ఇతరత్రా చిన్న జంతువులను చంపి తన ఆకలిని తీర్చుకుంటోంది. అయితే తొలుత పులి ఆనవాళ్లు, గ్రామ సరిహద్దుల్లో సంచరిస్తున్న విషయం అక్కడ ప్రజలు అధికారులకు సమాచారమందించారు. దీంతో అటవీశాఖ అధికారులు రంగంలోకి దిగి పులి ఆనవాళ్లు, అది తిరిగిన ప్రదేశాలను అన్వేషించి పులి సంచరిస్తున్నట్టుగా నిర్ధారణకు వచ్చారు.

వంగర మండలం చుట్టుపక్కల గ్రామాల ప్రజలకు పులి సంచరిస్తుందని, ప్రజలు అప్రమత్తంగా వుండాలని ప్రకటన కూడా జారీచేశారు. ఏ ఒక్కరూ బయటకు ఒంటరిగా వెళ్లరాదని, ముఖ్యంగా పొలం పనులకు వెల్లరాదని తెలిపారు. సోమ, మంగళవారాల్లో ఇదే పులి విజయనగరం జిల్లా రాజాం, సంతకవిటి పరిసర ప్రాంతాలకు వచ్చి నట్టు అక్కడ ప్రజలు తీవ్ర భయాందోళనకు గురవుతున్నారు.

రాజం సమీపంలో పులి ప్రవేశించిందన్న వార్త దావాణంలా పాకడంతో ఇది నిజమా కాదానని ఫారెస్టు, రెవెన్యూ అధికారులు సందర్శించి వాకబు చేశారు. దీంతో అంతకాపల్లి- ఇజ్జుపేట గ్రామాల మధ్య సోమవారం సాయంత్రం ఓ ఆటో డ్రైవర్ పులి సంచరించడం గమనించి దూరంగా తన సెల్‌ఫోన్‌లో చిత్రీకరించి పోస్ట్ చేశాడు. రాజాం, సంతకవిటి, జి.సిగడాం మండలాల్లో పులి ఆనవాళ్లు ఉన్నట్టు గుర్తించిన అటవీశాఖ, రెవెన్యూ శాఖలు అక్కడ ప్రజలకు అప్రమత్త చేసే చర్యలు చేపడుతున్నారు. అంతకాపల్లి, పొగిరి, సారధి,రాజాం, విఆర్ అగ్రహారం, సంతకవిటి మండలం బిల్లాని, పొనుగుటివలస, తలతంపర గ్రామాలోల సరిహద్దుల్లో పులి సంచరిస్తుందని ఎవరూ బయటకు రావద్దని ప్రకటనలు జారీ చేశారు. పొలంపనులకు వెల్లడం, బహిర్భూములకు వెళ్లడం పూర్తిగా నిషేదించకోవాలని రెవెన్యూ అధికారులు గ్రామాల్లో దండోరాద్వారా ప్రజలను అప్రమత్తం చేస్తున్నారు. అయితే ఇంతవరకు వంగర, సంతకవిటి, రాజాం మండలాల్లో మనుషులకు ఎటువంటి హానీ జరగకపోవడంపై అధికారులు ఊపిరి పీల్చుకుంటున్నారు. అయితే పశు పక్షాదులను మాత్ర పులి దాడిచేయడం మాత్రం అటవీశాఖ అధికారులు ఏర్పాటు చేసిన సిసి పుటేజీ, జంతువులు మరణించిన ఆనవాళ్లను గమనించి పులిని బంధించేందుకు ప్రయత్నాలు సాగిస్తున్నట్టుగా అధికార వర్గాల ద్వారా తెలియవచ్చింది. మూడు మండలాల్లో సంచరిస్తున్న పులిని పట్టుకొని బంధించి మండలంలో పలు గ్రామీణ ప్రాంతాల ప్రజలకు ప్రాణహాని కలగకుండా చూడాలని అటవీ, రెవెన్యూ పోలీస్‌శాఖలను గ్రామస్తులు కోరుతున్నారు.



అవార్డులకు ఎంపికైన వారిని సన్మానిస్తున్న దృశ్యం

# అట్టహాసంగా కిసాన్ ప్రగతి అవార్డు బహూకరణ

**అనంతపురం, సెప్టెంబర్ 6 ప్రభాతవార్త బ్యూరో:** వేకూల్ అనే సంస్థ సౌజన్యంతో అవుట్ గ్రో సంస్థ రాష్ట్రస్థాయి కిసాన్ ప్రగతి అవార్డు బహుకరన అవార్డు మంగళవారం అనంతపురం నగరంలో అట్టహాసంగా జరిగింది. పెద్ద ఎత్తున రైతులు ఈ కార్యక్రమానికి తరలి వచ్చారు. రైతుల ఆనందోత్సాహాల మధ్య ఈ కార్యక్రమం స్థానిక సప్తగిరి సర్కిల్‌లోని అలెగ్జాండర్ హోటల్ కాన్ఫరెన్స్ హాల్‌లో జరిగింది. రాష్ట్రంలో వివిధ రూపాల్లో సేవలు అందిస్తున్న, మంచి ఉత్పత్తులను చేస్తున్న ఆదర్శ రైతులను మహిళా పారిశ్రామిక వేత్తలను ఎంపిక చేసి అవుట్ గ్రో కిసార్ ప్రగతి అవార్డు పేరుతో వారు బహుకరించారు. అగ్రికల్చర్ రీసెర్చ్ నేషనల్ అకాడమికి చెందిన డా.కరీముల్లా నేతృత్వంలోని బృందం ఈ అవార్డుల కోసం 500 దరఖాస్తులను స్వీకరించి 9 మంది 22 సంవత్సరం కిసాన్ ప్రగతి అవార్డుల కోసం ఎంపిక చేసింది. రాష్ట్రంలో కిసాన్ ప్రగతి అవార్డుల కింద ఫార్మింగ్ ఇన్నివేషన్స్ కింద ముకేష్, రఘునాథరెడ్డి, నిరంజన్ రెడ్డిలను ఎంపిక చేశారు. నేషనల్ ఫార్మింగ్ ఇంటివేటర్స్ కింద అభిలాష్ (ప్రొద్దుటూరు), జి.ప్రవీణ్‌కుమార్, శ్రీనాథ్‌రెడ్డి (రామాపురం, అన్నమయ్య జిల్లా)లను ఈ అవార్డుల కోసం ఎంపిక చేశారు. అదే సమయంలో ఉమెన్ అగ్రి ఎంటర్‌ప్రైజనర్స్ కింద లక్ష్మి, (చిత్తూరు జిల్లా) చౌడేశ్వరి (కూడేరు), అలివేలమ్మ(కురుగుంట, కూడేరు)లను ఎంపిక చేసినట్లు అవుట్‌గ్రో సంస్థ ప్రతినిధులు ప్రకటించారు.

కిసాన్ ప్రగతి అవార్డులకు ఎంపికైన విజేతలను అనంతపురం జిల్లా హార్టికల్చర్ ఆఫీసర్ రఘునాథ్‌రెడ్డి, ఉద్యానవన శాఖ అసిస్టెంట్ డైరెక్టర్ పిఎంవి.నరసింహారావు, వ్యవసాయశాఖ అధికారి పి.వెంకటప్రసాద్, ఉద్యానవనశాఖ అధికారి వై.రత్న కుమార్‌లు అవార్డులకు ఎంపికైన వారిని ఘనంగా సన్మానించారు. ఈసందర్భంగా అవుట్‌గ్రో సంస్థ అధినేత రైతుల సమావేశ నిర్వహన కర్త అయిన సెందిల్‌కుమార్ రైతుల కోసం నూతన వ్యవసాయ వంగడాలను ప్రోత్సహించేందుకు తమ సంస్థ చేస్తున్న కృషిని వివరించారు. రైతుల కష్టంతో రైతులు సాధిస్తున్న విజయాలను గుర్తించి వారిని ప్రోత్సహించేందుకే కిసాన్‌ప్రగతి అవార్డులను ఇస్తున్నట్లు ఆయన వెల్లడించారు.





అగ్రిగోల్డు బాధితుల ఆందోళన దృశ్యం

## విజయవాడ ధర్నాచౌక్‌లో

# అగ్రిగోల్డు బాధితుల ఆక్రందన సభ

**విజయవాడ,సెప్టెంబరు6,ప్రభాతవార్తప్రతినిధి:** సీఎం జగన్ తమకు ఎన్నికలల్లో ఇచ్చిన వాగ్దానాలను అమలు చేయడంలేదని ఆరోపిస్తూ విజయవాడ ధర్నా చౌక్‌లో అగ్రిగోల్డు కస్టమర్లు.ఏజెంట్ల సంక్షేమ సంఘం ఆక్రందన సభ పేరిట ఆందోళన నిర్వహించింది.వివిధ జిల్లాల నుంచి పెద్ద సంఖ్యలో అగ్రిగోల్డు బాధితులు ఈ ఆందోళనకు తరలి వచ్చారు. ఈ సందర్భంగా ప్రభుత్వం తమ సమస్యలను పరిష్కరించడంలో తీవ్ర తాత్సర్యం చేస్తోందని ఆరోపించారు.అధికారం చేపట్టిన వారంలో తమకు న్యాయం చేస్తామని సీఎం జగన్ వాగ్దానం చేసారన్నారు. అగ్రిగోల్డు ఆస్తులే అటాచ్ చేసి వారి ఆధీనంలో ఉంచుకున్నారన్నారు,తాము మరణించేంతవరకు న్యాయం జరగదా అంటూ ఈ ఆందోళనకు నాయకత్వం వహించిన కొన్ని కార్మికసంఘాల నాయకులు ప్రశ్నించారు.అగ్రిగోల్డు సంస్థ మోసంతో చనిపోయిన బాధిత వ్యక్తుల కుటుంబాలకు రూ.10 లక్షలు సాయం చేస్తామన్నారన్నారని, అది జరుగలేదని వ్యాఖ్యానించారు.ఈ ఆందోళనకు సీపీఐ రాష్ట్ర సహయ కార్యదర్శి ముప్పాళ్ళ నాగేశ్వరరావు సంఘీభావం తెలిపారు. ఆందోళనకారులను ఉద్దేశించి మాట్లాడారు.

# వారసత్వపు రాజకీయాలకు బిజెపి దూరం

## ఎనిమిదేళ్ళ పాలనలో వేలాది కోట్లతో అభివృద్ధి

### బిజెపి రాష్ట్ర అధ్యక్షుడు సోమువీర్రాజు



మంగళవారం మదనపల్లెలో మీడియాతో మాట్లాడుతున్న సోము వీర్రాజు

**మదనపల్లె, సెప్టెంబరు 6 ప్రభాతవార్త :** రాష్ట్రంలో ఉంటున్న వారసత్వపు రాజకీయాలకు, కుటుంబ పార్టీలకు భారతీయ జనతాపార్టీ దూరంగా ఉంటుందని రాష్ట్ర అధ్యక్షులు సోమువీర్రాజు తెలిపారు. మంగళవారం అన్నమయ్యజిల్లా మదనపల్లెలోని ఓ ప్రైవేటు పంక్షన్‌హాలులో ఏర్పాటుచేసిన విలేకర్ల సమావేశంలో ఆయన మాట్లాడుతూ కేంద్రంలో బిజెపి 8ఏళ్ళ పాలనలో ఆంధ్రరాష్ట్ర అభివృద్ధికి లక్షలాది కోట్లతో అభివృద్ధి చేయడం జరిగిందన్నారు. ప్రధాని నరేంద్రమోడీ ఏపిని దత్తపుత్రిక రాష్ట్రంగా తీసుకొన్నారన్నారు. తెలుగుదేశం పార్టీ, వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీలు రెండూ కుటుంబ పార్టీలేఅన్నారు. ఈ రెండుపార్టీలు అధికారంలో ఉన్నప్పుడు ఆకుటుంబాలకు చెందిన వారే అభివృద్ధి చెందుతున్నారని ఎద్దేవా చేశారు. రాష్ట్రంలో రూ.8.16వేలకోట్లతో వివిధ రకాలుగా అభివృద్ధి కార్యక్రమాలు చేపడుతున్నట్లు తెలిపారు. జాతీయ రహదారుల అభివృద్ధి కోసం రూ.3.70కోట్లు ఖర్చుచేసినట్లు తెలిపారు. ఈ నిధులతోనే విజయవాడ-అనంతపురం, విజయవాడ-మచిలీపట్నం, కడప-రేణిగుంట ఎక్స్‌ప్రెస్ హైవే రోడ్లను అభివృద్ధి చేస్తున్నట్లు తెలిపారు. ఎయిర్‌పోర్స్ అభివృద్ధికి రూ.70కోట్లు ఖర్చు చేస్తున్నట్లు తెలిపారు. లక్ష కోట్లతో మూడు క్యారిడార్‌లను అభివృద్ధి చేస్తున్నామన్నారు. విశాఖపట్టణం-చెన్నై, బెంగుళూరు-చెన్నై, హైదరాబాద్-బెంగళూరు పట్టణాల్లో ఇండస్ట్రియల్ కారిడార్ కింద అభివృద్ధికి శ్రీకారం చుట్టడం జరిగిందన్నారు. రూ.25కోట్లతో విమానాశ్రయాల అభివృద్ధి చేయడం జరిగిందన్నారు. ఎన్ఆర్ఈజిఎస్ పథకంకింద రూ.8.16వేలకోట్లను కేటాయించడం జరిగిందన్నారు. పక్కాగృహాల నిర్మాణంలోకూడా బిజెపి అధికంగా చేపట్టింద న్నారు. స్మార్ట్ సిటి పథకంలో రూ.5వేల కోట్లు, అమృతపథకంలో రూ.6వేల కోట్లు ఖర్చు చేశామన్నారు. 14, 15వ ఆర్థిక సంఘం నిధుల కింద సర్పంచ్ ఖాతాలకు రూ.10వేలకోట్లు జమ చేయడం జరిగిందన్నారు.

# నటి అర్చనాగౌతమ్‌పై టిటిడి న్యాయపరమైన చర్యలు!

**తిరుమల,సెప్టెంబర్ 6ప్రభాతవార్తప్రతినిధి:** సినీనటి అర్చనాగౌతమ్ అనుచరులతో కలసి గత వారం తిరుమలకు రావడం, ఆమెకు ఆగస్టు 31న 300 రూపాయలు సుపథం ప్రత్యేక దర్శనాలు కల్పించడం, సెప్టెంబర్ 1న విఐపి బ్రేక్ దర్శనం జారీచేసినా రాద్ధాంతం చేయడంవెనుక కారణాలేంటనేది అంతుచిక్కడం లేదు. దర్శనాలు కల్పించలేదని, తనకు సముచిత గౌరవం ఇవ్వలేదనే నెపంతో టిటిడి ఉద్యోగులపై తీవ్రస్థాయిలో ఆరోపణలు గుప్పించి, సోషల్‌మీడియా వేదికగా బహిర్గతమైన విషయంవిదితమే. అంతర్గతంగా సమసిపోయిన వివాదాన్ని నటి అర్చనాగౌతమ్ రాద్ధాంతం చేసుకుని, టిటిడిపై విమర్శలు చేయడాన్ని ఇప్పుడు సమాలోచనలు చేసేదిశగా ఉంది. ఈ విషయంపై టిటిడి కూడా ప్రతిష్టాత్మకంగా తీసుకునేందుకు సిద్ధమవుతోంది. గత నెల 31న సమసిపోయిన వివాదాన్ని మళ్లీ ఆమె సోషల్‌మీడియాకు ఎక్కడంతో, టిటిడిపై ఆరోపణలు చేయడంతో ఇప్పుడు టిటిడికూడా న్యాయపరంగా చర్యలు తీసుకునేందుకు చూడనుంది. తనకు దర్శనాలు ఇవ్వలేదనే ఆరోపణలు వాస్తవం కాదని టిటిడి ఖండిస్తూ గతనెల 31న జారీచేసిన బ్రేక్‌దర్శనాలకు సంబంధించి ఎన్‌రోల్‌మెంట్ రశీదును విడుదలచేశారు. ఉత్తరప్రదేశ్‌కు చెందిన శివకాంత్‌తివారీ, నటి అర్చనా గౌతమ్ తిరుమలలో రాద్ధాంతం చేయడం ఇప్పుడు హాట్‌టాఫిక్‌గా మారింది.

# పిడుగు పాటుకు ఇరువురు మృతి

**ఒంగోలు, సెప్టెంబరు 6, ప్రభాతవార్త ప్రతినిధి:** కొండపి మండలంలో మంగళవారం వీచిన గాలి వాన సందర్భంగా పిడుగులు పడి ఇరువురు మృతి చెందారు. కొండపిలోని హెరిటేజ్ పాలశీతల కేంద్రంలో వాచ్‌మెన్‌గా పనిచేస్తున్న నేపాల్ వాసి కురగ కుంబరాజ్‌జోషి(31) నేతివారిపాలెం గ్రామానికి చెందిన గోగినేని రమణయ్య(51) ఇరువురు మృతిచెందారు. కురగ కుంభరాజ్ కొండపిలోని హెరిటేజ్ పాలకేంద్రంలో గత 15ఏళ్లుగా వాచ్‌మెన్‌గా విధులు నిర్వహిస్తున్నాడు. మంగళవారం మధ్యాహ్నం పాలశీలతల కేంద్రానికి వచ్చిన పాల క్యాన్‌లను ఆటోలో నుంచి దించి బటయకు వస్తుండగా ఒక్కసారిగా ఉరుములతో కూడిన పిడుగులు పడటంతో కుంభరాజోషిని తాకడంతో అక్కడికక్కడే మృతిచెందారు. అతనితోపాటు ఉన్న మరో ముగ్గురు పిడుగు పాటుకు ఎగిరిపడి సృహతప్పి పడిపోయారు. నలుగురిని ప్రభుత్వ ఆసుపత్రిగా తరలించగా కుంభరాజ్ మృతిచెందినట్లు వైద్యులు ధృవీకరించారు. పిడుగు పాటుకు సృహతప్పిన వారిని ప్రాథమిక చికిత్స అందించి ఒంగోలుకు తరలించారు. నేతివారిపాలెం గ్రామానికి చెందిన గోగినేని రమణయ్య అనే రైతు తమ వ్యవసాయ పొలం నుంచి తిరిగి వస్తుండగా పొలంలోనే పిడుగు పడటంతో ఒక్కసారిగా ఆయన పొలంలో కుప్పకూలిపోయాడు. స్థానికులు గుర్తించి ఇంటికి తీసుకెళ్లేలోగా మృతిచెందినట్లు గుర్తించారు. గాలి వాన భీభత్సంతో పిడుగు పడి ఇరువురు వ్యక్తులు మృతి చెందడంతో మండలం ఒక్కసారిగా ఉలిక్కిపడి పడింది. కురగ కుంభరాజ్ బ్రతుకు దెరువు కోసం దేశ గాని దేశం వచ్చి కొద్దిపాటి వేతనంతో జీవనం సాగిస్తున్నాడు. అతనికి ముగ్గురు పిల్లలు, భార్య ఉన్నారు.

కుటుంబాన్ని పోషించేవ్యక్తి మృతి చెందడంతో వారు కన్నీరుమున్నీరవుతున్నారు. అప్పటి వరకు తమతో ఉండి బయటకు వెళ్ళి మృత్యువాత పడటంతో జీర్ణించుకోలేని అతని భార్య రోదింపు పలువురిని కలచివేసింది. ఏమి జరిగిందో తెలియని ఆ చిన్నారులు అమాయకంగా రోధిస్తున్న తల్లిని చూసే దృశ్యం పలువురిని కలచి వేసింది. ప్రమాద సంఘటన తెలుసుకున్న స్థానిక ఎమ్మెల్యే డోలా బాలవీరాంజనేయ స్వామి మృతదేహాలను సందర్శించారు. వారికి కుటుంభానికి ప్రభుత్వం నుంచి రావాల్సిన సహాయాన్ని అందించేందుకు కృషిచేస్తానని, వారికి ధైర్యం చెప్పారు.

# రాజకీయ నాయకులకు గౌరవం ఎక్కడిస్తున్నారు?

## తాడిపత్రి మున్సిపల్ ఛైర్మన్ జెసి ప్రభాకర్‌రెడ్డి

**అనంతపురం, సెప్టెంబర్ 6 ప్రభాతవార్త బ్యూరో:** టిడిపి నేత, తాడిపత్రి మున్సిపల్ ఛైర్మన్ జెసి ప్రభాకర్‌రెడ్డి మంగళవారం తనను కలిసిన విలేకర్లతో మాట్లాడుతూ.. ఆసక్తి కరమైన కామెంట్లు చేశారు. మీరు గడ్డం ఎందుకు పెంచుతున్నారని విలేకర్లు ప్రశ్నించినప్పుడు తెల్లగడ్డం చూసైనా పెద్ద మనిషి అని భావించి ప్రజలు మర్యాద ఇస్తారని ఆశిస్తూ గడ్డం పెంచానని వివరించారు. ఇటీవల కాలంలో రాజకీయ నాయకులకు ప్రజల్లో గౌరవం తగ్గిపోతోందని ఆయన ఆందోళన వ్యక్తం చేశారు. ప్రస్తుతం వైఎస్సార్సీ ప్రభుత్వ పాలనలో గడప గడపకు మన ప్రభుత్వం పేరుతో కొందరు సీనియర్ నేతలు కూడా ప్రజలవద్దకు వెళ్తున్నారని, ఆ సమయంలో నాయకులపట్ల ప్రజలు ప్రవర్తించే తీరు సరిగా ఉండటం లేదనిఆందోళన వ్యక్తం చేశారు.

# నెల్లూరులో బాలికపై అత్యాచారయత్నం

### గొంతుకోసి.. నోట్లో, ముఖంపై యాసిడ్‌తో దాడి

### బాలికను పరామర్శించిన మంత్రి కాకాణి

**వెంకటాచలం(నెల్లూరు) సెప్టెంబర్ 6 ప్రభాతవార్త:** అభం శుభం తెలియని మైనర్ బాలికపై అత్యాచారానికి పాల్పడడంతో బాలిక ప్రతిఘటించడంతో ముఖంపై నోటిలో,యాసిడ్ పోసి, గొంతుకోసిన సంఘటన శ్రీ పొట్టిశ్రీరాములు నెల్లూరు జిల్లాలోని వెంకటాచలం మండల పరిదిలోని చెముడుగుంట పంచాయతీలోని నక్కాలకాలనీలో సోమవారం రాత్రి చోటుచేసుకుంది. నక్కాల కాలనీకి చెందిన బాలిక బుజబుజనెల్లూరులోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో 9వ తరగతి చదువుతుంది. సోమవారం స్కూల్‌కు వెళ్లకుండా ఇంట్లోనే ఉంది. దీనిని గమనించి సమీప వరసకు బంధువు అయిన నాగరాజు బాలిక ఇంట్లోకి వెళ్లి బాలికను అత్యాచారం చేయబోయాడు.

దీంతో బాలిక తప్పించు కునే క్రమంలో బాత్‌రూమ్‌లోకి వెళ్లింది. దీంతో నాగరాజు బాత్‌రూమ్‌లో ఉన్న యాసిడ్‌ను తీసుకోని బాలిక నోట్లో, ముఖంపై పోసి దాడి చేసి కత్తితో గొంతు కోశాడు. బాలిక కేకలు వేయడంతో చుట్టుపక్కల వారు రావడంతో నాగరాజు అక్కడనుంచి పరారయ్యాడు. దీంతో స్థానికులుజరిగిన సంఘటనను తల్లిదండ్రులకు ఫోన్ ద్వారా సమాచారం ఇచ్చారు. దీంతో బాలిక తండ్రి, తల్లి ఇంటికి చేరుకోని కుమార్తెను చూసి బోరున విలపించారు. స్థానికులు, బంధువులు కలిసి చికిత్స నిమిత్తం నెల్లూరు ప్రభుత్వ అసుపత్రికి తరలించగా బాలిక పరిస్థితి విషమంగా ఉందని వైద్యులు తెలపడంతో మెరుగైన వైద్యం కోసం నెల్లూరు ఆపోలో ఆసుపత్రికి తరలించారు. సంఘటన జరిగిన వెంటనే జిల్లా ఎస్పీ అదేశాలతో రంగలోకి దిగిన పోలీసులు సంఘటనా స్థలాన్ని పరిశీలించి కేసు నమాదు చేశారు. నిందితుడుని అదుపులోకి తీసుకుని కోర్టులో హాజరుపరిచారు.

**బాలికను పరామర్శించిన మంత్రి కాకాణి**

బాలికపై యాసిడ్‌తో దాడి చేసి గొంతుకోసిన విషయం తెలుచుకున్న మంత్రి కాకాణి గోవర్ధన్‌రెడ్డి సోమవారం అర్ధరాత్రి అపోలో అసుపత్రికి చేరుకుని బాలిక ఆరోగ్య పరిస్థితులను వైద్యులను అడిగి తెలుచుకుని మైరుగైన చికిత్స అందించాలని సూచించారు. అనంతరం మంత్రి మాట్లాడుతూ బాలికకు అవసరమైన వైద్య ఖర్చులన్ని భరిస్తామన్నారు. నిందితులు ఎవరైనాసరే ఉపేక్షించేంది లేదన్నారు. ఆడబిడ్డల వంక మరో మానవమృగం కనీసం కన్నెత్తి చూడటానికి భయపడేవిధంగా చర్యలు ఉంటాయన్నారు. ప్రభుత్వ పరంగా నిందితులను శిక్షించడంతో పాటు బాధితకుటుంబలకు అన్నివిధాలుగా అండగా ఉంటామన్నారు.

# ఆర్థికసంఘం నిధులను దిగమింగిన రాష్ట్రప్రభుత్వం

## పంచాయతీరాజ్ ఛాంబర్ అధ్యక్షుడు రాజేంద్రప్రసాద్

**తిరుపతి,సెప్టెంబర్ 6ప్రభాతవార్తప్రతినిధి:** రాజకీయాలకతీతంగా ప్రజాస్వామ్యంలో సేవలందిస్తున్న సర్పంచ్‌లకు కేంద్రం విడుదల చేసిన 7.660కోట్లరూపాయలు నిధులను రాష్ట్రప్రభుత్వం దిగమింగిందని రాష్ట్రపంచాయతీరాజ్ ఛాంబర్ అధ్యక్షుడు యలమంచిలి వెంకటబాబురాజేంద్రప్రసాద్ ఆరోపించారు. సర్పంచ్‌లకు ఇవ్వాల్సిన ఆర్థిక సంఘం నిధులను విద్యుత్‌బిల్లులకు జమచేశామని రాష్ట్రఆర్థికశాఖ మంత్రి బుగ్గనరాజేంద్రనాధరెడ్డి ప్రకటించడం దారుణమన్నారు. రాజకీయాలకతీతంగా సర్పంచ్‌లకు ఆర్థికసంఘం నిధులు రాకుండా దారిమళ్లించిన విషయంపై ప్రభుత్వం వెంటనే సమగ్ర వివరాలు ఇవ్వాలని, లేకుంటే రాష్ట్రవ్యాప్తంగా సర్పంచ్‌లు ఉద్యమాలు, పోరాటాలు చేస్తామని హెచ్చరించారు. మంగళవారం తిరుపతిలో ఉమ్మడిచిత్తూరుజిల్లాకు చెందిన సర్పంచ్‌లతో అవగాహన సదస్సు నిర్వహించి. సమావేశమయ్యారు. ఈ సమావేశంలో ముఖ్యఅతిధిగా పాల్గొన్న బాబు రాజేంద్రప్రసాద్ మాట్లాడుతూ ఇటీవల సర్పంచ్‌లకు ఇవ్వాల్సిన ఆర్థిక సంఘం నిధులను 7,660కోట్లు రూపాయలు విద్యుత్‌బిల్లులకు జమచేశామని చెప్పడం వింతగా వుందన్నారు. 1984 నుంచి ఉచితంగా ఇస్తున్న విద్యుత్‌కు ,సర్పంచ్‌లకు తెలియకుండా ఎలా నిధులు దారిమళ్ళించి జమచేస్తారని ప్రశ్నించారు. కేంద్ర ఆర్థికసంఘం నిధులలో 10శాతం మాత్రమే విద్యుత్ అవసరాలకు వాడుకోవాలని నిబంధనలు ఉన్నా, నిబంధనలకు విరుద్ధంగా రాష్ట్రం నూటికి నూరుశాతం విద్యుత్ బకాయిలకు జమచేశామని అనడం ఏంటని విమర్శించారు.

## జాతీయ స్థాయి పోటీలకు ఎంపికైన విద్యార్థి

-సాయికిరణ్‌ను సన్మానించిన మంత్రి శ్రీనివాస్‌గౌడ్,ఎమ్మెల్యే



విద్యార్థి సాయికిరణ్‌ను సన్మానిస్తున్న మంత్రి శ్రీనివాస్‌గౌడ్

**కొడంగల్,సెప్టెంబర్ 6(ప్రభాతవార్త**

ఇటీవలే హన్మకొండలో నిర్వహించిన రాష్ట్రస్థాయి యూత్ అథ్లెటిక్స్ పోటీల్లో షాట్‌పుట్ విభాగంలో ప్రతిభ చాటుతూ జాతీయ స్థాయి పోటీలకు ఎంపికైన విద్యార్ధి సాయికిరణ్‌ను మంగళవారం రాష్ట్ర ఎక్సైజ్,క్రీడల శాఖ మంత్రి శ్రీనివాస్‌గౌడ్,ఎమ్మెల్యే పట్నం నరేందర్‌రెడ్డిలు శాలువాలు,పూలమాలలతో సన్మానించారు. మండల పరిధిలోని హస్నాబాద్ గ్రామానికి చెందిన సాయికిరణ్ జిల్లా కేంద్రంలోని మహాత్మా జ్యోతిభా పూలే గురుకుల కళాశాలలో చదువుతూ హైద్రాబాద్‌లో అథ్లెటిక్స్‌కు సంభందించి ప్రాక్టిస్ చేస్తున్నాడు.ఈ క్రమంలో సాయికిరణ్ జాతీయ స్థాయి పోటీలకు ఎంపికైన సందర్భంగా హైద్రాబాద్‌లో మంత్రి శ్రీనివాస్‌గౌడ్,ఎమ్మెల్యే పట్నం నరేందర్‌రెడ్డిలు సన్మానిస్తు జాతీయ స్థాయిలోను ప్రతిభ చాటుతూ ఉన్నత స్థానాలకు ఎదగాలని ఆకాక్షించారు.ఇందులో హస్నాబాద్ గ్రామస్థులు నాగేశ్వర్‌రావు,సురేష్‌గౌడ్ పాల్గొన్నారు.

## నూతన మత్స్య సహకార సంఘం ఎన్నిక

**బొంరాస్‌పేట్,సెప్టెంబర్6,ప్రభాతవార్త :** నూతన మండలం దుద్యాల్ మండల పరిధిలోనిహకీంపేట్ గ్రామంలో మత్స్య సహకార సంఘం ఎన్నికను మంగళవారం నాడు నిర్వహించారు. ఫిషరీస్ డిపార్టుమెంట్ ఎలక్షన్ అధికారి సత్యనారాయణ అధ్వర్యంలో నూతన మండలం హకీంపేట్ గ్రామంలో ఎన్నిక నిర్వహించగా సంఘం అధ్యక్షులుగా గుడిసె బాలరాజ్‌ను 44మంది సభ్యులను ఎన్నుకోవడం జరిగిందన్నారు.సంఘం అభివృద్ధి కోసం కృషిచేస్తానని ఈ సందర్భంగా బాలరాజ్ తెలిపారు.ఈ కార్యక్రమంలో సంఘం సభ్యులు పాల్గొన్నారు.

## రాజాసింగ్ అరెస్టుకు నిరసనగా స్వచ్ఛందంగా బంద్



**చౌడపూర్ సెప్టెంబర్6,ప్రభాతవార్త :**

బిజెపి ఎమ్మెల్యే రాజాసింగ్ అరెస్టుకు నిరసనగా చౌడాపూర్ మండల కేంద్రంలో హిందూ సంఘాలు స్వచ్ఛంద బంధుకు పిలుపునిచ్చారు.హిందువుల కోసం పోరాడుతున్న వ్యక్తి రాజాసింగ్ అని,అక్రమ కేసులు పెట్టి జైలుకు పంపడం బాధాకరమని రాజాసింగ్‌కు మద్దతుగా హిందూ సంఘాలు ఉంటాయని హిందూవాదులు తెలిపారు.మండల కేంద్రంలో మంగళవారం స్వచ్ఛంద బంద్ ప్రశాంతంగా ముగిసింది.

## వైద్య శిబిరాన్ని ప్రతి ఒక్కరూ సద్వినియోగం చేసుకోవాలి



పూడూరు మండలం సోమన్‌గుర్తి గ్రామంలో రోగులకు మందులను అందజేస్తున్న వైద్యులు తదితరులు

**పూడూరు, సెప్టెంబర్ 6, ప్రభాతవార్త :**

ఆయుష్ వైద్య శిభిరాన్ని ప్రతిఒక్కరు సద్వినియోగం చేసుకోవాలని సర్పంచ్ సంధ్యా భాస్కర్‌రెడ్డి పేర్కొన్నారు.నేషనల్ ఆయూష్ మిషన్ కార్యక్రమంలో భాగంగా తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ఆయూష్ విభాగం వారి దత్తత గ్రామం పూడూరు మండలం పరిధిలోని సోమన్‌గుర్తిలో మంగళవారం ఆయూష్ గ్రామ్ కార్యక్రమాన్ని నిర్వహించారు.ఈ సందర్భంగా సర్పంచ్ మాట్లాడుతూ ఎలాంటి వాధులు ప్రభలకుండా ఆరోగ్యంపట్ల ప్రతి ఒక్కరు తగు జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు.ఈ వైద్య శిభిరంలో చూయించుకున్న రోగులకు ఉచితంగా చికిత్సలు చేయడం, ఆయుర్వేదిక్ మందులను అందజేయడంతోపాటు గర్భినీ స్త్రీలు, విద్యార్థులకు యోగా ద్వారా ఆరోగ్యవంతులుగా ఉండే విధానం, ఆహారపు అలవాట్ల పట్ల అవగాహన కల్పించడం అభినందనీయమని వివరించారు.ఈ కార్యక్రమంలో టిఆర్ఎస్ పార్టీ నాయకులు భాస్కర్‌రెడ్డి, ఎస్ఎంసీ చైర్మన్ వెంకటేష్,ప్రోగ్రాం ఆఫీసర్ డాక్టర్ నర్సింహ్మా,క్యాంపు ఇంచార్జీ డాక్టర్ గాయత్రీ,డాక్టర్ వెంకటేశ్వర్లు, శ్రీనివాస్,శంకరయ్య,సురేష్,వెంకటేశ్వర్లు,చంద్రశేఖర్, పంచాయతీ కార్యదర్శి అబ్దుల్లా,ప్రధానోపాద్యాయులు అంజిలయ్య,ఆరోగ్య సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## మెట్లకుంట చెరువులో వినాయక నిమజ్జనం



నిమర్జన కార్యక్రమం సందర్భంగా ఎస్ఐకి సన్మానం

**బొంరాస్‌పేట్,సెప్టెంబర్6,ప్రభావార్త :**

వినాయక చవితి ఉత్సవాల్లో భాగంగా బొంరాస్‌పేట్ మండల వ్యాప్తంగా వినాయకునికి ప్రత్యేక పూజలు నిర్వహిస్తున్నారు. మంగళవారం నాడు బొంరాస్‌పేట్ ఎస్ఐ నయూమోద్దీన్‌కు యువకులు శాలువతో సన్మానకార్యక్రమం నిర్వహించారు. మెట్లకుంట గ్రామానికి చెందిన అశోక్‌గౌడ్ వచ్చే వినాయక చవితికి వినాయకుని విగ్రహంకు విరాళం ఇవ్వానున్నట్లు వారు తెలిపారు. లడ్డు వేలంపాటలో గ్రామప్రజలు పాల్గొన్న అనంతరం గ్రామంలోని విధులగుండా ఊరేగింపుగా బయలుదేరి గ్రామసమీపంలో ఉన్న చెరువులో యువకులు ఆటపాటలతో వినాయకుడిని నిమర్జనం చేశారు.ఈ కార్యక్రమంలో కాంగ్రెస్‌పార్టీ మాజీ అధ్యక్షులు జయకృష్ణ,బిసి సెల్ అధ్యక్షులు రవిగౌడ్,కృష్ణయ్య, యువకులు, గ్రామప్రజలు పాల్గొన్నారు.

## మృతుల అంత్యక్రియలకు ఆర్థిక సహాయం

**ఘట్‌కేసర్ రూరల్, సెప్టెంబర్ 6, ప్రభాతవార్త:** మండలంలోని కొర్రెముల గ్రామంలో అనారోగ్యంతో మృతి చెందిన వేర్వేరు కుటుంబాలకు చెందిన ఇరువురికి ఒక్కొక్కరికి పదివేల రూపాయల చొప్పున గ్రామ సర్పంచ్ ఓరుగంటి వెంకటేశ్ గౌడ్ నగదు అందజేశారు. మృతుల అంత్యక్రియల నిమిత్తం సర్పంచ్ మృతుల కుటుంబాలకు అందజేసినట్లు తెలిపారు. గ్రామంలోని బైండ్ల ఉమాపతి, రావుల బిక్షపతిలు ఇరువురు అనారోగ్యంతో మృతి చెందినట్లు తెలిపారు. మృతుల కుటుంబ సభ్యులకు సర్పంచ్ వెంకటేశ్ గౌడ్ పది వేల రూపాలయ చొప్పున ఆర్థిక సహాయం అందజేసినట్లు తెలిపారు. నగదు పంపిణీ కార్యక్రమంలో ఉప సర్పంచ్ కందుల రాజు ముదిరాజ్, వార్డు సభ్యులు ఎరుకల దుర్గారాజు గౌడ్, డి. ఆంజనేయులు, గుమ్మడి వెల్లి బాస్కర్ పాల్గొన్నారు.

# వృద్ధాప్య పింఛన్‌తో ప్రతి ఒక్కరికి ఆసరా

- చేవెళ్ల ఎమ్మెల్యే కాలే యాదయ్య



**మొయినాబాద్ సెప్టెంబర్ 6, ప్రభాతవార్త :**

తెలంగాణలో టీఆర్ఎస్ ప్రభుత్వం అంటేనే సంక్షేమ పథకాలకు అడ్డాగా టీఆర్ఎస్ ప్రభుత్వం మారిందని చేవెళ్ల ఎమ్మెల్యే కాలే యాదయ్య అన్నారు. ముఖ్యమంత్రి కేసిఆర్ కరోనా కారణంగా దేశంలో ఆర్థిక సంక్షోబం ఏర్పడినా, ఎలాంటి ఆర్థిక పరిస్థితులు నెలకొన్నా సంక్షేమ పథకాలను మాత్రం ఆపని ఏకైక ముఖ్యమంత్రి కేసిఆర్ మాత్రమే అని చేవెళ్ల ఎమ్మెల్యే కాలే యాదయ్య అన్నారు. మంగళవారం మండలంలోని హిమయత్‌నగర్ చౌరస్తాలోని ఠాగూర్ ఫంక్షన్ హాల్‌లో ఏర్పాటు చేసిన కోత్త ఫించన్ లబ్ధిదారులైన మండలంలోని హిమయ్‌తనగర్, అజీజ్‌నగర్, సురంగల్, చిల్కూర్, అప్పోజిగూడ, ఎన్కెపల్లి గ్రామాల నూతన ఫించన్ లబ్ధిదారులకు చేవెళ్ల ఎమ్మెల్యే ఫించన్ కార్డులను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్రంలో ఎలాంటి ఆర్థిక పరిస్థితులు తలెత్తినా ముఖ్యమంత్రి కేపిఆర్ మాత్రం సంక్షేమ నథకాలను అపడంలేదని అన్నారు, ప్రతి ఇంట్లో ముఖ్యమంత్రి కేసిఆర్ ఒక అన్న, పెద్దకోడుకులా ఆసార ఫించన్‌లను పెంచి అండగా నిలిచారని కోనియాడారు, అంతేకాకుండా, అన్నదాతలకు అండగా, పేదల కంచంలో అన్నం మేత్తుకులా మారడాని అలాంటి ముఖ్యమంత్రి కేసిఆర్‌కు, టీఆర్ఎస్ ప్రభుత్వానికి మనమందరం అండగా నిలువాలని అన్నారు, కళ్యాణలక్ష్మి, షాధిముబారక్, 24 గంటల ఉచిత కరెంట్, ఎమర్జెన్సి ఆసుపత్రి కర్చుల కోసం సిఎం ప్రతేక ఫండ్, ఇలా చెప్పుకుంటు పోతే ఎన్నో పథకాలతో కేసిఆర్ రాష్ట్ర ప్రజలే కాకుండా, దేశ ప్రజల మన్నలను పోందుతున్నారని అన్నారు, దేశంలో ఎక్కడాలేని పథకాలను ముఖ్యమంత్రి కేసిఆర్ ప్రవేశపెడుతున్నారన్నారు, ఈ కార్యక్రమంలో ఎంపీపి నక్షత్రం జేవంత్, హిమాయత్‌నగర్ సర్పంచ్ మంజూల రవి యాదవ్, స్వరూపా ఆంద్రూస్, వివిధ గ్రామాల సర్పంచ్‌లు, ఎంపీటీసీలు నాయకులు లబ్ధిదారులు తధితరులు పాల్గోన్నారు,

# ఉపాధ్యాయ సేవలు మహా గొప్పవి

-విద్యార్థుల్లో వెలుగు నింపేది ఉపాధ్యాయులే
-శామీర్‌పేట ఎంపిపి డి.ఎల్లుబాయిబాబు
-ఎంపిడిఓ సమావేశహాల్‌లో జరిగిన గురుపూజోత్సవ కార్యక్రమం



శామీర్‌పేట ఎంపిడిఓ కార్యాలయ సమావేశ హాల్‌లో జరిగిన గురుపూజోత్సవ కార్యక్రమంలో ఉత్తమ ఉపాధ్యాయులను సన్మానించిన ఎంపిపి డి.ఎల్లుబాయిబాబు, పాల్గొన్న వైస్‌ఎంపిపి సుజాత, ఎంఇఓ వసంతకుమారి, పలువురు ఉపాధ్యాయ ప్రతినిధులు,ఉపాధ్యాయులు

**శామీర్‌పేట, సెప్టెంబరు 6, ప్రభాతవార్త**

ఉపాధ్యాయ సేవలు మహా గొప్పవని, విద్యార్థుల్లో వెలుగు నింపేది ఉపాధ్యాయులేనని, సమాజంలో ఉపాధ్యాయ వృత్తి పవిత్రమైనదని శామీర్‌పేట మండల ఎంపిపి డి.ఎల్లుబాయిబాబు పేర్కొన్నారు. మంగళవారం సాయంత్రం శామీర్‌పేట మండల ఎంపిడిఓ కార్యాలయ సమావేశ హాల్‌లో ఉపాధ్యాయ దినోత్సవ కార్యక్రమం ఎంపిపి డి.ఎల్లుబాయిబాబు ఆధ్వర్యంలో జరిగింది. మండలంలోని ప్రాథమిక పాఠశాలల నుంచి 6మంది ఉత్తమ ఉపాధ్యాయులుగా, జిల్లా ఉత్తమ ఉపాధ్యాయులుగా 5మంది, జిహెచ్ఎంల 9మందిని ఉత్తమ ఉపాధ్యాయులుగా ఎంపికైన వారిని ఎంపిపి డి.ఎల్లుబాయిబాబు సన్మానించారు. ఎంఇఓ వసంతకుమారి అధ్యక్షతన ఉపాధ్యాయ దినోత్సవం సందర్భంగ సమావేశం జరిగింది. ఈ సందర్భంగ ఎంపిపి డి.ఎల్లుబాయిబాబు మాట్లాడుతూ ఉత్తమ ఉపాధ్యాయులుగా ఎంపికైన వారికి శుభాకాంక్షలు తెలియజేశారు. విద్యార్థుల భవిషత్ ఉపాధ్యాయుల చేతుల్లోనే ఉంటుందన్నారు. విద్యార్థుల జీవితాల్లో వెలుగునింపి ఉన్నత విద్యావంతులుగా ఎదగటానికి కృషి చేయాలని ఉపాధ్యాయులకు ఆమె సూచించారు. ప్రభుత్వ పాఠశాలల్లో సౌకర్యాలు కల్పించటానికి ప్రభుత్వం కృషి చేస్తుందని, తమ సహకారం కూడ ఉంటుందన్నారు. విధులు బాధ్యతాయుతంగ నిర్వహించి సమాజంలో ఉపాధ్యాయులు మరింత గుర్తింపును పొందాలని ఎంపిపి డి.ఎల్లుబాయిబాబు సూచించారు. కార్యక్రమంలో ఆమెతో పాటు వైస్‌ఎంపిపి సుజాత, ఎంపిటిసి ఎ.ఇందిర, ఎంఇఓ వసంతకుమారి, ఉపాధ్యాయ సంఘాల యూనియన్ పతినిధులు మోహన్‌రెడ్డి, ఆర్.వెంకట్రామ్‌రెడ్డి, తిరుమలేశ్, యు.కుమార్, ఎ.సత్యం,మరి కొందరు యూనియన్ నాయకులు, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

# కాంగ్రెస్‌లో చేరిన ధారూర్ ఉప సర్పంచ్ రాజేశ్వర్

- కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించిన మాజీ మంత్రి గడ్డం ప్రసాద్ కుమార్

**ధారూర్ సెప్టెంబర్ 6 ,ప్రభాతవార్త:**

అధికార టీఆర్ఎస్ ధారూర్ గ్రామ ఉప సర్పంచ్ రాష్ట్ర టీఆర్ఎంఎస్ పొలిట్ బ్యూరో సభ్యుడు ఎల్ రాజేశ్వర్ ముదిరాజ్ మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు పట్లోళ్ల రఘు వీరారెడ్డి ఆధ్వర్యంలో రాష్ట్ర మాజీ మంత్రి గడ్డం ప్రసాద్ కుమార్ సమక్షంలో కాంగ్రెస్ పార్టీలో చేరారు.ఈ సందర్భంగా ఆయనకు కాంగ్రెస్ పార్టీ కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు.అనంతరం మాజీ మంత్రి ప్రసాద్ కుమార్ మాట్లాడుతూ రాష్ట్రంలో వికారాబాద్ నియోజక వర్గంలో కాంగ్రెస్ పార్టీ బలంగా ఉందని రాబోయే రోజుల్లో కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి తప్పకుండా వస్తుందని ప్రతి కార్యకర్త కస్టపడి పనిచేయాలని కోరారు.భవిశ్యత్తులో పార్టీ కోసం పని చేసిన ప్రతి కార్యకర్తకు గుర్తింపు ఉంటుందని భరోసా కల్పించారు.ఈ కార్యక్రమంలో పిసిసి సోషల్ మీడియా రాష్ట్ర కార్యదర్శి రఘుపతి రెడ్డి,మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు రఘు వీరారెడ్డి,సీనియర్ నాయకులు మాజీ ఎంపీపీ నర్సింలు ,నాయకులు బుజ్జయ్య గౌడ్ ,బోయిని అంజయ్య,బాబాఖాన్,రాఘవేందర్ గౌడ్, లింగంపల్లి అశోక్ ముదిరాజ్ ,ఎస్ అశోక్,శ్రీనివాస్ రెడ్డి,సుధాకర్ యాదవ్ తదితరులు పాల్గొన్నారు.



టీఆర్ఎస్ పార్టీని వీడి కాంగ్రెస్ పార్టీలో చేరుతున్న ధారూర్ ఉప సర్పంచ్ ఎల్ రాజేశ్వర్‌ను కాంగ్రెస్ పార్టీ కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానిస్తున్న మాజీ మంత్రి గడ్డం ప్రసాద్ కుమార్

# శ్రీనిధి వర్సిటీలో అనుమానాస్పదస్థితిలో మహిళ మృతి

-మృతదేహంతో ఆందోళన



యంనంపేట్ శ్రీనిధి యూనివర్సిటీ ముందు శవంతో ధర్నా చేస్తున్న ఆమె కుటుంబసభ్యులు, బంధువులు

**ఘట్‌కేసర్, సెప్టెంబర్ 6, ప్రభాతవార్త:**

అనుమానాస్పదస్థతిలో ఓమహిళ మృతి చెందిన సంఘటన ఘట్‌కేసర్ పోలీస్‌స్టేషన్ పరిధిలో మంగళవారం చోటుచేసుకుంది. పోచారం మున్సిపల్ యంనంపేట్‌కు చెందిన సగ్గు మల్లేశ్ భార్య ప్రమీల(45) శ్రీనిధి విశ్వవిద్యాలయంలో హౌస్‌కీపింగ్ విభాగంలో పనిచేస్తుంది. మంగళవారం మధ్యాహ్నం ఆమె బాత్‌రూమ్‌లు శుభ్రం చేస్తుండగా అకస్మాత్తుగా కింద పడిపోయింది. ఆసమయంలో అక్కడ ఎవరూ లేకపోవడంతో అపస్మారకస్థితిలోకి వెళ్లగా సిబ్బంది వెళ్లి చూడగా చనిపోయి ఉండటంతో యూనివర్సిటీ అధికారులకు సమాచారం ఇచ్చారు. విధి నిర్వహణలో ఉండగా ఆమె చనిపోవడంతో కుటుంసభ్యులు, బంధువులు, స్థానికులు చేరుకొని అనుమానం వ్యక్తం చేశారు. వర్సిటీ యాజమాన్యం నిర్లక్ష్యంతోనే ప్రమీల మృతి చెందిందని గేటు ముందు వారు శవంతో ధర్నాకు దిగారు. వర్సిటీ సిబ్బంది పోలీసులకు సమాచారం ఇవ్వడంతో ఘట్‌కేసర్ పోలీసులు చేరుకొని ఆందోళన కారులను అదుపు చేశారు. ఆమె తోటి కార్మికులు, యంనంపేట్ వాసులు శ్రీనిధి యాజమాన్యానికి వ్యతరేకంగా పెద్ద పెట్టున నినాదాలు చేస్తూ న్యాయం చేయాలని డిమాండ్ చేశారు. ఘట్‌కేసర్ సీఐ చంద్రబాబు సిబ్బందితో చేరుకొని పోలీసు బందోబస్తు ఏర్పాటు చేశారు. మృతురాలు ప్రమీలకి భర్త మల్లేశ్, కుమారుడు, కుమార్తె ఉన్నారు. కౌన్సిలర్ చింతల రాజశేఖర్, మాజీ ఎంపిటిసి నర్రి శ్రీశైలం, ఆలయ చైర్మన్ రాజేశ్, మాజీ ఉపసర్పంచ్ సగ్గు రవీందర్, నాయకులు రావల్‌కోల్ పద్మారావు, సగ్గు మోహన్‌రావు, సగ్గు శ్రీనివాస్, రొడ్డ యాదగిరి, నరేందర్, ఆర్.కృష్ణ తదితరులు ఆందోళన చేశారు. ఈమేరకు పోలీసులు, నాయకులు ఆందోళన కారులతో చర్చించి శవాన్ని పోస్టుమార్టమ్‌కు తరలించేందుకు ఏర్పాట్లు చేశారు. ఈమే రకు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు జరుపుతున్నట్లు సీఐ చంద్రబాబు తెలిపారు.

## 44వ రోజుకు చేరిన విఆర్ఏల సమ్మె



విఆర్ఏల సమ్మెకు మద్ధతు తెలుపుతున్న నాయకులు.

**బొంరాస్‌పేట్,సెప్టెంబర్6,ప్రభావార్త :**

బొంరాస్‌పేట్ మండల కేంద్రంలోని తహసీల్ధార్‌కార్యలయం ముందు విఆర్ఏలు న్యాయపరమైన డిమాండ్లను పరిష్కరించాలంటూ చేస్తున్న సమ్మె మంగళవారం నాటికి 44వ రోజుకు చేరుకుంది.నాందార్‌పూర్ గ్రామానికిచెందిన మల్లికార్జున్ కాంగ్రెస్‌పార్టీ నాయకులు విఆర్ఏలకు మద్ధతు తెలిపారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ముఖ్యమంత్రి కెసిఆర్ నిండు అసెంబ్లీలో ఇచ్చన హామీప్రకారం తమకు పేస్కేల్ ఇవ్వాలని అన్నారు.తమ డిమాండ్లను ప్రభుత్వం అమలు చేసేవరకు సమ్మె విరమించేది లేదన్నారు.ఈ కార్యక్రమంలో విఆర్ఏలు పాల్గొన్నారు.

## ఉత్తమ ఉపాధ్యాయులకు పురస్కారాలు

**బొంరాస్‌పేట్,సెప్టెంబర్6,ప్రభాతవార్త :** ఉపాధ్యాయ దినోత్సవం సందర్భంగా తెలంగాణ ఐక్య ఉపాధ్యాయ ఫెడరేషన్(టీఎస్‌యుటీఎఫ్) అధ్వర్యంలో మంగళవారం నాడు బొంరాస్‌పేట్ జిల్లా పరిషత్ పాఠశాల అవరణలో ఉత్తమ ఉపాధ్యాయులకు పురస్కారాలు అందించారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మండల పరిధిలోని రాజశేఖర్‌కు జిల్లా స్థాయిలో,మండలస్థాయిలో మల్లేష్,గుంజ వెంకటయ్యకు,లైన్స్‌క్లబ్ ఆధ్వర్యంలో పాపిరెడ్డి,శ్రీహరిరెడ్డిలకు ఉపాధ్యాయ సంఘాల నాయకులు శాలువాలు,పూలదండలతో సన్మానించి వారుచేసిన సేవాలను కొనియాడడం జరిగిందన్నారు.కార్యక్రమంలో ఉపాధ్యాయులు గౌరారం గోపాల్,బాకారం చంద్రశేఖర్,ఎంఆర్‌సి సిబ్బంది గౌస్,ఖాలీల్,నర్సింములు, శంకరయ్య,బావుసింగ్,పాల్గోన్నారు.



ఉపాధ్యాయులను సన్మానిస్తున్న సంఘం నాయకులు.

## జిల్లాలో ఉత్తమ ఉపాధ్యాయుడిగా నరేందర్‌రావు



జిల్లా స్థాయి ఉత్తమ ఉపాధ్యాయులు నరేందర్‌రావును సన్మానిస్తున్న మంత్రి మల్లారెడ్డి

**ఘట్‌కేసర్, సెప్టెంబర్ 5, ప్రభాతవార్త:**

మేడ్చల్ జిల్లాలో ఉత్తమ ఉపాధ్యాయులుగా డి.నరేందర్‌రావు ఎంపిక అయ్యారు. ఘట్‌కేసర్ మండలం ఘణాపూర్ ప్రాథమిక పాఠశాలలో ప్రధానోపాధ్యాయులుగా విధులు నిర్వహిస్తున్న నరేందర్‌రావు అందిస్తున్న విద్యా సేవలను గుర్తించిన అధికారులు జిల్లా స్థాయిలో ఉత్తమ ఉపాధ్యాయులుగా ఎంపిక చేశారు. ఈస ందర్భంగా మేడ్చల్ జిల్లా కలెక్టరేట్‌లో జరిగిన ఉపాధ్యాయుల దినోత్సవంలో నరేందర్‌రావును మంత్రి మల్లారెడ్డి శాలువా, పూలదండలతో సన్మానించి జ్ఞాపిక, ప్రశంసాపత్రాన్ని అందజేశారు.

## అన్నదానం నిర్వహించిన పార్ధని



**బషీరాబాద్,సెప్టెంబర్ 6,ప్రభాతవార్త:**

వినాయక చవితి ఉత్సవాల్లో భాగంగా మంగళవారం నాడు బషీరాబాద్ మండల కేంద్రంలో నందకిషోర్ పార్ధని అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో స్థానిక సర్పంచ్ ప్రియాంక,పిఏసిఏస్ వైస్ చైర్మన్ అజయ్ ప్రసాద్,నాయకులు శ్రావణ్ పాల్గొని అన్నదాన కార్యక్రమం నిర్వహించారు.

## ఉత్తమ ఉపాధ్యాయుడు ముత్యప్పకు సన్మానం




ఉత్తమ ఉపాద్యాయుడు ముత్యప్పను సన్మానిస్తున్న ఉపాద్యాయులు

**కొడంగల్,సెప్టెంబర్ 6(ప్రభాతవార్త**

విద్యార్థులకు విద్యాబుద్దులు నేర్పడంతో పాటు ఉత్తమ సేవలు అందిస్తు ఆదర్శంగా నిలుస్తు జిల్లా ఉత్తమ ఉపాద్యాయుడిగా ఎంపికైన ముత్యప్పను మంగళవారం పాఠశాల ప్రధానోపాద్యాయులు,ఉపాద్యాయులు,విద్యార్థులు ఘనంగా సన్మానించారు.గ్రామంలోని జడ్పీహెచ్ఎస్ ఉన్నత పాఠశాలలో ఆంగ్లం బోధించే ఉపాద్యాయుడు ముత్యప్ప జిల్లా ఉత్తమ ఉపాద్యాయుడిగా ఎంపికై సోమవారం జిల్లా కేంద్రంలో జరిగిన కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ నిఖిల, జడ్పీచెర్మేన్ సునితా మహెందర్‌రెడ్డి,డీఈఓ రేణుకాదేవి,ఎమ్మేల్యే ఆనంద్‌ల చేతుల మీదుగా ఆవార్డును అందుకున్నారు.ఈ సందర్భంగా మంగళవారం పాఠశాలలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో ముత్యప్పను పాఠశాల ప్రధానోపాద్యాయులు ఎం.వెంకటేషం,ఉపాద్యాయులు అనంతలక్ష్మ,మహేందర్, అశోక్‌కుమార్,అంజునాయక్,శ్రీనివాస్,శంకర్‌లతో పాటు గ్రామస్థులు, విద్యార్థుల తల్లిదండ్రులు శాలువాలు,పూలమాలలతో సన్మానించారు. కార్యక్రమంలో పాఠశాల విద్యార్థులు పాల్గొన్నారు.

## దానాలలో కెల్లా అన్నదానం గొప్పది: చైర్మన్ కొండల్ రెడ్డి



పోచారం మున్సిపల్ అన్నోజిగూడలో వినాయకుడి మండపం వద్ద నిర్వహించిన అన్నదాన కార్యక్రమంలో పాల్గొన్న చైర్మన్ బి. కొండల్ రెడ్డి.
కాచవాని సింగారంలో ఏర్పాటు చేసిన వినాయకుడికి పూజలు చేసిన టీఆర్ఎస్ మండల ప్రధాన కార్యదర్శి పి. కొండల్ రెడ్డి, సర్పంచ్ వెంకట్ రెడ్డి

**ఘట్‌కేసర్ రూరల్, సెప్టెంబర్ 6, ప్రభాతవార్త:**

పోచారం మున్సిపల్ పరిధిలోని అన్నోజిగూడ లక్ష్మీనర్సింహ కాలనీలో ఏర్పాటు చేసిన వినాయక మండపం వద్ద నిర్వహించిన అన్నదాన కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ బోయపల్లి కొండల్ రెడ్డి పాల్గొని అన్నదానం చేశారు. ఈ సందర్భంగా చైర్మన్ మాట్లాడుతూ అన్ని దానాలలో కన్నా మిక్కిలి అన్నదానం గొప్పదని అన్నారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ వైస్ చైర్మన్ నానావత్ రెడ్యానాయక్, కౌన్సిలర్ చింతల రాజశేఖర్, నాయకులు జితేందర్ నాయక్, బోయపల్లి రాజేశ్వర్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు. మండలంలోని కాచవాని సింగారంలో వినాయకుడి మండపం వద్ద ఏర్పాటు చేసిన అన్నదాన కార్యక్రమానికి ముఖ్య అతిథిగా మండల టీఆర్ఎస్ ప్రధాన కార్యదర్శి పన్నాల కొండల్ రెడ్డి విచేసి వినాయకుడికి పూజలు అనంతరం భక్తులకు అన్నదానం చేశారు.కార్యక్రమంలో సర్పంచ్ కొంతం వెంకట్‌రెడ్డి పాల్గొన్నారు.

## చదువులకు ఫీజు రాయితీ కల్పించండి

**బషీరాబాద్,సెప్టెంబర్ 6(ప్రభాతవార్త:** విలేకరుల పిల్లలకు ప్రైవేటు పాఠశాలలో ఫీజు రాయితీ కల్పించాలని బషీరాబాద్ మండల విలేకరులు మంగళవారం జిల్లా విద్యాధికారిణి రేణుక దేవికి వినతి పత్రం అందించారు. వినతి పత్రం అందించిన వారిలో మండల అధ్యక్షులు శివ కుమార్ ,ఉపాధ్యక్షులు సైమాన్ ,సీనియర్ రిపోర్టర్ రాంరెడ్డి ,హరిదాస్, పాషా ఉన్నారు.

## పేదలకు బిజెపి ఎల్లప్పుడు అండ

-బిజెపి రాష్ట్ర నాయకులు గోగిరెడ్డి లచ్చిరెడ్డి



మేగావత్ చిట్టికి ఆర్థిక సహాయం అందజేస్తున్న బిజెపి రాష్ట్ర నాయకులు గోగిరెడ్డి లచ్చిరెడ్డి,తదితరులు.

**ఇబ్రహీంపట్నం, సెప్టెంబర్ 6, ప్రభాతవార్త:**

నిరుపేదలకు బిజెపి పార్టీ ఏల్లప్పుడు అండగా ఉంటుందని బిజెపి రాష్ట్ర నాయకులు గోగిరెడ్డి లచ్చిరెడ్డి అన్నారు. బిజెపి రాష్ట్ర అధ్యక్షులు బండి సంజయ్ ఆదేశాల మేరకు ఈ నెల 25న ఇబ్రహీంపట్నం ప్రభుత్వ ఆసుపత్రిలో కుటుంబ నియంత్రణ ఆపరేషన్ చేయించుకొని అనారోగ్యానికి గురైన మంచాల మండలం లోయపల్లి గ్రామం సలిగుట్ట తండాకు చెందిన మేగావత్ చిట్టిని మంగళవారం పరామర్శించి వారికి రూ.పదివేలు ఆర్థిక సహాయం అందజేయడం జరిగింది.కార్యక్రమంలో విజమూరి వెంకట్‌రెడ్డి,మాజి వైస్ ఎంపిపి దన్నెబాషయ్య,ఆరుట్ల ఉపసర్పంచ్ పాండాల జంగయ్య,లోయపల్లి ఉప సర్పంచ్ కొప్పుల వెంకటేష్,మండల ప్రదాన కార్యదర్శి నూకం రాజు.బండి రాజు తదితరులు పాల్గొన్నారు.

## గణేశ్ నవరాత్రి ఉత్సవాల్లో అన్నదానాలు

**ఘట్‌కేసర్, సెప్టెంబర్ 6, ప్రభాతవార్త:**

గణేశ్ నవరాత్రి ఉత్సవాల్లో భాగంగా వినాయక మండపాల వద్ద అన్నదాన కార్యక్రమాలు పెద్ద ఎత్తున జరుగుతున్నాయి. గణేశ్ మండపాల్లో ప్రజాప్రతినిధులు, నాయకులు, దాతలు విచ్చేసి స్వామికి పూజలు చేసి అన్నదాన కార్యక్రమాలను ప్రారంభిస్తున్నారు. మండపాల వద్ద రోజుకు ఒక దాత ముందుకు వచ్చి అన్న సంతర్పణ చేస్తుండగా ప్రజలు వచ్చి అన్న ప్రసాదాన్ని స్వీకరిస్తున్నారు. ఘట్‌కేసర్ మున్సిపల్ ఎన్ఎఫ్‌సీనగర్‌లో డైమండ్ యూత్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన వినాయక మండపం ఆవరణలో అన్నదాత గ్యాస్ సుమన్ భక్తులకు అన్నదానం చేశారు. అంతకు మందుకు గణనాధునికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈకార్యక్రమంలో ఘణాపూర్ మాజీ సర్పంచ్ చిలుగూరి పావని వెంకటేశ్, జిల్లా రైతుబంధుసమితి సభ్యులు చిలుగూరి మంకయ్య, మాజీ వార్డుసభ్యులు బొక్క ప్రభాకర్‌రెడ్డి, నాయకులు బొక్క విష్ణువర్ధన్‌రెడ్డి, పడిగెం వీరేశం, బొక్క సుధాకర్‌రెడ్డి, వాకిటి ప్రవీణ్‌రెడ్డి, యూత్ సభ్యులు నాగరాజు, చిలుగూరి బాబు, దిలీఫ్, సంపత్, వంశీ, సందీప్, సాయిచరణ్ తదితరులు పాల్గొన్నారు.



ఎన్ఎఫ్‌సీనగర్‌లో అన్నదానం చేస్తున్న నిర్వహకులు

# కుషియారా నదీజలాలపై భారత్-బంగ్లా ఒప్పందం

## సరిహద్దుల్లో 54 నదులున్నాయన్న ప్రధానులు

**న్యూఢిల్లీ, సెప్టెంబరు 9:** కుషియారా నదీజలాల పంపిణీ విషయంలో భారత్-బంగ్లాదేశ్ మధ్య ఒప్పందం కుదిరింది. బంగ్లాదేశ్ ప్రధాని షేక్ హసీనా భారత పర్యటనలో భాగంగా ఢిల్లీలోని



హైదరాబాద్ హౌస్‌లో ప్రధాని మోడీతో ద్వైపాక్షిక చర్చలు జరిపారు. ఈ సందర్భంగా సంయుక్తంగా ఆ సమావేశ వివరాలను వెల్లడించారు. ప్రధాని నరేంద్ర మోడీ మాట్లాడుతూ "భారత్-బంగ్లాదేశ్ మధ్య వాణిజ్యం వేగంగా పెరుగుతోంది. ఐటి, అంతరిక్షం, అణు శక్తి రంగాల్లో మరింత సహకరించుకోవాలని నిర్ణయించుకొన్నాం. విద్యుత్తు పంపిణీ లైన్లలపై చర్చలు జరుగుతున్నాయి. వరదల విపత్తు నిర్వహణలో సహకారం పెంపొందించుకొంటాము. వరదలకు సంబంధించిన రియల్‌టైమ్ డేటాను బంగ్లాదేశ్‌తో పంచుకున్నామని, భారత్-బంగ్లాదేశ్ సరిహద్దుల్లో 54 నదులు ప్రవహిస్తున్నాయి. ఇవి ఇరు దేశాల ప్రజలకు జీవనాధారం. మంగళవారం కుషియారా నదీ జలాలకు సంబంధించి ఇరు దేశాల మధ్య ఒప్పందం కుదిరింది" అని మోడీప్రకటించారు. బంగ్లాదేశ్ ప్రధాని షేక్ హసీనా మాట్లాడుతూ, ఆజాదీ కా అమృత్ మహోత్సవ్ విజయవంతంగా జరుపుకొన్న భారత ప్రభుత్వం, మిత్రులకు అభినందనలు తెలిపారు. బంగ్లాదేశ్ వ్యవస్థాపకుడు షేక్ ముజిబుర్ రహ్మాన్ ప్రసంగానికి సంబంధించిన పుస్తకాన్ని ప్రధాని మోడీకి ఆమె బహూకరించారు. హసీనా తన పర్యటనలో భాగంగా మంగళవారం రాజ్‌ఘాట్ లోని బాపూజీ సమాధి వద్దకు వెళ్లి నివాళి అర్పించారు. ఆమెకు రాష్ట్రపతి భవనంలో గౌరవ వందనం సమర్పించారు. అక్కడ ఆమెకు ప్రధాని మోడీ, విదేశీ వ్యవహారాల శాఖా మంత్రి ఎస్.జైశంకర్ స్వాగతం పలికారు. ఈ సందర్భంగా హసీనా మాట్లాడుతూ "భారత్‌ను సందర్శించడం తనకెంతో సంతోషంగా ఉందన్నారు. భారత్ మా మిత్రదేశం. ముఖ్యంగా మా బంగ్లాదేశ్‌కు విముక్తి కల్పించడంలో వారి సహకారం ఎన్నటికీ మరువలేనిది. మాకు స్నేహసంబంధాలు ఉన్నాయి. పరస్పరం సహకరించుకొంటాము" అని వివరించారు. ఇరుదేశాలమధ్య 1996లో జరిగిననదీజలాల ఒప్పందం తర్వాత మొదటిసారి కుషియారా నదీజలాలపై ఒప్పందం జరిగింది. తీస్తానదీజలాల పంపిణీ ఒప్పందంపైనా సత్వరమే ముగింపునకు రానున్నట్లు తెలిపారు. దశాబ్దకాలంగా పశ్చిమబెంగాల్‌లో విపక్ష ప్రభుత్వం కారణంగా ఈ ఒప్పందంలో జాప్యం జరుగుతోంది. దక్షిణ అస్సామ్, బంగ్లాదేశ్‌లోని సిల్‌హెత్ డివిజన్‌ప్రాంతాలకు ఎంతో మేలుజరుగుతుందని ఇరుదేశాలప్రధానులు ప్రకటించారు. రెండుదేశాలు సంయుక్తంగా అనేక సమస్యలు పరిష్కరించు కున్నాయని, స్నేహం, పరస్పరసహకారంతోనే ఇవన్నీ పరిష్కారం అయ్యాయన్నారు. మరిన్ని పెండింగ్ అంశాలను కూడా సత్వరమే పరిష్కరించుకోగలమని హసీనా ధీమా వ్యక్తంచేసారు. పెండింగ్‌లో ఉన్న అంశాల్లో తీస్తానదీజలాల ఒప్పందం కూడా ఒకటి ఉంది.ప్రధానిగా మోడీ ఉన్నంతకాలం 54 నదుల జలాల పంపిణీ ఒప్పందం కొనసాగుతుందని అన్నారు. వరదభీభత్సాలను అధిగమించేందుకు రెండుదేశాలు పరస్పర సహకారం తీసుకోవాలని ఆకాంక్షించారు. బంగ్లాదేశ్‌తో వరదలకు సంబంధించి పరస్పరం సహకారం తీసు కుంటున్నట్లు ఆమె తెలిపారు. అంతకుముందు రాష్ట్రపతిభవన్‌లో షేక్ హసీనాకు మర్యాదపూర్వక స్వాగతం లతభించింది. ప్రధానిమోడీ స్వయంగా ఆమెకు సాదర స్వాగతం పలికారు. రెండుదేశాలు పరస్పరం పటిష్టమైన ఆర్థికసంబంధాలు పెంపొందించుకునేందుకు సిద్ధంగా ఉన్నాయని, రెండుదేశాల పౌరుల ప్రాథమిక అవసరాలను పూర్తిస్థాయిలో నెరవేరేదిశగాచర్యలు తీసు కుంటామన్నారు. ద్వైపాక్షిక చర్చల తర్వాత హైదరాబాద్ హౌస్‌లో ప్రధానిమోడీ బంగ్లాదేశ్‌ప్రతినిధి బృందానికి విందు ఇచ్చారు. భారత్ బంగ్లాదేశ్‌లు గంగానదీజలాలపై 30 ఏళ్లపాటు పంచుకునేందుకువీలుగా 1996లో ఒప్పందం జరిగింది. ఆనాటిప్రధాని హెచ్‌డి దేవెగౌడ, ప్రధాని షేక్ హసీనాలే ఈ ఒప్పందంపై సంతకంచేసారు.

# విపక్షాల సమైక్యతపై జోరుపెంచిన నితీష్

## రెండోరోజు కేజ్రీవాల్, సీతారాం ఏచూరిలతో భేటీ



**న్యూఢిల్లీ, సెప్టెంబరు 6:** బిజెపియేతర పక్షాలన్నింటినీ ఏకం చేసి వచ్చే సార్వత్రిక ఎన్నికల్లో సమైక్యకూటమిగా పోటీకి దించి బిజెపికి చెక్‌పెట్టే లక్ష్యంతో నాలుగురోజుల ఢిల్లీపర్యటనకువెళ్లిన బీహార్ ముఖ్యమంత్రి నితీష్‌కుమార్ రెండోరోజు ఢిల్లీముఖ్యమంత్రి అరవింద్‌కేజ్రీవాల్, సిపిఎం కార్యదర్శి సీతారామ్ ఏచూరిలను కలిసి చర్చలు జరిపారు. అనంతరం ఆయన మీడియా ప్రశ్నలకు స్పందిస్తూ తాను ప్రధాన మంత్రిపదవిపై ఆశలతో లేనని, ప్రధాని అభ్యర్థి ఎవరన్నది తర్వాత విపక్షాలన్నీ సమైక్యంగా చర్చించి నిర్ణయిస్తాయని చెప్పారు. ముందు విపక్షాలన్నింటినీ ఏకతాటిపైకి తీసుకురావడమే తమ లక్ష్యని నితీష్‌కుమార్ చెప్పారు. కాంగ్రెస్, వామపక్షాలు, ఇతర ప్రాంతీయ పార్టీలన్నీ ఏకతాటిపైకి రావాల్సిన అవసరం ఎంతో ఉందని, సమైక్యవిపక్షంగా మారాల్సిన అవసరం ఉందని నితీష్‌కుమార్‌చెప్పారు. వచ్చే సార్వత్రిక ఎన్నికలకు తన పార్టీ నాయకత్వ పాత్రపోషించేస్థితిలో ఉండాలన్న భావనపై మీడియాకు చెపుతూ సార్వత్రిక ఎన్నికలకు బిజెపికి పోటీగా అన్ని పక్షాలు సమైక్యంగా నిలుస్తాయన్నారు. అలాగే సమాజ్‌వాదిపార్టీ నేత ములాయంసింగ్‌యాదవ్, ఇండియన్‌నేషనల్ లోక్‌దళ్ నేత ఓంప్రకాష్‌చౌతాలను కూడా కలుస్తారు. సిపిఐ ప్రధాన కార్యదర్శి డి.రాజాను కూడా నితీష్‌కుమార్ కలుసుకున్నారు. ఢిల్లీలో ముఖ్యమంత్రి కేజ్రీవాల్ నివాసానికి వెళ్లిన నితీష్ సిఎంతోపాటు డిప్యూటిసిఎం మనిష్‌సిసోడియాలతో చర్చలుజరిపారు. విద్యా,ఆరోగ్యం, ఆపరేషన్ లోటస్, ఎమ్మెల్యేల కొనుగోళ్లు, ప్రజాస్వామ్యబద్ధంగా ఎన్నికైన ప్రభుత్వాలను ఎమ్మెల్యేలకు ప్రలోభాలతో ఎరవేసి కూలదోయడం, నిరుద్యోగం, బిజెపి హయాంలోపెరిగిన అవినీతి వంటివాటిపైనే చర్చలుజరిగినట్లు కేజ్రీవాల్ తెలిపారు. అలాగే విపక్షకూటమిలో కాంగ్రెస్, వామపక్షాలను కూడా కలుపుకునే కూటమి ఏర్పాటవుతుందని స్పష్టంచేసారు. ఆమ్ ఆద్మీపార్టీ, మమతా బెనర్జీ టిఎంసి, తెలంగాణ సిఎం కెసిఆర్ టిఆర్ఎస్‌పార్టీలు కాంగ్రెస్ పార్టీని చేర్చుకోవడంపై పూర్తి సానుకూలతతో లేనట్లు తెలుస్తోంది. దీనిపై నితీష్‌కుమార్ స్పష్టత ఇస్తూ విపక్షాల ఐక్యత ముఖ్యమని కాంగ్రెస్, వామపక్షాలతోకూడిన విపక్ష కూటమి ఏర్పాటు తథ్యమని అన్నారు. బిజెపియేతర కూటమి ఏర్పాటులో కాంగ్రెస్, వామపక్షాలు తప్పనిసరిగా ఉంటాయని జెడియు ప్రతినిధి కెసి త్యాగి చెప్పారు. ఢిల్లీలో విపక్షనేతలనుకలిసిన తర్వాత నితీష్‌కుమార్‌మాట్లాడుతూ చిన్నప్పటినుంచి సిపిఎంతో తనకు సుదీర్ఘ అనుబంధం ఉందని, తాను ఢిల్లీకి వచ్చినపుడల్లా సిపిఎం కార్యాలయానికి వచ్చేవాడినని తెలిపారు. మళ్లీ అందరం కలిసామని, వామపక్షాలు వివిధ రాష్ట్రాల్లోని ప్రాంతీయ పార్టీలు కాంగ్రెస్‌ను ఏకంచేయడంపైనే మా దృష్టి అంతా ఉందని మనంతా కలిస్తే అదే పెద్ద సంచలనం అవుతుందని నితీష్ అన్నారు. విపక్ష పార్టీలు కలిసికట్టుగా దేశాన్ని రాజ్యాంగాన్ని పరిరక్షిస్తాయని తొలుత విపక్షాలను ఏకతాటిపైకి తేవడమే మా అజెండా అని ప్రధాని అభ్యర్థిని నిర్ణయించడం ఇప్పటిక కర్తవ్యం కాదని, సమయం వచ్చినపుడు ప్రధాని అభ్యర్థి ఎవరనేది నిర్ణయిస్తామని సీతారాం ఏచూరి తెలిపారు. ఢిల్లీపర్యటనలోనే జెడిఎస్ నేత హెచ్‌డికుమారస్వామిని కూడా నితీష్‌కలుకుంటారు. మాజీ ప్రధాని దేవెగౌడ ఇతర ప్రముఖ నేతలందరితోను భేటీ అయి ప్రస్తుత రాజకీయ వాతావరణంపై కీలక చర్చలు జరపనున్నట్లు తెలుస్తోంది. ఇప్పటికే తెలంగాణ సిఎం కెసిఆర్ నితీష్‌ను కలిసి ప్రతిపక్షాల ఐక్యతపై మంతనాలు జరిపారు. మరో రెండురోజులపాటు ఢిల్లీలోనే ఉండి ఎన్‌సిపి, సమాజ్‌వాదిపార్టీ ఇతర రాజకీయ పార్టీల నేతలందరితోను కలిసి చర్చలుజరిపేందుకు నితీష్‌కుమార్‌నిర్ణయించారు.



## వరంగల్‌కు యునెస్కో గుర్తింపు

**న్యూఢిల్లీ, సెప్టెంబరు 6:** ఐక్యరాజ్యసమితి అనుబంధ సంస్థయునెస్కో గ్లోబల్ నెట్‌వర్క్ ఆఫ్ లెర్నింగ్ సిటీస్ జాబితాలో వరంగల్‌నగరానికి స్థానం లభించిందిజ. గత ఏడాదే ఓరుగల్లు రామప్ప గుడికి యునెస్కో వారసత్వ కట్టడంగా గుర్తింపు లభించడం తెలిసిందే. ఏడాది వ్యవధిలోమరోసారి యునెస్కోగుర్తింపు వరంగల్ జిల్లాకు రావడం విశేషం. దీనిపై గ్రేట్‌న్యూస్ అంటూ కేంద్ర పర్యాటక శాఖ మంత్రి కిషన్‌రెడ్డి స్పందించారు. తెలంగాణలోని వరంగల్‌నగరం కూడా యునెస్కో గ్లోబల్ నెట్‌వర్క్ ఆఫ్ లెర్నింగ్ సిటీస్ జాబితాలో చోటుదక్కించుకుందని తెలిపారు. వరంగల్‌ప్రజలకు, తెలంగాణకు మంత్రి శుభాకాంక్షలు తెలిపారు. ఇది ప్రధాని మోడీ ఘనత అని తెలంగాణ బిజెపి ప్రచారం చేసుకుంటుంటే గుర్తింపుకోసం కృషిచేసిన సిఎం, మంత్రి కెటిఆర్‌కు ధన్యవాదాలు అంటూ తెలంగాణ మంత్రి స్పందించారు.

# కొత్త ప్రధానిగా లిజ్‌ట్రస్‌ను నియమించిన క్వీన్ ఎలిజబెత్

**లండన్, సెప్టెంబరు 6:** బ్రిటన్ క్వీన్ ఎలిజబెత్-2 మంగళవారం కన్సర్వేటివ్ పార్టీ నాయకురాలు లిజ్‌ట్రస్‌ను బ్రిటన్ కొత్త ప్రధానమంత్రిగా అధికారికంగా నియమించారు. ఆమె దేశ మూడో మహిళా ప్రధానమంత్రి అయ్యారు. స్కాట్‌లాండ్‌లోని అబెర్‌డీన్‌షైర్‌లో ఉన్న బల్మోరల్ కా ్యజిల్ నివాసంలో ఉన్న క్వీన్‌ను కలుసుకునేందుకు లిజ్‌ట్రస్



వెళ్లారు. ఆ సందర్భంగా దేశంలో నూతన ప్రభుత్వాన్ని ఏర్పాటు చేయాల్సిందిగా కన్సర్వేటివ్ పార్టీ నాయకురాలు లిజ్‌ట్రస్‌ను క్వీన్ ఎలిజబెత్ ఆదేశించారు. అంతకుముందు వైదొలగుతున్న ప్రధానమంత్రి బోరిస్ జాన్సన్ క్వీన్‌కు తన రాజీనామాను సమర్పించారు. ప్రస్తుతం క్వీన్ ఎలిజబెత్ వార్షిక సెలవులు గడిపేందుకు అబెర్డీన్‌షైర్‌లో ఉన్నారు. క్వీన్‌తో అధికారికంగా ప్రధానిగా నియమితులయ్యాక లిజ్‌ట్రస్ (47) ప్రధానిగా తన ప్రారంభ ఉపన్యాసం ఇచే ్చందుకు లండన్‌లోని 10 డౌనింగ్ స్ట్రీట్‌కు వెంటనే విమానంలో బయలుదేరారు. ఇదిలా ఉండగా మాజీ చాన్సలర్ రిషిసునక్‌ను సోమవారం 21వేలపైచిలుకు ఓట్లతో ఓడించి బ్రిటన్ కొత్త ప్రధాని అయ్యారు. అయితే తాను కొద్దిమందితో ఏర్పాటు చేసుకున్న కేబినెట్‌లో భారతీయ మూలాలున్న ఎంపి అటార్నీ జనరల్ సుయెల్ల బ్రవెర్మన్ ఒక్కరే ఉండే అవకాశం ఉంది. అలాగే సోమవారం హోమ్‌మంత్రి పదవికి రాజీనామా చేసిన ప్రీతిపటేల్ స్థానంలో బ్రవెర్మన్‌కు పదోన్నతి కల్పించే అవకాశం ఉంది. ఇదిలా ఉండగా.. తాను లిజ్‌ట్రస్ మంత్రివర్గంలో అవకాశం వచ్చినప్పటికీ అంగీకరించలేనని మాజీ ఆర్థికమంత్రి రిషీ సునక్ సూచనప్రాయంగా తెలిపారు. ట్రస్‌తో హోరాహోరీ పోరాడి ఓడినందుకు గర్వంగానే ఉందన్నారు. మిగతా కొత్త మంత్రుల్లో జాన్సన్ మంత్రివర్గంలో వాణిజ్యమంత్రిగా సేవలందించిన క్వాసీ క్వార్టెంగ్ ఆర్థిక మంత్రిగాను, విద్యాశాఖమంత్రిగా విధులు నిర్వర్తించిన జేమ్స్ క్లెవర్లీ ట్రస్ కేబినెట్‌లో విదేశాంగ మంత్రిగా పదోన్నతి పొందనున్నారు.

## ఒక్కరోజులో కరోనా కేసులు 4416 మృతులు 22

## దేశంలో మొత్తం కరోనా బాధితులు 4,44,64,284

**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి హైదరాబాద్,సెప్టెంబరు6:** భారత్‌లో కరోనా వైరస్ వ్యాప్తి కొనసాగుతోంది.గడిచిన 24 గంటల్లో దేశవ్యాప్తంగా 4416 కేసులు నమోదయ్యాయి.22మంది మరణించారు.ఇప్పటివరకు దేశంలో కరోనా బారిన పడిన మొత్తం బాధితుల సంఖ్య 4,44,64,284కి చేరిందని కేంద్ర ఆరోగ్య,కుటుంబ సంక్షేమ శాఖ వెల్లడించింది.మొత్తం బాధితుల్లో ఇప్పటి వరకు 4,38,86,496మంది కోలుకోగా 49,758మంది దేశంలోని వివిధ ఆసుపత్రుల్లో చికిత్స పొందుతున్నారు.ఇప్పటి వరకు దేశంలో కరోనా కారణంగా మృతి చెందినవారి సంఖ్య 5,28,030కు చేరినట్లు కేంద్ర ప్రభుత్వం ప్రకటించింది.ప్రస్తుతం దేశంలో కరోనా వైరస్ బారినపడి కోలుకుంటున్న వారి(రికవరీ రేటు) 98.70 శాతంగా ఉంది.దేశంలో కరోనా కారణంగా మరణాల రేటు 1.19శాతంగా ఉంది.మహారాష్ట్రలో కరోనా పాజిటీవ్ కేసుల సంఖ్య 81,05,403కి చేరగా,79,48,974మంది వరకు కోలుకున్నారు.1,48,267మంది ప్రాణాలు కోల్పోయారు.కేరళలో కరోనా పాజిటీవ్ కేసుల సంఖ్య 67,62,566కి చేరింది.అందులో 66,81,623మంది కోలుకున్నారు.70,859మంది మరణించారు. కర్ణాటకలో కరోనా పాజిటీవ్ కేసుల సంఖ్య 40,55,230కి చేరింది.అందులో 40,10,109మంది కోలుకున్నారు.40,249మంది మరణించారు.తమిళనాడులో కరోనా బాధితుల సంఖ్య35,71,030కి చేరింది.అందులో 35,28,004మంది కోలుకున్నారు.38,036మంది మరణించారు.

## గుండెపోటుతో బిజెపి ఎమ్మెల్యే మృతి



**లక్నో, సెప్టెంబరు 6:** ఉత్తరప్రదేశ్ బిజెపి ఎమ్మెల్యే అరవింద్ గిరి హఠాన్మరణం చెందారు. మంగళవారం ఉదయం గుండెపోటుతో తుదిశ్వాస విడిచారు. ఆయన లఃంపూర్ ఖేరి జిల్లాల గోలా గోకరన్ నాథ్ నియోజకవర్గం నుంచి ఐదు సార్లు ఎమ్మెల్యేగా గెలు పొందారు. సం బంధిత వర్గాలు చెప్పిన వివరాల ప్రకారం చికిత్స కోసం లక్నో తీసుకెళ్లే క్రమంలో సీతాపుర్ సమీపంలో అరవింద్ గిరి మృతి దురదృష్టకరం అని విచారం వ్యక్తం చేశారు. కుటుంబసభ్యులకు భగవంతుడు మనోధైర్యం చేకూర్చాలని ప్రార్థించారు.



## చైనాలో భారీ భూకంపం

**చైనా, సెప్టెంబరు 6:** భారీ భూపంకం చైనాను అతలాకుతలం చేసింది. పదుల సంఖ్యలో ప్రజలు మృతి చెందారు. అటు అఫ్ఘాన్‌లో, ఇటు పాకిస్థాన్‌లోని పలు ప్రకంపనలు వచ్చినట్లు సమాచారం. ఒకేసారి మూడు చోట్ల భారీ భూప్రకంపనలు ప్రజలకు వెన్నులో వణుకు పుట్టించాయి. భూకంప ధాటికి చైనాలోని సిచువాన్ రాష్ట్రం విలవిలలాడింది. ఈ భూకంపం కారణంగా 50 మందికిపైగా మృతి చెందినట్లు చైనా అధికార పత్రిక తెలిపింది. మృతుల సంఖ్య మరింతగా పెరిగే అవకాశం ఉన్నట్లు సమాచారం. భూకంపం సంభవించిన ప్రాంతానికి సుమారు 226 కిలోమీటర్ల దూరంలో ఉన్న సిచువాన్ ప్రావిన్సు రాజధాని చెంగ్డులోనూ భూమి కంపించింది. దీని తీవ్రత 6.8గా నమోదు అయినట్లు అధికారులు వెల్లడించారు. 16 కిలోమీర్ల లోతులో భూకంప కేంద్రాన్ని గుర్తించినట్లు చైనా భూకంప నెట్ వర్క్ కేంద్రం తెలిపింది. భూకంప ఫోటోలు, విడియోలు నెట్టింట్లో వైరల్‌గా మారాయి. టిబెట్‌ను ఆనుకుని ఉన్న ఈ ప్రాంతంలో తరచూ ఇలాంటి భూకంపాలు సంభవిస్తాయని అక్కడి ప్రజలు తెలిపారు. ఇక్కడే యురేసిన్, ఇండియన్ టెక్టానిక్ పలకలు కలుసుకుంటాయి. అప్పుడప్పుడు చాలా బలంగా ఢీకొంటాయి. అందుకే ఈ ప్రాంతంలో ఎక్కువగా భూకంపాలు సంభవిస్తాయి. ఇదే ప్రావిన్సులో 2008లో కూడా 8.2 తీవ్రతతో భారీ భూపంకం వచ్చింది.

## అత్తమామలపై పోలీస్ కోడలు దాడి



### మామపై ఆగ్రహాంతో పిడిగుద్దులు

### కేసునమోదుచేసిన పోలీసులు

**న్యూఢిల్లీ, సెప్టెంబరు 6:** కుటుంబకలహాలపరంగా అత్తకోడళ్లు, అత్తమామలతో వేగలేక కోడలు పోలీసు కేసులువరకూ వెళ్లడం సహజమైనపరిణామమే. కౌన్సెలింగ్‌చేసి సర్దుకుపోవాలని అర్థంచేసుకుని జీవించాలని చెపుతారు. ఢిల్లీలో ఇందుకు విరుద్ధమైన సంఘటన నమోదయింది. సబ్ ఇన్‌స్పెక్టర్‌గా పనిచేస్తున్న ఒక యువతి తన అత్తమామలకు చుక్కలుచూపించింది. తన సొంత అత్తమామలను దూషించడమేకాకుండా ఏకంగా వాళ లెంపలు వాయించింది. తన మామపై ఆగ్రహంతో ఊగిపోయింది. పెద్దవాడనికూడా చూడకుండా మావయ్యపై పిడిగుద్దులు కురిపించింది. ఢిల్లీలోని లక్ష్మీనగర్‌లోని వారి ఇంటికి ఆదివారం తన తల్లితోకలిసి వెళింది. వాగ్వాదానికి దిగి తర్వాత కోడలు మావయ్యపై దాడిచేసింది. పదేపదే కొట్టింది. తన అత్తమామలను దూషించింది. దాడిచేసేముందు పోలీసు కోడలు ఆమెతల్లి ఆయనతో తీవ్రంగా ఘర్షణ పడ్డారు. వెంటనే ఇద్దరూ కలిసి ఒకరితర్వాత ఒకరు ఆతనిని కొట్టారు. దాడిలో ఆమె తల్లికూడా ఆమెకు సాయం చేసింది. ఇదంతా మరొక పోలీస్ అధికారి సమక్షంలోనే జరిగింది. ఆయన వారించినా పట్టించుకోకుండా దాడికి పాల్పడ్డారు. డిఫెన్స్‌కాలనీలో ఎస్ఐగా చేస్తున్న ఈ యువతిక అత్తమామలతో గొడవులున్నాయి. కోర్టువరకూ కూడా వెళ్లింది. ఇంతలోనే ఇంట్లో తన మావయ్యపై విరుచుకుపడ్డారు. దాడికి గురైన అత్తమామలు పోలీస్ ఉన్నతాధికారులకు ఫిర్యాదులుచేసారు. తన కోడలు పోలీస్ అధికారంతో తమపై జులుంచేస్తోందని, రెండేళ్లుగా తమ కుటుంబాన్ని వేధిస్తోందని వెల్లడించారు. మరోవైపు ఎస్ఐ అత్తమామలను కొడుతున్న విడియోసోషల్‌మీడియాకెక్కింది. దీనితో ఆమెపై 323, 427 ఐపిసి సెక్షన్లకింద కేసునమోదుచేసారు. విచారణచేస్తున్నట్లు కూడా ఢిల్లీపోలీసులు తెలిపారు.

## ఇండోపసిఫిక్ దేశాల్లో రక్షణ భాగస్వామ్యం మరింత పటిష్టం

## మంగోలియా పర్యటనలో రక్షణ మంత్రి రాజ్‌నాథ్

**ఉలాన్‌బతార్, సెప్టెంబరు 6:** భారత్, మంగోలియా దేశాల మధ్య భాగస్వామ్యం మరింత దృఢపడేందుకు ఆ దేశ అగ్రనాయకత్వాన్ని కలిసి చర్చలు జరిపేందుకు రక్షణ మంత్రి రాజ్‌నాథ్‌సింగ్ మంగళవారం ఆ దేశానికి చేరుకున్నారు. అలజడులు ఉన్న ప్రాంతాలలో భౌగోళిక రాజకీయాలకు సంబంధించి ఇరు దేశాల రక్షణను మరింత విస్తరించే ఉద్దేశంతో రక్షణ మంత్రి రాజ్‌నాథ్ అయిదు రోజుల పర్యటనలో భాగంగా మంగోలియా, జపాన్ దేశాలలో పర్యటిస్తారు. మంగోలియాలో సెప్టెంబరు 7 వరకు ఆయన పర్యటన ఉంటుందన్నారు. తూర్పు ఆసియా దేశాన్ని పర్యటిస్తున్న భారత మొదటి రక్షణ మంత్రి రాజ్‌నాథ్. మంగోలియాలోని ఉలాన్‌బతార్‌లో దేశాధ్యక్షుడు హెచ్.ఇ.యు ఖురేల్‌సుఖ్‌ను కలవడం సంతోషయదాయకమని రాజ్‌నాథ్ సింగ్ ప్రశంసించారు. 2018లో ఖురేల్‌సుఖ్‌ను కలిసానని అప్పుడు ఆయన మంగోలియా ప్రధానిగా ఉన్నారని రాజ్‌నాథ్ పేర్కొన్నారు. మంగోలియాతో భాగస్వామ్య చర్చలు పూర్తిస్థాయిలో జరిగినట్లు రాజ్‌నాథ్ ట్విటర్‌లో చెప్పారు. మంగోలియా పార్లమెంట్ స్పీకర్ ఝున్‌దన్‌షతార్‌ను కలవడం ఆనందంగా ఉందన్నారు. బుద్ధిజాన్ని ప్రోత్సహిస్తున్న తీరు ప్రశంసనీయమంటూ రాజ్‌నాథ్ మరో ట్వీట్‌లో అన్నారు. భారత్, మంగోలియా రక్షణ సహకారానికి సంబంధించి షైకన్‌బాయార్ గర్షడ్‌తో



త్వరలో పూర్తిస్థాయిలో దౌత్యపరమైన చర్చలు జరుపుతామన్నారు. రక్షణమంత్రి హోదాలో మొదటిసారి మంగోలియాకు చేరుకున్న రాజ్‌నాథ్ సింగ్‌కు ఆ దేశం ఘనంగా స్వాగతించిందన్నారు. మంగోలియా ఉలాన్‌బతార్‌లోని భారత రాయబార కార్యాలయంలో షైకన్‌బాయర్‌తో సమావేశమైనట్లు వెల్లడించారు. రాజ్‌నాథ్ మంగోలియా నుండి రెండు రోజుల పర్యటనకు జపాన్ వెళ్లనున్నారు. దౌత్యపరమైన చర్చలకు ఆ దేశంలో సెప్టెంబరు 8 నుండి 9 తేదీలలో ఆ దేశ నాయకులతో సమావేశమవుతారన్నారు. ఇండియా, జపాన్ సమ్మిత్‌లో పాల్గొనేందుకు జపాన్ ప్రధాన మంత్రి ఫుమియో కిషిడా అయిదు నెలల క్రితం భారత్‌కు వచ్చారు. ఈ పర్యటనలతో భారత్ మంగోలియా దేశాల రక్షణ ఒప్పందాలకు సంబంధించి మరింత ముందుకు సాగేందుకు దోహదపడతాన్నారు. రెండు ప్రజాస్వామ్య దేశాలు శాంతి, సామరస్యాన్ని పెంపొందించాలనే ఉద్దేశంతో ఉన్నట్లు రక్షమంత్రి స్పష్టం చేశారు. రక్షణకు సంబంధించి మంగోలియా, భారత్ దేశాల భాగస్వామ్యం కీలక పాత్ర పోషించనుందన్నారు. సైనిక సామర్థ్యం పెంచుకునేందుకు సైనిక శిక్షణ కార్యక్రమాలను ఇరుదేశాలు కలిసి నిర్వహించాలను కుంటున్నట్లు చెప్పారు. ఈ సందర్భంగా దౌత్యపరమైన సంబంధాలను మరింత విస్తరించుకునేందుకు ముందడుగు వేస్తున్నట్లు చెప్పారు.

## మానవాళిని భయపెడుతున్న మహమ్మారి కరోనా

### ప్రపంచంలో 61.09 కోట్లకు చేరిన వైరస్ రోగులు

### 65.05 లక్షలకు చేరుకున్న మృతులు

**జెనీవా, సెప్టెంబరు 6:** ప్రపంచదేశాల్లో కరోనా కేసులు వెల్లువెత్తుతున్నాయి. ప్రతి పదిలక్షల జనాభాలో 78.374 మందికి వైరస్ సోకుతుంటే వారిలో 835 మంది చనిపోతున్నారు. ప్రపంచంలో మంగళవారం నాటికి 61.09 కోట్లమందికిపైగా కరోనాబాధితులుంటే వారిలో 65.05 లక్షలమంది చనిపోయారు. మరో 42,090 మంది పరిస్థితి ఆందోళనగా ఉంది. రికవరీలు 58.84కోట్లకుపైగా నమోదుకాగా మరో 1.59 కోట్లమంది ఇప్పటికీ వైరస్‌తో సతమతం అవుతున్నారు. యూరోప్ దేశాల్లో మొత్తం 22.24 కోట్లకుపైగా కరోనా బాధితులుంటే వారిలో 19.05 లక్షలమంది చనిపోయారు. మరో 9080 మందిపరిస్థితి ఆందోళనగా ఉంది. రికవరీలు 21.64 కోట్లకుపైగా నమోదుకాగా మరో 40.61 లక్షలమంది ఇప్పటికీ వైరస్‌తో పోరాటంచేస్తున్నారు. ఉత్తర అమెరికా దేశాల్లో మొత్తం 11.47 కోట్లకుపైగా కరోనాకేసులుంటే వారిలో 15.26 లక్షలమంది చనిపోయారు. 9012 మందిపరిస్థితి ఆందోళనగా ఉంది. రికవరీలు 10.86 కోట్లకుపైగా నమోదుకాగా మరో 45.19 లక్షలమంది ఇప్పటికీ మృత్యువుతో పోరాడుతున్నారు. ఆసియా దేశాల్లో మొత్తం కరోనా బాధితులు 18.52 కోట్లకుపైగా నమోదుకాగా 14.70 లక్షలమంది చనిపోయారు. మరో 12,425 మందిపరిస్థితి విషమించింది. రికవరీలు 17.75 కోట్లకుపైగా నమోదుకాగా మరో 61.63 లక్షలమంది ఇప్పటికీ మృత్యువుతోపోరాటంచేస్తున్నారు. దక్షిణ అమెరికా దేశాల్లో 6.37 కోట్లకుపైగా కరోనా బాధితులుంటే వారిలో 13.26 లక్షలమంది చనిపోయారు. మరో 10,414మందిపరిస్థితి ఆందోళనగా ఉంది.

## ఆర్మీ రిక్రూట్‌మెంట్ ర్యాలీ అభ్యర్థుల్లో ఘర్షణలు

## కర్రలు, రాళ్లతో ఒకరిపై ఒకరు దాడులు



**భోపాల్, సెప్టెంబరు 6:** మధ్యప్రదేశ్‌లోని మోరెనా జిల్లాలోని స్టేడియం రణరంగంగా మారిపోయింది ఆర్మీ ఎంపికకోసం వచ్చిన అభ్యర్థులు కర్రలు, రాడ్లు, ఇతర ఆయుధాలు చేతపట్టి రెండుగ్రూపులుగా విడిపోయి ఒకరిపై ఒకరు దాడులుచేసుకున్నారు. దేశ సాయుధదళాల్లోకి ఎంపికకోసం ఆర్మీ అధికారులు నిర్వహించ తలపెట్టిన ర్యాలీ మొత్తం ఇపుడు రెండుగ్రూపుల యుద్ధంగా మారిపోయింది. ఒక గ్రూపులోని యువకులు మరోగ్రూపు యువకులను వెంటాడుతున్నట్లు విడియోలు బైటకు వచ్చాయి. రాళ్లు రువ్వారు. పొడవాటి కర్రలు చేతబట్టి ఒకరినొకరు వెంటాడుకోవడం కనిపించింది. ఒకరిపై ఒకరు కర్రలతో దాడులకు ప్రయత్నించారు. శిథిలావస్థకు చేరిన ఈస్టేడియంలో ఒకప్రాంతంనుంచి తుపాకుల మోత కూడా వినిపించిందని ప్రత్యక్షసాక్షులు తెలిపారు. స్థానిక పోలీసులు ఇందుకు సంబంధించి కేసులునమోదుచేసారు. కనీసం నలుగురు ఆర్మీ అభ్యర్థులకు తీవ్ర గాయాలయ్యాయి. పరుగుపోటీపై నెలకొన్న వివాదంవల్లనే భీమ్‌రావ్ అంబేద్కర్‌స్టేడియంలో ఈ వివాదం చోటుచేసుకుంది. నలుగురు యువకులను ఈకేసులో ఇప్పటివరకూ అరెస్టుచేసారు.

అభ్యర్థులు అగ్నిపథ్ మిలిటరీ నియామకాల స్కీంకోసం సిద్ధం అవుతున్నారు. జూన్‌నెలలోనే ఈ నియామకాల ర్యాలీ ప్రారంభించారు.ఈ స్కీం కిందనే 17 నుంచి 21 ఏళ్లలోపువారిని నియమించుకుంటారు.

నాలుగేళ్ల కాలానికి ముందు నియమించిన వీరిని అవసరమైన మేరకు వీరిలో 25శాతం మందిని మిలిటరీలోని వివిధ విభాగాలకు తీసుకుంటారు. కాగా భోపాల్‌లోజరిగిన ఈ భారీ ర్యాలీకి పెద్ద ఎత్తున అభ్యర్థులు హాజరు అయ్యారు.



# ఉత్తమ ఉపాధ్యాయ అవార్డు గ్రహీతలకు వీసి సన్మానం

**ఆచార్య నాగార్జున విశ్వవిద్యాలయం, సెప్టెంబరు6, ప్రభాతవార్త:** యూనివర్సిటీ నుంచి ఉత్తమ ఉపాధ్యాయ అవార్డులు పొందిన ఐదుగురు అధ్యాపకులకు మంగళవారం వీసి ప్రొఫెసర్ పి.రాజశేఖర్ సన్మానించారు. సోమవారం రాష్ట్ర ముఖ్యమంత్రి నుంచి అవార్డు అందుకున్న ఆచార్య ఎల్.ఉదయకుమార్, డాక్టర్ వి.తులసీదాస్, డాక్టర్ ఎ.అమృతవల్లి, డాక్టర్ సంధ్యాకోల్. డాక్టర్ పి.వి.కృష్ణలు వీసిని మర్యాదపూర్వకంగా కలిశారు. అనంతరం యూనివర్సిటీ టీచర్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో ఉత్తమ అధ్యాపకులకు సన్మానం చేశారు. ఈ కార్యక్రమంలో ముఖ్యఅతిథిగా పాల్గొన్న వీసి మాట్లాడుతూ పాఠశాల స్థాయిలో టీచర్, స్టూడెంట్ రోల్ యూనివర్సిటీతో పోల్చితే చాలా డిఫరెంట్‌గా ఉంటుందన్నారు. యూనివర్సిటీ స్థాయిలో మాత్రం ఇన్నోవేటివ్ రీసెర్చ్‌కి అవకాశం ఉంటుందని, ఒక్కోసారి స్పెషలైజేషన్ ప్రకారం ఫలితాలు సాధించాలన్నారు. అలాగే కొన్ని సందర్భాల్లో స్ఫూర్తిదాయకంగా ఉంటాయన్నారు. టీచర్, స్టూడెంట్ సంబంధాలు వెస్టర్న్ కంట్రీస్‌తో పోలిస్తే మన దేశంలో చాలా స్వతంత్రంగా ఉంటాయని, క్లోస్ అసోసియేషన్ ఉండదని, మన దేశంలో తరతరాలుగా టీచర్‌లను రోల్‌మోడల్‌గా బావిస్తారని గుర్తుచేశారు. డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్, మాజీ రాష్ట్రపతి ఏపిజె అబ్దుల్ కలాం లాంటి వారు సమాజంలో ఉన్న సమస్యలను అర్థం చేసుకుని వారి టాలెంట్‌తో సమాజానికి ఉపయోగపడ్డారని అన్నారు. వర్సిటీ నుంచి ఐదుగురు రాష్ట్రస్థాయి అవార్డులు అందుకోవడం చాలా ఆనందంగా ఉందన్నారు. మన అధ్యాపకులు మంచి ప్రతిభావంతులను కొనియాడారు. వర్సిటీ అబివృద్ధిలో వారు చేస్తున్న కృషి అభినందనీయమన్నారు. ఇన్నోవేటివ్ పరిశోధనలు చేసి పేటెంట్ హక్కులు పొందుతున్నారని భవిష్యత్‌లో మరిన్ని అవార్డులు సాధించాలని ఆకాంక్షించారు. ఈ సందర్భంలో రెక్టార్ ఆచార్య వరప్రసాదమూర్తి, రిజిస్ట్రార్ డాక్టర బండి కరుణ, ప్రిన్సిపాల్స్ గంగాధర్, ప్రమీళారాణి, శ్రీనివాసరెడ్డి, సిద్దయ్య, ఓఎస్‌డి సునీత, సిడిఇ డైరెక్టర్ డాక్టర్ నాగరాజు, నూటా అధ్యక్షుడు సింహాచలం, ఉపాధ్యక్షుడు బ్రహ్మాజీరావు, కార్యదర్శి స్వామి, కోశాధికారి త్రిమూర్తిరావు, అధ్యాపకులు పాల్గొన్నారు. అనంతరం ఆచార్య ఎల్.ఉదయకుమార్, డాక్టర్ వి. తులసీదాస్, డాక్టర్ ఎ.అమృతవల్లి, డాక్టర్ సంధ్యాకోల్‌లను వీసి సన్మానించారు.

## సిఎంకు వినాయక దారు శిల్పం బహూకరణ



**శ్రీకాళహస్తి, సెప్టెంబర్ 6 ప్రభాతవార్త:** రాష్ట్ర ముఖ్యమంత్రి జగన్మోహన్‌రెడ్డి నెల్లూరుజిల్లా పర్యటన ముగించుకొని తిరుగుపయనంలో రేణిగుంట విమానాశ్రయంలో శ్రీకాళహస్తీశ్వరాలయ ధర్మకర్తల మండలి చైర్మెన్ అంజూరు తారక శ్రీనివాసులు ఇక్కడ ప్రసిద్ధమైన వినాయక దారుశిల్పాన్ని బహూకరించారు. మంగళవారం నెల్లూరుజిల్లాలోని ఆత్మకూరు నియోజకవర్గంలోని మేకపాటి గౌతం రెడ్డి సంగం బ్యారేజ్‌ను ప్రారంభించటానికి వచ్చి తిరుగుపయనంలో రేణిగుంట విమానాశ్రయంకు వచ్చారు. ఈ సందర్భంగా ధర్మకర్తల మండలి చైర్మెన్ అంజూరు తారక శ్రీనివాసులు కలసినారు. ఆయన గురించి విద్యుత్ శాఖ మంత్రి పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి, స్థానిక శాసనసభ్యుడు బియ్యపు మధుసూధనరెడ్డి ముఖ్యమంత్రికి బోర్డు చైర్మెన్ గురించి పరిచయం చేసారు. ఈ సందర్భంగా బోర్డు ఏర్పాటుకు సంబంధించి ఎంఎల్‌ఏ మధుసూధనరెడ్డి సిఎంకు వివరిస్తూ మనంనియమించిన బోర్డు సమర్థవంతంగా పని చేస్తుందని వివరించారు. ఈ సందర్భంగా సిఎం శ్రీనివాసులును పార్టీ ఎలా ఉందని ప్రశ్నించారు. పార్టీ కార్యక్రమాలు, ప్రభుత్వం చేపట్టిన సంక్షేమ పథకాలు సజావుగా విజయవంతంగా జరగాలని కోరుకున్నట్లు వివరించారు. దారుశిల్పంతో పాటు స్వామి అమ్మవార్ల చిత్రపటాలు తీర్థ ప్రసాదాలను అందించారు.

## గజవాహనంపై అలరించిన వరసిద్ధుడు

**కాణిపాకం, సెప్టెంబర్ 6 ప్రభాతవార్త:** కాణిపాకం దేవస్థానంలో జరుగుతున్న స్వామివారి బ్రహ్మోత్సవాలలో భాగంగా మంగళవారం రాత్రి సిద్ది, బుద్ది సమేత గణనాధుడు గజవాహనం(ఏనుగు)పై అధిరోహించి కాణిపాకం గ్రామ పురవీధుల్లో ఊరేగుతూ భక్తులకు దర్శనమిచ్చారు. ఆలయంలో ఈనెల 1 నుండి జరుగుతున్న స్వామివారి బ్రహ్మోత్సవాల నవరాత్రి ఉత్సవాల్లో భాగంగా మంగళవారం గజవాహనసేవను అత్యంత వైభవోపేతంగా నిర్వహించారు. ఈకార్యక్రమానికి కాణిపాకం వన్నియర్ వంశస్థులు ఉభయదారులుగా వ్యవహరించారు. ఈమేరకు ఉభయదారులు ఉదయం వరుస ఉభయం తీసుకురాగా ఆలయ అర్చకస్వాములు స్వామివారి మూలవిరాట్‌కు ప్రత్యేకంగా పంచామృతాభిషేకాలను నిర్వహించారు. అనంతరం శోభాయమానంగా అలంకరించి ప్రత్యేకపూజలతో ధూపదీపనైవేద్యాలను సమర్పించి భక్తులకు దర్శనం కల్పించారు. తిరిగి రాత్రి అలంకార మండపంలో వేదపండితుల మంత్రోచ్చారణ నడుమ అర్చస్వాముల పూజలందుకున్న సిద్ధి, బుద్ధి సమేత గణనాథుడు రంగు రంగుల విద్యుద్దీపాలు, వివిధ రకాల పుష్పాలతో దేదీప్యమానంగా అలంకరించిన గజవాహనంపై అధిరోహించి మంగళవాయిద్యాలు, వివిధ రకాల సాంస్కృతిక కార్యక్రమాల ప్రదర్శనల నడుమ కాణిపాకం గ్రామ పురవీధుల్లో ఊరేగుతూ భక్తులకు అభయహస్తం అందించారు. ఈకార్యక్రమంలో ఆలయ చైర్మన్ ఎ.మోహన్‌రెడ్డి, ఈఓ ఎంవి.సురేష్‌బాబు, ఈఈ వెంకట నారాయణ, ఆలయ అధికారులు, ఉత్సవ ఉభయదారులు, వివిధ ప్రాంతాల నుండి వచ్చిన భక్తులు పాల్గొన్నారు.

## అక్రమంగా తరలిస్తున్న ఎర్రచందనం దుంగలు పట్టివేత

**టెక్కలి (శ్రీకాకుళం జిల్లా), సెప్టెంబర్ 6 ప్రభాతవార్త:** ఒరిస్సా ప్రాంతం నుంచి అక్రమంగా విశాఖకు తరలిస్తున్న ఎర్రచందనం దుంగల్ని టెక్కలి పోలీసులు పట్టుకున్నారు. మంగళవారం ఉదయం ఒరిస్సా ప్రాంతానికి చెందిన కొంత మంది పోలీస్ ఉన్నతాధికారులకు ఎపి 26యు 7754 నెంబరు గల ఐచర్ వ్యాన్‌లో తౌడు బస్తాల కింద అక్రమంగా ఎర్రచందనం తరలిస్తున్నట్లు సమాచారం అందినట్లు తెలిసింది. దీంతో పాతపట్నం పోలీసులు వ్యాన్‌ను వెంబడించినా చిక్కకపోవడంతో టెక్కలి పోలీసులకు సమాచారం అందించినట్లు సమాచారం. దీంతో టెక్కలి సిఐ సూర్య చంద్రమౌళి, ఎస్సై



సిహెచ్.హరికృష్ణ సిబ్బందితో కాపు కాసి జాతీయ రహదారి ఎన్ఆర్ఎల్ బంకు దగ్గర వ్యాన్‌ను వాహన యజమాని కొండూరు విజయ్ (తిరుపతి) డ్రైవర్ పోలి రామ్మోహన్, నెల్లూరు జిల్లా వెంకటగిరి వాసులను అదుపులోకి తీసుకుని విచారిస్తున్నారు.

# కాంగ్రెస్ పార్టీని ముక్కచెక్కలు చేశాక భారత్ జోడో అంటూ కాలి నడకా?

**విశాఖపట్నం, సెప్టెంబర్ 6, ప్రభాతవార్త** కాంగ్రెస్‌ను ముక్కలు చెక్కలు చేసి దేశాన్ని కలుపుతామంటూ భారత్ జోడో పేరుతో బయలుదేరుతున్న రాహుల్ గాంధీ పాదముద్రలు కేవలం 12 రాష్ట్రాలు, రెండు కేంద్ర పాలిత ప్రాంతాలను మాత్రమే తాకుతాయని రాజ్యసభ సభ్యులు, వైకాపా జాతీయ ప్రధాన కార్యదర్శి వి.విజయసాయిరెడ్డి పేర్కొన్నారు. మంగళవారం ట్విట్టర్ వేదికగా ఆయన పలు అంశాలను ప్రస్తావించారు. కన్యాకుమారి నుంచి కశ్మీర్ వరకు కాంగ్రెస్ నాయకుడు రాహుల్ గాంధీ కాలినడక భారత్ జోడో పేరిట బుధవారం నుంచి మొదలవుతోందన్నారు. మొత్తం 28 రాష్ట్రాలు, 8 కేంద్ర పాలిత ప్రాంతాలు ఉంటే ఈ కాంగ్రెస్ మాజీ అధ్యక్షుడు కనీసం సగం ప్రాంతాల జోలిక పోకుండా దేశ చిత్రపట ంలో నిట్టనిలువుగా నడిచిపోవడం ఎవరిని ఉద్ధరించడానికో ? ఆయన ప్రశ్నించారు. ఈ ప్రశ్న సగటు కాంగ్రెస్ కార్యకర్తను పీడిస్తోందన్నారు. పూర్వపు కాంగ్రెస్ కంచుకోటలు ఉభయ తెలుగు రాష్ట్రాల సరిహద్దుల్లోని రెండు పట్టణాలు ఆలూరు, వికారాబాద్ మీదుగానే రాహుల్ నేతృత్వంలోని పాదయాత్రికుల బృందం నడుచుకుంటూ పోతుందన్నారు. రాహుల్‌గాంధీ కిందటిపార్లమెంట్ ఎన్నికల్లో గెలిచిన వాయినాడ్ ఉన్న కేరళలో, వచ్చే ఏడాది అసెంబ్లీ ఎన్నికలు జరిగే కర్నాటకలో ఎక్కువ ప్రాంతాలు మీదుగా రాహుల్ గాంధీ జోడో యాత్ర శరవేగంతో సాగుతుందన్నారు. దక్షిణాదిలో తోకపార్టీగా ఉన్న తమిళనాడు, తెలంగాణాలో నామమాత్రపు పార్టీగా, అసలు కాలుమోపే చోటే లేని ఆంధ్రప్రదేశ్‌కు కాంగ్రెస్ నీళ్లు వదిలేకోబట్టే రాహుల్ యా త్ర రూట్ మ్యాప్ ఇలా ఉందని ఆయన విమర్శించారు. కాంగ్రెస్ కోటలు కూలే ్చసిన ఇతర పార్టీల నాయకులు, సివిల సొసైటీ నాయకులు



కాళ్లావేళ్లా పడుతూ రాహుల్ పాదయాత్ర మొదలెట్టడం పెద్ద విషాదమన్నారు. మిల్లే కదమ్, జుడే వతన్ (కలిసి నడుద్దాం, ఈనేలన కలుపుదాం) అనే ట్యాగ్ లైన్ భారతజోడో యాత్ర డొల్లతనాన్ని వెల్లడిస్తోందన్నారు. కాంగ్రెస్ నుంచి బయటకు పోయేలా చేసిన బలమైన ప్రాంతీయ నేతల నాయకత్వన జోరుగా నడుస్తున్న కాంగ్రెస్ పార్టీలతో మాట్లాడడం చేతకాదు రాహుల్‌కిని ఆయన ఆరోపించారు. విడిపోని భారత్ భూభాగాలను కలపడం ఆయనకెలా సాధ్యమని ఆయన ప్రశ్నించారు. ఇదంతా కాంగ్రెస్ పార్టీలోని ఆలోచనారాహిత్యానికి అద్దంపడుతోందని ఆయన వ్యాఖ్యానించారు. 2009 లోక్‌సభ ఎన్నికల్లో ఘనవిజయం సాధించాక తల్లి వంటి కాంగ్రెస్ పార్టీలో చిచ్చుపెట్టి తల్లికొడుకులు చిందరవందర చేశారని ఆయన ఆరోపించారు. ఉమ్మడి ఆంధ్రప్రదేశ్‌లో అంటించిన మంటలు కాంగ్రెస్ పతనానికి దారితీశాయన్నారు. రెండు తెలుగు రాష్ట్రాలలో కాంగ్రెస్ పార్టీ కలలో కూడా గెలవలేని పరిస్థితులను పార్టీ హైకమాండ్ పేరుతో సృష్టించిందన్నారు. విభజిత ఏపీలో కాంగ్రెస్ చచ్చిపోయిందని, తెలంగాణాలో కొన ఊపిరితో కాళ్లూ చేతులు కొట్టుకుంటోందన్నారు. కాంగ్రెస్ కనీసం వందసీట్లను పార్లమెంట్ ఎన్నికల్లో గెలిచే అవకాశాలు లేకుండా సోనియా, రాహుల్‌గాంధీ చేసుకున్నారని ఆయన దుయ్యబట్టారు. ఆంధ్రరాష్ట్రంలో పారిశ్రామిక రంగంలో నూతన శకం 1,26,622.23 కోట్ల విలువైన పెట్టుబడులకు రాష్ట్ర పెట్టుబడుల ప్రోత్సాహక మండల ఆమోదించిందన్నారు. గ్రీన్ ఎనర్జీ, ఫార్మా, ఎలక్ట్రిక్ వాహనాలు, ఫుడ్ ప్రాసెసింగ్ రంగాలకు చెందిన పలు పెట్టుబడుల ప్రతిపాదలనకు సీఎం జగన్ అధ్యక్షతన ఎస్ఐపీబీ ఆమోదం తెలిపిందని ఆయన తెలియజేశారు. దీనివల్ల రాష్ట్రంలో 36,380 మందికి ప్రత్యక్షంగా ఉపాధి లభిస్తుందన్నారు. సీఎం జగన్ నేతృత్వంలో రాష్ట్రంలో సంక్షేమం, అభివృద్ధి రంగాల్లో దూసుకుపోతోందని ఆయన చెప్పారు.

# శరవేగంగా దసరా ఉత్సవాల పనులు

## 20 నుండి రాష్ట్రవ్యాప్తంగా అన్ని దేవాలయాల్లో ఆన్‌లైన్ సేవలు

## 20 గంటల దర్శనభాగ్యం, వికలాంగులు, వృద్ధులకు

## 2 స్లాట్స్‌లో దర్శనాలు- మంత్రి కొట్టు సత్యనారాయణ



**ఇంద్రకీలాద్రి, సెప్టెంబర్ 6, ప్రభాతవార్త:** అమ్మలగన్న అమ్మ బెజవాడ దుర్గమ్మ ఆలయంలో ఈ ఏడాది జరగబోయే దసరా ఉత్సవాలకు సంబంధించి కీలక సమావేశం మంగళవారం విజయవాడ జమ్మిచెట్టు సెంటర్లోని దేవదాయ ధర్మాదాయ శాఖ క్యాంప్ కార్యాలయంలో జరిగింది. ఈ సమావేశంలోపాల్గొన్న డిప్యూటి సిఎం, రాష్ట్ర దేవదాయ శాఖ మంత్రి కొట్టు సత్యనారాయణ అనంతరం జరిగిన మీడియా సమావేశంలో మాట్లాడుతూదుర్గమ్మ ఆలయంలో ఈ నెలలో జరగబోయే దసరా ఉత్సవ ఏర్పాట్లు శరవేగంగా జరుగుతున ్నట్లు వెల్లడించారు. రద్దీని తగ్గించడానికి విఐపిలకు 5, వికలాంగులు, వృద్ధులకు 2 స్లాట్లు కేటాయించామన్నారు. సామాన్య భక్తులు దుర్గమ్మను 20 గంటలపాటు దర్శనం చేసుకునే ఏర్పాట్లు చేస్తున్నామన్నారు. ఉదయం 3 నుండి రాత్రి 12 వరకు సామాన్య భక్తులకు పెద్దపీట వేస్తూ దర్శనం చేసుకునేలా ఏర్పాటు చేశామన్నారు. ముఖ్యమంత్రి, గవర్నర్, ఛీఫ్ జస్టిస్‌లకు మాత్రమే అంతరాలయ దర్శనం వుంటుందన్నారు. సామాన్య భక్తులకు ఇబ్బంది కలగకుండా విఐపిలకు, వికలాంగులకు, వృద్ధులకు టైంస్లాట్ల ద్వారా దర్శనం చేసుకోడానికి వీలుగా కొత్తసాఫ్ట్‌వేర్ రూపొందించామన్నారు. విఐపిలకు ఉదయం 3 నుండి 5 వరకు, 6 నుండి 8 వరకు, 10 నుండి 12 వరకు, మధ్యాహ్నం 2 నుండి 4 వరకు, రాత్రి 8 నుండి 10 వరకు 5 సాట్లు కేటాయించామన్నారు. ఈ రెండు గంటల స్లాట్‌లలో 2 వేల చొప్పున విఐపి టికెట్లు రు.500లకు జారి చేస్తామనారు. ఈ టికెట్లను 600 విఐపిలకు, మిగిలిన 1400 సాధారణ భక్తులకు ఆన్‌లైన్‌లో అందుబాటులో వుంచుతామన్నారు. దివ్యాంగులు, వృద్ధుల కోసం ఉదయం 9 నుండి రాత్రి 10 గంటల వరకు ఒకస్లాట్, సాయంత్రం 5 నుండి 6 వరకు ఒకస్లాట్‌ను ఏర్పాటు చేశామన్నారు. ఎమ్మెల్యే, ఎమ్మెల్సీ, ఎంపి, చైర్మన్లు సిఫారసు లేఖ ఇస్తే వాటి ద్వారా రు.500 టికెట్లు దర్శనం వుంటుందని, ఒక సిఫారసు లేఖ ద్వారా 6 గురికి మాత్రమే అవకాశముంటుందన్నారు. ఈ దసరా ఉత్సవాల్లో రోజుకు 70 వేల మంది చొప్పున భక్తులు వస్తారని అంచనాలు రూపొందించుకునా ్నమన్నారు. మూలా నక్షత్రం రోజున రెండు లక్షల మంది వస్తారన్నారు. మూల నక్షత్రం రోజున ఎటువంటి సిఫారసు లేఖలకు, టైంస్లాట్ లు పనిచేయవన్నారు. ఇఓ అనుమతితో నిర్ణీత సమయాల్లో వాలంటీర్లు సేవలందిస్తారని, వాలంటీర్లకు క్యూఆర్‌కోడ్‌తో ఒక సమయాన్ని కేటాయిస్తామన్నారు. అలాగే భవానీ మాలధారణ భక్తులకు టిటిడి కళ్యాణమండపంలో ప్రత్యేక ఏర్పాట్లు చేశామన్నారు. భక్తుల స్నానాలకోసం గతంలో 3వందలున్న షవర్లను 700గా పెంచామని, 300 పబ్లిక్ టాయిలెట్లు, 300 సిసి కేమెరాలు ఏర్పాటు చేస్తున్నామన్నారు. ప్రసాదం కౌంటర్లను రెట్టింపు చేశామన్నారు. ఇప్పటికే దసరా ఉత్సవ ఏర్పాట్లపై కలెక్టర్, సిపి, ఇఓ, ఇతర ఉన్నతాధికారులు ప్రాథమిక నివేదిక అందించారని, సామాన్య భక్తులకు ఒక గంటలోపే దర్శనం అయ్యేలా ఏర్పాట్లు చేశామన్నారు.

**- ఇకపై అన్ని దేవాలయాల్లో ఆన్‌లైన్ సేవలు** సెప్టెంబర్ 20 నుండి దూవదాచ. ధర్మాదాయ శాఖలో సేవలను పారదర్శకంగా అమలు చేయడడానికి వీలుగా కొత్తసాఫ్ట్‌వేర్ ను రూపొందించామని, దుర్గమ్మ దేవాలయం సహా రాష్ట్రంలోని 9 ప్రధాన దేవాలయాల్లో ఆన్‌లైన్ సేవలు అందుబాటులోకి తేనున్నామన్నారు.

**- నిత్యాన్నదానానికి విరాళం:** దుర్గమ్మ సన్నిథిలోని నిత్యాన్నదాన పథకానికి విజయవాడకు చెందిన ఎ.కస్తూరిబాయి పేరు మీద కుటుంబసభ్యులు రూ.1,01,116/-ల విరాళాన్ని ఆలయ అధికారులకు అందజేశారు. వారికి అమ్మవారి దర్శనం కల్పించి, దర్శనానంతరం అమ్మవారి ప్రసాదం, శేషవస్త్రం, మొమెంటోలను అందజేశారు. వేదపండితులు వేదాశీర్వచనం పలికారు.

**- దసరా ఏర్పాట్లు పరిశీలించిన కలెక్టర్, సిపి:** దుర్గమ్మ ఆలయంలో దసరా ఉత్సవాలకు సంబంధించిన ఏర్పాట్లను కలెక్టర్ ఢిల్లీరావు స్వయంగా పరిశీలించారు. మంగళవారం ఆయన నగర సిపి క్రాంతిరాణా టాటా, డిసిపి విశాల్ గున్ని, ఏడిసిపి టి సర్కార్, ఏసిపిలు డా. కె. హనుమంతరావు, రామచంద్రరావు, ఆలయ ఇంజనీర్లు కెవిఎస్ కోటేశ్వరరావు, లింగం రమాదేవిలతో కలిసి క్యూలైన్లు, మెట్లమార్గం, లిఫ్టులు, నడకమార్గం, పార్కింగ్ తదితర ఏర్పాట్లు పరిశీలించారు. ఈ సందర్భంగా కలెక్టర్ ఆలయ ఇఓ డి భ్రమరాంబకు, ఆలయ కార్యనిర్వహక ఇంజనీర్లకు పలు సూచనలను చేశారు.



# ఆ ముగ్గురూ బిజెపి చేతిలో కీలు బొమ్మలు

## - కాంగ్రెస్ ఎపి వర్కింగ్ ప్రెసిడెంట్ డా.తులసిరెడ్డి

## - రాహుల్ పాదయాత్రను విజయవంతం చేయండి

**అనంతపురం, సెప్టెంబర్ 6 ప్రభాతవార్త బ్యూరో** ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో సీఎం జగన్‌మోహన్‌రెడ్డి, ప్రతిపక్ష నేత చంద్రబాబునాయుడు, జనసేన అధినేత పవన్‌కళ్యాణ్‌లు బిజెపి చేతిలో కీలు బొమ్మలుగా మారారని వాళ్లకు, ఆ పార్టీ వారికి ఓట్లు వేసినా బిజపి వారికే ఓట్లు వేసినట్లు అవుతుందని ఆంధ్రప్రదేశ్ కాంగ్రెస్ కమిటీ వర్కింగ్ ప్రెసిడెంట్ డా.తులసిరెడ్డి ఆరోపించారు. ప్రస్తుత పరిస్థితుల్లో దేశం అన్ని రంగాల్లో అభివృద్ధి చెందేందుకు కాంగ్రెస్ పార్టీని మరింత బలోపేతం చేసుకోవాలని, ఆ సమయం ఆసన్నమైందని ప్రస్తుతం జరగబోయే రాహుల్ గాంధీ పాదయాత్రను విజయవంతం చేయాల్సిన అవసరం ఉందని ఆయన పిలుపునిచ్చారు. సోమవారం జిల్లా కాంగ్రెస్ అధ్యక్షులు ప్రతాప్‌రెడ్డి అధ్యక్షతన విలేకర్ల సమావేశంలో కాంగ్రెస్ నేత తులసి రెడ్డితోపాటు ఆంధ్రప్రదేశ్ కాంగ్రెస్ కమిటీ అధ్యక్షులు డా.శైలజానాథ్ తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా తులసిరెడ్డి మాట్లాడుతూ.. వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి, చంద్రబాబునాయుడు, పవన్‌కళ్యాణ్‌లు బిజెపి కొమ్ముకాస్తున్నారని, ఈ పరిస్థితుల్లో వారికి ఓట్లు వేయకుండా కాంగ్రెస్ పార్టీని బలపర్చాల్సిన అవసరం ఎంతైనా ఉందన్నారు. రాష్ట్ర విభజన తర్వాత 2014లో టిడిపి, 2019లో వైసీపీ అధికారంలోకి వచ్చిందన్నారు. ఈ రెండు పార్టీలు పరిపాలనలో ఉన్నప్పుడు విడిపోయిన ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం ఏ మాత్రం అభివృద్ధికి నోచుకోలేదనా ్నరు. విభజన హామీలు ఎక్కడికక్కడే గాలికి వదిలేశారన్నారు. విభజన హామీలు అమలు చేయకపోయినా కేంద్రంలో అధికారంలో ఉన్న బిజెపి ప్రభుత్వాన్ని గట్టిగా ప్రశ్నించలేని స్థితిలో సీఎం, మాజీ సీఎంలు ఉన్నారని ఆయన విమర్శించారు. కాంగ్రెస్ పార్టీ అధికారంలో ఉన్నప్పుడు రాష్ట్ర విభజన జరిగిందని, ఈ పరిస్థితుల్లో ఆంధ్రప్రదేశ్ రాష్ట్రానికి ప్రత్యేక హోదా, బుందేల్‌కండ్ ప్యాకేజీ అంటూ 25వరాలను కాంగ్రెస్ ప్రభుత్వం ఇచ్చిందన్నారు. ఈ 25 వరాలను అమలు చేసి ఉంటే సీమాంధ్ర ఎంతో అభివృద్ధి చెందేదన్నారు. అయితే బిజెపి దేశానికి శనిగా దాపురించిందని, బిజెపి పాలనలో అప్పులభారతం అయిందన్నారు. గత ప్రభుత్వాలు సంపాదించిన ఆస్తులను నలుగురు గుజరాతీయులకు కట్టబెడుతున్నారని ఆయన విమర్శించారు. గ్యాస్, డీజిల్, పెట్రోల్ ధరలు పెంచుకుంటూ పోతున్నారన్నారు. ఈ పరిస్థితుల్లో కేంద్రాన్ని గట్టిగా ప్రశ్నించలేకపోతున్నారని, వైసిపి, టిడిపిలను ఆయన ప్రశ్నించారు. ఈ సందర్భంగా బిజెపి అంటే నిర్వచనాన్ని తులసిరెడ్డి చెప్పారు. బి అంటే బాబు, జె అంటే జగన్‌మోహన్‌రెడ్డి పి అంటే పవన్‌కళ్యాణ్ అని ఆయన నిర్వహించారు. ఈ నేపథ్యంలో కాంగ్రెస్ ఫార్టీని బలోపేతం చేయడం ద్వారా ఆ పార్టీ దేశాన్ని రక్షిస్తుందని ఆయన వెల్లడించారు. రాహుల్ గాంధీ పర్యటనను విజయవంతం చేయాల్సిన అవసరం ఎంతైనా ఉందన్నారు. ఆంధ్రప్రదేశ్ కాంగ్రెస్ కమిటీ అధ్యక్షులు డా.సాకే శైలజానాథ్ మాట్లాడుతూ.. భారత్‌జూడో పాదయాత్రను ప్రణాళిక చేసేందుకు ఈ సమావేశం ఏర్పాటు చేశామని, అక్టోబర్‌లో ఆంధ్రప్రదేశ్‌లో రాహుల్ గాంధీ పాదయాత్ర ఉంటుందన్నారు. ఈ దేశాన్ని మోడీ, అమిత్‌షాలు కలిసి దుర్మార్గమైన పాలన కొనసాగిస్తున్నారని, కులమతాల పరంగా ప్రాంతాల పరంగా ఆహారపు అలవాట్ల పరంగా, వేషధారణ పరంగా ప్రజలను విభజిస్తున్నారని దుయ్యబట్టారు. వీటిని ఎదుర్కొనేందుకు ఆర్ఎస్ఎస్ విధానం ఎండగట్టేందుకు రాహుల్ గాంధీ ఈ నెల 7వ తేది నుంచి పాదయాత్ర చేపడుతున్నారని, దేశంలోని కన్యకుమారి నుంచి కాశ్మీర్ వరకు పాదయాత్రను కొనసాగిస్తున్నారని ఆయన వెల్లడించారు. ఈ పాదయాత్ర దేశ చరిత్రలో ఒక మైలు రాయిగా ఉండబోతోందని, ఈ పాదయాత్రను విజయవంతం చేయాల్సిన బాధ్యత అందరిపై ఉందన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నేతలు దాదా గాంధీ, లక్ష్మినరసింహయాదవ్, మాజీ ఎమ్మెల్సీ సుధాకర్‌బాబు, శివశంకర్‌యాదవ్, రవికృప రామానాయుడు, గాజుల వాసు, అశ్వర్థనారాయణ, అమీర్‌బాషా, ఫకృద్దీన్, అశ్వర్థనారాయణ తదితరులు పాల్గొన్నారు.

## బిజెపి ప్రజావ్యతిరేక విధానాలను తిప్పికొట్టాలి

**- సిపిఎం రాష్ట్ర నాయకుడు మంతెన సీతారాం**

**జంగారెడ్డిగూడెం-ప్రభాతవార్త:** పేదల పొట్టకొట్టి పెద్దలకు పెడుతున్న బీజేపీ ప్రజావ్యతిరేక వధానాలను తిప్పికొట్టాలని సీపీఎం రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు మంతెన సీతారాం అన్నారు. మంగళవారం స్థానిక రోటరీ క్లబ్ భవనంలో సీపీఎం పార్టీ విస్తృత స్థాయి సమావేశం ఎం.జీవరత్నం అధ్యక్షతన జరిగింది. ఈ సందర్భంగా సీతారాం మాట్లాడుతూ బీజేపీ ప్రజావ్యతిరేక విధానాలను తిప్పికొట్టడానికి ఈ నెల 25వ తేదిన చలో విజయవాడ కార్యక్రమాన్ని జయప్రదంచేయాలని పిలుపునిచ్చారు. బీజేపీ మతోన్మాద విధానాలను క్షేత్ర స్థాయిలోకి తీసుకెళ్ళి దేశ భక్తి ముసుగులో ప్రజల్ని మభ్యపెడుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. దేశ సంపదను పెట్టుబడిదారీ వ్యవస్థకు అప్పగించి కేవలం తమ స్వార్థ ప్రయోజనాల కోసం పరిపాలన చేస్తున్నారని విమర్శించారు. కేంద్రం అవలంబిస్తున్న విధానాల వల్ల ప్రజలు కొనుగోలు శక్తి పడిపోయిందని, దేశ ఆర్థిక వ్యవస్థ అప్పుల్లో కూరుకుపోయిందని ఆరోపించారు. మోడీ విధానాలు ఇలాగే కొనసాగితే ఈ మధ్యనే శ్రీకలంకు పట్టిన గతి మనకు పడుతుందని హెచ్చరించారు. 25న విజయవాడలో జరిగే ధర్నా, నిరసన కార్యక్రమానికి సీపీఎం పార్టీ కేంద్ర కార్యదర్శి సీతారాం ఏచూరి హాజరవుతారని తెలిపారు. సీపీఎం పార్టీ జిల్లా కార్యదర్శి ఎ.రవి మాట్లాడుతూ ఇటీవల కాలంలో సీపీఎం ఇంటింటికి కార్యక్రమం చేయగా అనేక ప్రజాసమస్యలు తమ దృష్టికి వచ్చాయన్నారు. ఈ సమావేశంలో జిల్లా కార్యవర్గ సభ్యులు డిఎన్‌విడి.ప్రసాద్, టి.రామకృష్ణ, టి. నాగమణి, కిషోర్, ఆర్.లింగరాజు పాల్గొన్నారు.



## కాణిపాకంలో శాస్త్రోక్తంగా అస్త్రదేవర్

**కాణిపాకం, సెప్టెంబర్ 6 ప్రభాతవార్త:** కాణిపాకం దేవస్థానంలో జరుగుతున్న స్వామివారి బ్రహ్మోత్సవాల నవరాత్రి ఉత్సవాల్లో భాగంగా మంగళవారం అస్త్రదేవర్ ఉత్సవాన్ని శాస్త్రోక్తంగా నిర్వహించారు. ఆలయంలో ఈనెల 1 నుండి స్వామివారి వార్షిక బ్రహ్మోత్సవాల్లో భాగంగా నవరాత్రి ఉత్సవాలు జరుగుతున్నాయి.

ఉత్సవాల సంద ర్భంగా ప్రతిరోజూ ఉదయం, సాయంత్రం వేళల్లో స్వామివారు ఊరేగే గ్రామ వీధుల్లో బలిహారణం చేస్తుంటారు.

# శ్రీకాళహస్తీశ్వరుని సన్నిధిలో పవిత్రోత్సవాలకు శ్రీకారం

**శ్రీకాళహస్తి,సెప్టెంబర్ 6 ప్రభాతవార్త:** దక్షిణ కైలాసంగా ప్రఖ్యాతి గాంచిన శ్రీకాళహస్తీశ్వరుని సన్నిధిలో వార్షిక పవిత్రోత్సవాలు మంగళవారం భక్తి శ్రద్దలతో స్థానిక సంప్రదాయం ప్రకారం ప్రారంభమయ్యాయి. ఆలయంలోని గురుదక్షిణామూర్తి ఆలయం వద్ద ఏర్పాటు చేసిన కార్యక్రమాలకు ధర్మకర్తల మండలి చైర్మెన్ అంజూరు తారక శ్రీనివాసులచే సంకల్పం చేయించారు. ఆలయంలో నిత్యం జరిగే పూజలు, అభిషేకాలు, సేవలకు సంబంధించి తెలిసి తెలియక జరిగే తప్పిదాలను నివృత్తి చేయటానికి మూలవిరాట్లకు పునరేత్తేజం తెచ్చే విధంగా పూజలను చేపట్టారు. ఐదు రోజుల పాటు శాస్త్రోక్తంగా నిర్వహించే ఈ పూజలకు ఎంతో ప్రాధాన్యత చోటు చేసుకుంది. గురుదక్షిణామూర్తి ఆలయం వద్ద ఆలయ ప్రధానార్చకులు డాక్టర్ స్వామినాధన్ గురుకుల్, పారోహితులు అర్ధగిరి స్వామి వేదపండితులు వేద మంత్రాలను పఠిస్తుండగా శ్రీ-కాళ-హస్తి ఉత్సవర్లను మహర్షి భరద్వాజ మహర్షి ఉత్సవమూర్తిని కొలువు తీర్చి విశేష అభిషేక పూజలు నిర్వహించారు. ఉత్సవర్లకు వివిధ రకాల పూజ ద్రవ్యాలతో అబిషేకాలు నిర్వహించారు. విశిష్ట అలంకారాలు, ధూపదీప నైవేద్యాలు నివేదించి పూర్ణాహుతి అందించారు. శ్రీకాళహస్తి దివ్యక్షేత్రంలో నిర్వహించే ప్రతి ధార్మిక కార్యక్రమాల్ని లోక క ళ్యాణార్థం నిర్వహించుటకు శాసనసభ్యుడు బియ్యపు మధుసూధనరెడ్డితో చర్చించి కార్యక్రమాల్ని రూపొందించి అమలు చేస్తున్నామన్నారు. ఇక్కడి ఆచార వ్యవహారాలు ప్రత్యేకత ఉంటుందన్నారు. మూలవిరాట్లకు మంత్రంతో నూతన



తేజస్సు తీసుకురావటం వల్ల ఈ ప్రాంతాలన్నీ సస్యశ్యామలం కావాలని దర్శించుకున్న భక్తులకు దేవతా మూర్తుల ఆశీస్సులు లభించి ప్రతి ఒక్కరు ఆయూరారోగ్యాలతో అష్టైశ్వర్యాలతో తుల తూగాలని, పంటలు బాగా పండి రైతులు సుభిక్షంగా ఉండాలని దోషాలన్నీ హరించాలని పూజా కార్యక్రమాలు సంప్రదాయపద్ధతిలో వైభవంగా నిర్వహిస్తున్నట్లు వివరించారు. ఈ కార్యక్రమాలు ఐదు రోజులుగా నిర్వహిస్తున్నట్లు చైర్మెన్ వివరించారు. ఈ కార్యక్రమాల్లో ఆలయ ప్రదానార్చకులు డాక్టర్ స్వామి నాధన్ గురుకుల్, పారోహితులు అర్ధగిరిస్వామి, ఉపప్రధానార్చకులు కరుణాకర్ గురుకకుల్, శ్రీనివాస గురుకుల్, తేజస్వామి, గోవింద్‌స్వామి, ఆలయ ఎఇఓ వ్ ఆర్ కృష్ణారెడ్డి, ఎసి మల్లికార్జున్ ప్రసాద్, ఆలయ సూపరింటెండెంట్ అయ్యనన, ఆలయ ఇన్స్పెక్టర్ శ్రీనివాసరాజు తదితరులు పాల్గొన్నారు.



# ఉద్యోగ సంఘాలతో ప్రభుత్వ చర్చలు విఫలం

**విజయవాడ,సెప్టెంబరు6,ప్రభాతవార్త ప్రతినిధి:** కంట్రిబ్యూటరీ పెన్షన్ స్కీం(సీపీఎస్) రద్దు పై ప్రభుత్వం,ఉద్యోగ సంఘాల నడుమ చర్చలు సఫలం కావడంలేదు.తాజా మంగళవారం జరిగిన చర్చలు విఫలమయ్యాయి.సీపీఎస్ రద్దుకు ప్రభుత్వం అంగీకరించినా,ఆ స్థానే ప్రత్యామ్నాయంగా తీసుకుని వస్తానంటున్న గ్యారెంటీ పెన్షన్ స్కీం(జీపీఎస్)కు ఉద్యోగ సంఘాలు అంగీకరించడంలేదు.కచ్చితంగా ప్రభుత్వం ఎన్నికల ప్రచార సమయంలో వాగ్దానం చేసినట్లుగానే పాత పెన్షన్ విధానం(ఓపీఎస్)ను అమలు చేయాలని కోరుతున్నాయి.సీపీఎస్ రద్దుపై ఉద్యోగ సంఘాలు తీవ్ర పట్టుదలతో ఉన్నాయి. ఈ నెల 1వ తేదిన బ్లాక్‌డేని పాటించాయి.11వ తేదిన సీఎం ఇంటిని ముట్టడి చేస్తామని హెచ్చరించాయి.ఈ నేపథ్యంలో మంగళవారం సీపీఎస్ రద్దు,దాని స్థానంలో ప్రవేశపెట్టనున్న కొత్త పెన్షన్ పథకంపై మంగళవారం ఉద్యోగ సంఘాలను మంత్రి బొత్స సత్యనారాయణ ఆహ్వానించారు.మొదట ఈ చర్చలకు ఉద్యోగసంఘాలు హాజరయ్యే విషయంలో తర్జనభర్జన పడ్డాయి.అయితే చర్చల్లో మంత్రుల కమిటీ సభ్యులు ఆర్థిక మంత్రి బుగ్గన రాజేంద్రనాథ్,విద్యామంత్రి బొత్స సత్యనారాయణ సీపీఎస్‌కు ఉద్యోగ సంఘాలకు ప్రత్యామ్నాయంగా జీపీఎస్‌ను ప్రవేశపెడతామని తెలిపారు.ఈ విషయంలో ఉద్యోగ సంఘాలు సహకరించాలని మంత్రి బొత్సా కోరారు.ఓపీఎస్ అమలులో ఇబ్బందులు వివరించారు.ఉద్యోగులు ఓపీఎస్‌నే కోరితే ఈ విషయంలోను కొన్ని సవరణలు సూచించాలని కోరారు.అయితే ఈ విషయంపై వెనక్కి తగ్గేది లేదని,ఓపీఎస్ విధానాన్ని గతంలో మాదిరిగానే ఎటువంటి సవరణలు లేకుండా అమలు చేయాలని ఉద్యోగసంఘాలు స్పష్టం చేసాయి.అనంతరం ఉద్యోగ సంఘాలు నాయకులు మీడియాతో మాట్లాడుతూ ఓటీఎస్ అమలు చేయాలన్నదే తమ కీలక డిమాండని తెలిపారు.ఇప్పటికే జీపీఎస్‌ను తాము అంగీకరించేది లేదని చెప్పినప్పటికి ప్రభుత్వం నేటి చర్చల్లోను అదే విషయాన్ని ప్రస్తావించిందని తెలిపారు.ఓపిఎస్‌పై చర్చలకు రమ్మని పిలిచి గతంలో తాము వద్దని చెప్పిన జీపీఎస్ ప్రస్తావన తెచ్చారని ఏపీసీపీఎస్‌యూఎస్ అధ్యక్షులు సీఎం దాసు చెప్పారు. సీపీఎస్ నో చెప్పి బయటకు వచ్చామన్నారు.చర్చలు అసంపూర్తిగా ముగిసాయని తెలిపారు.చర్చల్లో తాము సీపీఎస్ రద్దు కోరుతూ ఆందోళన చేస్తామని ప్రకటించిన ఉపాధ్యాయులు,ఉద్యోగులపై పెట్టిన కేసులను ఎత్తివేయాలని మంత్రులు బుగ్గన,బొత్సాలకు విజ్ఞాపన పత్రం అందజేసామన్నారు.ఈ అంశంపై డీజీపీని కలుస్తామన్నారు.ఏపీసీపీఎస్‌ఈఏ రాష్ట్ర అధ్యక్షులు అప్పలరాజు మాట్లాడుతూ సీపీఎస్ రద్దు చేసి.ఓపీఎస్‌ను అమలు చేసేంత వరకు ఎంతటి త్యాగాలకైనా సిద్ధమన్నారు.ఈ అంశంపై మరో పర్యాయం మిలియన్ మార్చ్ చేస్తామని తెలిపారు.గత ఏడు సంవత్సరాల్లో పోలీసుల అనుమతి లేకుండా ఎటువంటి ఆందోళన చేపట్టలేదన్నారు.అయితే తమకు సంబంధం లేకపోయినా సీఎం ఇంటి ముట్టడి సాకుతో తమపై అక్రమకేసులు పెట్టారన్నారు.వాటిని ఎత్తివేయాలన్నారు.

## ఇమాంపురం రైల్వే స్టేషన్‌లో స్టాంపింగ్ పునరుద్ధరణ

**గుంతకల్లు రైల్వే, సెప్టెంబర్ 6 ప్రభాతవార్త** దక్షిణ మధ్య రైల్వే గుంతకల్లు డివిజన్‌లోని, ఇమాంపురం రైల్వే స్టేషన్‌లో ప్రయాణికుల సౌకర్యార్థం ఈ నెల 9 శుక్రవారం నుంచి పలు పాసింజర్ రైళ్లను ప్రయోగాత్మకంగా నలవనున్నట్లు (స్టాంపింగ్ సదుపాయాన్ని పునరుద్ధరిస్తున్నట్లు) రైల్వే వర్గాలు తెలిపాయి. ఈ మేరకు సంబంధిత అధికారులు మంగళవారం ఉత్తర్వులు జారీ చేశారు. డివిజన్, గుంతకల్లు-కల్లూరు సెక్షన్లలోని కల్లూరు-ఖాదర్ పేట్ రైల్వే స్టేషన్ల మధ్య ఉన్న ఇమాంపురం రైల్వే స్టేషన్‌లో ఈ నెల 9 శుక్రవారం నుంచి నిలిచే రైళ్ల వివరాలు ఇలా ఉన్నాయి. తిరుపతి నుంచి కదిరిదేవరపల్లి వెళ్లే నెంబర్ 07589 పాసింజర్ ప్రతిరోజూ ఉదయం 7:04/05 గంటలకు బయల్దేరుతుంది. కదిరిదేవరపల్లి నుంచి తిరుపతి వెళ్లే నెంబర్ 07590 పాసింజర్ రైలు ప్రతి రోజు రాత్రి 7:34/35 గంటలకు, తిరుపతి నుంచి గుంతకల్లు వెళ్లే నెంబర్ 07656 పాసింజర్ ప్రతి రోజు రాత్రి 7:13/14గంటలకు, గుంతకల్లు నుంచి తిరుపతి వెళ్లే నెంబర్ 07655 పాజింజర్ రైలు త్రపి రోజు ఉదయం 7:53/54 గంటలకు బయల్దేరుతాయి.

## ఎంపి మాధవ్ న్యూడ్ వీడియో.. విచారణకి రంగంలోకి సిఐడి

**అనంతపురం, సెప్టెంబర్ 6 ప్రభాతవార్త బ్యూరో** హిందూపురం ఎంపి గోరంట్ల మాధవ్ వీడియో వ్యవహారంపై సీఐడి పోలీసులు విచారణ ప్రారంభించారని సమాచారం. తనపై కక్షతో మార్ఫింగ్ చేసి న్యూడ్ వీడియోని సృష్టించారని సిఐడికి గోరంట్ల మాధవ్ ఫిర్యాదు చేశారు. తన లెటర్ హెడ్‌పై దర్యాప్తు జరపాల్సిందిగా సిఐడి అడిషనల్ డిజికి మాధవ్ లేఖ రాశారు. మార్ఫింగ్ వీడియోను ఐటిడిపి సోషల్ మీడియాలో పోస్ట్ చేసిందని లేఖలో పేర్కొన్నారు.

## చాగల్లు డ్యాం గేట్లు ఎత్తివేయడం దారుణం

### - తాడిపత్రి మున్సిపల్ చైర్మన్ జెసి ప్రభాకర్‌రెడ్డి వెల్లడి

**అనంతపురం, సెప్టెంబర్ 6 ప్రభాతవార్త బ్యూరో** అనంతపురం జిల్లా తాడిపత్రి నియోజకవర్గం పెద్దపప్పూరు మండలంలోని పెన్నా నదిపై నిర్మించిన చాగల్లు రిజర్వాయర్‌కు సంబంధించి 8గేట్లు ఎత్తివేసి నీటికి కిందికి వదలడాన్ని టిడిపి నేత, తాడిపత్రి మున్సిపల్ చైర్మన్ జెసి ప్రభాకర్‌రెడ్డి తప్పుబట్టారు. ఎమ్మెల్యే చెప్పారన్న కారణంతో నీటిపారుదల శాఖ అధికారులు డ్యాం గేట్లను ఎలా ఎత్తి వేస్తారు. అనాలోచితంగా చాగల్లు డ్యాం గేట్లు ఎత్తివేతపై పెద్ద పప్పూరు పోలీస్ స్టేషన్‌లో సంబంధిత అధికారులపై చర్యలు తీసుకోవానలి స్వయంగా ఫిర్యాదు చేసినట్లు ఆయన వెల్లడించారు. అనంతపురం నగరంలోని లక్ష్మీనగర్‌లోగల తమ నివాసంలో యువనాయకుడు జెసి పవన్‌రెడ్డి 58 ఏళ్ల పుట్టిన రోజు వేడుకలను ఘనంగా జరుపుకున్నారు. అభిమానులు, టీడీపీ కార్యకర్తల సమక్షంలో జెసి పవన్‌రెడ్డి పుట్టినరోజు సందర్భంగా మున్సిపల్ చైర్మన్ జెసి ప్రభాకర్‌రెడ్డి కేక్ కట్ చేశారు. ఈ సందర్భంగా విలేకర్లతో మున్సిపల్ చైర్మన్ జెసి ప్రభాకర్‌రెడ్డి మాట్లాడుతూ.. తాడిపత్రి పట్టణం మునిగిపోవాలన్న రాజకీయంతోనే చాగల్లు రిజర్వాయర్ గేట్లు ఎత్తివేశారని, ఆయన ఆరోపించారు. ఎక్కువగా చదువుకోని, పరిజ్ఞానం లేని రాజకీయ నాయకులు చెబితేనే నీటి పారుదల శాఖ అధికారులు చాగల్లు రిజర్వేయర్‌గేట్లు ఎత్తివేయడమేనా అని ఆయన ప్రశ్నించారు. చాగల్లు రిజర్వాయర్‌కు ఇన్‌ఫ్లో, అవుట్‌ఫ్లోను గుర్తిస్తూ అవసరమైన డ్యాం గేట్లను ఎత్తుకుంటూ పోవాలని డ్యాంకు ఉన్న 8 గేట్లు ఒకేసారి ఎత్తివేయడం వల్ల డ్యాంలోని నీరంతా పోయిందని అదే సమయంలో ఆ నీరంతా వచ్చి పంటలను దెబ్బతీశాయని, తాడిపత్రి ప్రజలకు అనేక సమస్యలు తెచ్చిపెట్టాయన్నారు. తాడిపత్రి పట్టణంలో డ్రైనేజీ వ్యవస్థ, రోడ్లు, దెబ్బతినే విధంగా రాజకీయం చేసి చాగల్లు రిజర్వాయర్ గేట్లు ఎత్తివేశారని ఆయన ఆరోపించారు. అందుకే ఇందుకు కారకులైన ఇరిగేషన్ శాఖ ఎస్ఇ, ఈఈ, డిఈలపై చర్యలు తీసుకోవాలని పోలీస్‌స్టేషన్‌లో ఫిర్యాదు చేసినట్లు ఆయన వెల్లడించారు.

## నెల్లూరు జిల్లాకు మరో జాతీయ పురస్కారం

**నెల్లూరు కలెక్టరేట్, సెప్టెంబరు 6 ప్రభాతవార్త** వివిధ పథకాల అమలుకు సంబంధించి ఇప్పటికే జాతీయస్థాయిలో పలు పురస్కారాలు అందుకున్న నెల్లూరుజిల్లా తాజాగా మరో జాతీయ పురస్కారానికి ఎంపికైంది. కేంద్ర ప్రభుత్వం ఇటీవల వరకు ప్రతిష్టాత్మకంగా నిర్వహించిన ఆజాద కా అమృత్ మహోత్సవ్ కార్యక్రమం అమలు-ప్రభుత్వ సంక్షేమ పథకాల అమలులో దేశంలోనే నెల్లూరుజిల్లా నాల్గవస్థానంలో నిలిచిందది. 120 రోజుల ఆజాదీ కా అమృత్ మహోత్సవాలు జరిగిన తీరును దేశవ్యాప్తంగా 780 జిల్లాలలో పరిశీలించిన కేంద్ర ప్రభుత్వం చక్కటి ప్రతిభ కనపరచిన 10 జిల్లాలను పురస్కారాలకు ఎంపిక చేయగా అందులో నెల్లూరుజిల్లా నాల్గవస్థానంలో నిలవడం గమనార్హం. కాగా ఈ జాతీయ పురస్కారాన్ని జిల్లా కలెక్టర్ కేవీఎన్‌చక్రధర్‌బాబు త్వరలో డిల్లీలో జరిగే కార్యక్రమంలో స్వీకరించనున్నారు.

# ఎస్ఆర్ఎం ఫిజియోరన్ ప్రారంభం

### - జ్యోతి ప్రజ్వలన చేసిన ఉన్నత విద్యామండలి చైర్మన్
### - మొత్తం 487కిమీ ఓవర్‌నైట్ నాన్‌స్టాప్ రిలే రన్

**మంగళగిరి, సెప్టెంబర్ 6, ప్రభాతవార్త :** "అంతర్జాతీయ ఫిజియోథెరఫీ డే" సందర్భంగా ఎస్ఆర్ఎం ఫిజియోథెరఫీ కళాశాల (చెన్నై) ఆధ్వర్యంలో మంగళవారం ఉదయం ప్రతిష్టాత్మక ఫిజియో రన్ ప్రారంభమైంది.ఆంధ్రప్రదేశ్ ఉన్నత విద్యామండలి చైర్మన్ డాక్టర్ కె.హేమచంద్రారెడ్డి జ్యోతిని వెలిగించగా,వైస్ చాన్సలర్ ఆచార్య సాంబశివరావు జెండాను ఊపి రన్ ను ప్రారంభించారు.సరిగ్గా ఉదయం 7.30గంటలకు ఏపి ఎస్ఆర్ఎం నుంచి ప్రారంభమైన ఈ పరుగు 8వ తేది ఉదయం 11గంటలకు చెన్నై ఎస్ఆర్ఎం క్యాంపస్ చేరుకుంటుంది.ఈ సందర్భంగా ఏర్పాటుచేసిన రన్ ప్రారంభసభలో ఆంధ్రప్రదేశ్ ఉన్నత విద్యామండలి చైర్మన్ డాక్టర్ హేమచంద్రారెడ్డి మాట్లాడుతూ,అంతర్జాతయ ప్రమాణాలతో విద్యా సుగంధాలను వెదజల్లుతున్న ఎస్ఆర్ఎం యూనివర్సిటీ వండర్స్ సృష్టిసుందన్నారు.ఫిజియో థెరపీ ప్రాముఖ్యతను తెలియజేస్తూ వరల్డ్ బుక్ ఆఫ్ రికార్డ్స్ సాధించే క్రమంలో 487కిమీ మేర ఫిజియోరన్ నిర్వహించడం ప్రశంసనీయమని కొనియాడారు.ఈ సందర్భంగా హేమచంద్రారెడ్డి ఎస్ఆర్ఎం ప్రగతిని ప్రశంసించారు.వైస్ చానస్లర్ ఆచార్య వజ్జా సాంబశివరావు మాట్లాడుతూ బాలల సంరక్షణ నినాదంతో ఎస్ఆర్ఎం ఫిజియోథెరపీ కళాశాల చేపట్టిన ఫిజియోరన్ తప్పక విజయవంతం



అవుతుందన్నారు.ఇందుకోసం శ్రమిస్తున్న ప్రొఫెసర్లు,విద్యార్థులను విసి అభినందించారు.ఈ రన్‌ను పూర్తిచేయడం ద్వారా వరల్డ్ బుక్ ఆఫ్ రికార్డును సొంతం చేసుకోవడం ఖాయమన్నారు.అనంతరం చెన్నై ఎస్ఆర్ఎం యూనివర్సిటీ ప్రొఫెసర్ వైస్ చాన్సలర్ డాక్టర్ రవికుమార్,డీన్ ఆచార్య వీరగౌతమన్,వరల్డ్ రికార్డు యూనియన్ న్యాయనిర్ణేత డాక్టర్ షరీఫా,ఏపి ఎస్ఆర్ఎం డీన్ డాక్టర్ బివి బాబు,రిజిస్ట్రార్ డాక్టర్ ప్రేమకుమారు లు ప్రసంగించారు. జ్యోతిని వెలిగించిన హేమచంద్రారెడ్డి అనంతరం ఏపి ఉన్నత విద్యామండలి చైర్మన్ డాక్టర్ హేమచంద్రారెడ్డి ఫిజియోరన్ జ్యోతిని వెలిగించి రన్నర్స్‌కు అందజేశారు.అనంతరం ఆచార్య వజ్జా సాంబశివరావు జెండాను ఊపి రన్ ప్రారంభించారు.వెంటనే విద్యార్థులు పరుగు ప్రారంభించారు.వీరి వెంట అంబులెన్స్,పోలీస్ పెట్రోల్ వ్యాన్, సెక్యూరిటీ కాన్వాయ్ బయలుదేరింది.ఇది మొత్తం 487కిమీ మేర సాగే ఓవర్ నైట్ నాన్‌స్టాప్ రిలే రన్.ఈ కార్యక్రమానికి సహకరించిన ఏపి ఎస్ఆర్ఎం యూనివర్సిటీ ఉద్యోగుల రేవతీ బాలకృష్ణన్,శేషసాయి,పూళ్ళ రమేష్ కుమార్,పిఆర్వో వేణుగోపాల్,డిప్యూటీ మేనేజర్ శ్యామ్‌కుమార్‌రెడ్డి,మెస్ మేనేజర్ మధుసూదనరావులకు వైస్ చాన్సలర్ ఆచార్య సాంబశివరావు జ్ఞాపికలను ప్రధానం చేశారు.



## కాణిపాకం రథానికి 81 ఏళ్లు

**కాణిపాకం, సెప్టెంబర్ 6 ప్రభాతవార్త:** కాణిపాకం దేవస్థానంలో జరిగే స్వామివారి వార్షిక బ్రహ్మోత్సవాల సందర్భంగా స్వామివారు ఊరేగే రథానికి 81 ఏళ్ళు పూర్తయ్యాయి. కాణిపాకం దేవస్థానంలో ప్రతి ఏటా జరిగే స్వామివారి బ్రహ్మోత్సవాలో స్వామివారికి ఒకరోజు రథోత్సవం కార్యక్రమాన్ని అంగరంగ వైభవంగా నిర్వహిస్తుంటారు. స్వామివారు ఊరేగే ఈరథానికి ఇప్పటికి 81 ఏళ్ళు పూర్తయ్యాయి. 1941 సంవత్సరంలో ఐరాల మండలం తిరువణంపల్లెకు చెందిన నారా సుందరనాయుడు అనే ఉభయదారుడు ఈరథాన్ని తయారు చేయించి దేవస్థానంకు అందజేశారు. ఈరథంలో శిల్పకళ ఉట్టి పడుతోంది. ఈరథాన్ని తమిళనాడు రాష్ట్రం తిరువణ్ణామలైకు చెందిన శిల్పులు తయారు చేసినట్లు స్థానికులు చెబుతున్నారు. వెయ్యేళ్ళ చరిత్ర కల్గిన కాణిపాకం ఆలయానికి ఈరథం ఆణిముత్యంలా నిలిచింది. రథోత్సవం సందర్భంగా రథంలోని నాలుగు చక్రాలు చతుర్వేదాలు గాను, ఏడు స్థంభాలు సప్త ఋషులుగాను, ముక్కోటి దేవతలను రథంలో ప్రతిష్టించి వుండడం అద్భుతం. ఈరథానికి ఇటీవలే నూతన చక్రాలను తయారు చేయించారు.

## బిజెపి గురి!

≫ జరిగే ఈ సమావేశానికి కేంద్ర మంత్రులు పీయూష్ గోయల్, ధర్మేంద్ర ప్రధాన్, భూపేందర్ యాదవ్, నరేంద్రసింగ్ తోమర్, స్మృతి ఇరానీ, అనురాగ్ ఠాకూర్, మన్‌సుఖ్ మాండవీయ, జ్యోతిరాదిత్య సింధియా హాజరుకానున్నారు. ఇందులో భాగంగా అధ్యక్షుడు జెపి నడ్డాతో పాటు సీనియర్ నేత అమిత్ షా వారికి దిశానిర్దేశం చేయనున్నారు. రెండోసారి సొంత మెజారిటీతో కేంద్రంలో అధికారం చేపట్టిన బిజెపి అదే స్ఫూర్తితో వచ్చే ఎన్నికల్లోనూ అధికారంలోకి వచ్చేందుకు ప్రయత్నాలు మొదలుపెట్టింది. ఈ క్రమంలో 2019 లోక్‌సభ ఎన్నికల్లో రెండు, మూడు స్థానాల్లో నిలిచిన నియోజకవర్గాలపై ప్రత్యేక దృష్టి సారించింది. గతంలో ఎన్నడూ గెలవని స్థానాలను పరిగణనలోకి తీసుకుంది. ఇలా మొత్తంగా 144 లోక్‌సభ స్థానాలను గుర్తించి బిజెపి అధినాయ కత్వం వాటిని క్లస్టర్లుగా విభజించి ఒక్కోదానికి ఒక్కో కేంద్ర మంత్రిని ఇంచార్జిగా నియమించేం దుకు సిద్ధమైంది. ముఖ్యంగా పశ్చిమ బెంగాల్, తెలగాణ, మహారాష్ట్ర,పంజాబ్, ఉత్తరప్రదేశ్ రాష్ట్రాలను బిజెపి లక్ష్యంగా పెట్టుకున్నట్లు తెలుస్తు న్నది. ఆయా నియోజకవర్గాల్లో రాజకీయ పరిస్థితు లను అంచనావేయడంతోపాటు బలమైన అభ్యర్థు లను గుర్తించాలని కేంద్రమంత్రులకు పార్టీ అధి ష్టానం సూచించింది. ఇందుకు అనుగుణంగా లక్ష్యంగా పెట్టుకున్న లోక్‌సభ స్థానాల పరిధిలో ఉన్న అన్ని అసెంబ్లీ నియోజకవర్గాల్లో మంత్రుల బృందం ఇటీవల పర్యటన పూర్తిచేసినట్లు పార్టీ వర్గాలు వెల్లడించాయి. పర్యటన సందర్భంగా కీలక సమాచారాన్ని సేకరించడంతోపాటు ఆయా నియోజకవర్గాల్లో బిజెపి ఏ స్థానంలో ఉందో అన్న విషయంపై విశ్లేషణ చేసి ఓ నివేదిక రూపొందించి నట్లు సమాచారం. అంతేకాకుండా 2024 ఎన్నికల్లో ఆ నియోజకవర్గాల్లో విజయం సాధిం చేందుకు తీసుకోవాల్సి న చర్యలను సిద్ధం చేసింది. ముఖ్యంగా ఆయా నియోజకవర్గాల్లో సామాజిక వర్గాల వారిగా జాబితా రూపొందించడంతో పాటు భౌగోళిక ప్రాంతం, ఓటర్ల తగ్గడం, అందుకుగల కారణాల వంటి అంశాలపై పూర్తి బ్లూప్రింట్ రూపొందించినట్లు పార్టీ వర్గాలు వెల్లడించాయి. తాజా సమావేశంలో పార్టీ అధినాయకత్వానికి ఈ నివేదికలను వివరించనున్నట్లు సమాచారం. అంతేకాకుండా కేంద్ర మంత్రులు ప్రతి ఒక్కరూ మూడు నాలుగు నియోజకవర్గాలచొప్పున ఎంచు కుని విస్తృత సర్వేలు, పర్యటనలు చేయడంద్వారా పార్టీని బలోపేతం చేయాలనినిర్ణయించారు. గడచిన కొన్ని నెలలుగా మంత్రులు ఇప్పటికే ఈ నియోజకవర్గాల్లో విస్తృత పర్యటనలుచేసారు. అంతేకాకుండా క్షేత్రస్థాయిలో ఉన్న సమాచారం సేకరించి హైకమాండ్‌కు నివేదించారు. పూర్తి సమా చారసేకరణకోసం బిజెపి సరళ్ అనే పోర్టల్‌కూడా ప్రారంభించింది. అతిచిన్న అంశాన్ని కూడా ఈ పోర్టల్‌లోపొందుపరచాలి. అలాగే సామాజిక సంక్షేమ పథకాల లబ్దిపొందుతున్న లబ్దిదారుల నుంచికూడా సమాచారంసేకరించి పంపించాలని హైకమాండ్ ఆదేశించింది.

అలాగే ఆయా నియో జకవర్గాల్లో కేంద్రప్రభుత్వం అమలుచేస్తున్న పథకాల తీరుతెన్నులు కూడా వివరించాలి. కేంద్ర, రాష్ట్రప్రభుత్వాల పథకాల అమలుతీరును వేరువేరుగా విశ్లేషణచేయాలి. ప్రతి చిన్న లోపాన్ని కూడా పొందుపరచాలని, దీనివల్ల లోక్‌సభ, అసెంబ్లీ ఎన్నికలకుసైతం ఉపకరిస్తుందని అంచనా. క్షేత్రస్థాయినుంచి రాష్ట్రాల్లోపర్యటించే మంత్రులు పార్టీని పటిష్టంచేయాలని సూచించారు. 2024 లోక్‌సభ ఎన్నికల నాటికి నష్టపోయిన మొత్తం 144 నియోజకవర్గాల్లో మెజార్టీ సంఖ్యను చేజిక్కించు కోవాలన్న లక్ష్యంతోనే అమిత్‌షా నడ్డాలు ఈ భారీ వ్యూహం అమలుచేస్తున్నట్లు స్పష్టం అవుతోంది.

# ఆధునిక సౌకర్యాలతో ఆసుపత్రులు

## కేన్సర్ రోగులకు ప్రాణాపాయం లేకుండా అన్ని విధానాల్లో చికిత్స: సిఎంజగన్

విజయవాడ,సెప్టెంబరు 6,ప్రభాతవార్త ప్రతినిధి: రాష్ట్రంలోని ప్రతి జిల్లా,నగర కేంద్రాల్లో ఆధునీక వైద్య సదుపాయాలతో ఆస్పత్రులను అందుబాటులోకి తీసుకుని వచ్చేందుకు ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం కార్యచరణను చేపట్టింది.పొరుగురాష్ట్రాలకు దీటుగా,జాతీయ స్ధాయిలో ఎక్కడా అందని వైద్యసేవలు,శస్త్ర చికిత్సలను ఈ ఆస్పత్రుల్లో ఏర్పాటు చేస్తారు.ప్రభుత్వం జిల్లా,నగర కేంద్రాల్లో ఏర్పాటు చేస్తున్న హెల్త్‌హబ్‌లో ఈ ఆస్పత్రులుంటాయి.హెల్త్ హబ్‌లో ఆస్పత్రులు ఏర్పాటుకు అవసరమైన స్ధలాన్ని,ఇతర చేయూతలను ప్రభుత్వం అందిస్తోంది.వైద్య ఆరోగ్యశాఖ, ఐఅండ్‌పీఆర్ అధికారులు అందించిన సమాచారాన్ని అనుసరించి రాష్ట్రంలో హెల్త్ హబ్స్‌ను అందుబాటులోకి తీసుకుని వచ్చేందుకు వీలుగా ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహనరెడ్డి ఎప్పటికప్పుడు అధికారులకు కీలకాదేశాలు జారీ చేస్తున్నారు.హెల్త్ హబ్‌లో ఆధునీక వైద్యశాలలు ఏర్పాటు చేసేవారికి స్ధల వసతి కల్పించే విషయంలోను ప్రభుత్వం నుంచి సహకారం అందించాలని అధికారులకు సూచనలు జారీ చేస్తున్నారు.మహ్మామారిగా మారుతున్న క్యాన్సర్‌కు పూర్తి స్ధాయిలో చికిత్సను అందించేందుకు ప్రభుత్వం చర్యలు తీసుకుందన్నారు.ఆరోగ్యశ్రీ పరిధిలో క్యాన్సర్ నియంత్రణకు ప్రభుత్వం పరిమితి లేకుండా వైద్యసేవలను అందిస్తోందన్నారు.క్యాన్సర్ రోగి ప్రాణాపాయం లేకుండా సురక్షితంగా ఇంటికి వచ్చేందుకు వీలుగా అన్ని చికిత్సా విధానాలను ఆరోగ్యశ్రీ పరిధిలోకి తీసుకుని వచ్చామన్నారు.హెల్త్‌హబ్స్‌లోను కీలకంగా క్యాన్సర్ నియంత్రణతో కూడిన మల్టీ స్పెషాలిటీ ఆస్పత్రులుండాలని సీఎం జగన్ ఆదేశించారు.ఇదే సందర్భంలో ప్రత్యేక నిపుణతలు గల మన రాష్ట్రానికి చెందిన డాక్టర్లు ఇతర ప్రాంతాలకు వెళ్ళకుండా ఇక్కడే స్ధిరపడి మంచి వైద్యసేవలను అందించే అవకాశం హెల్త్ హబ్స్ ద్వారా కలుగుతుందనే విషయం అధికారులు ప్రజలకు వివరించాలన్నారు.అవయవ మార్పిడి చికిత్సలు చేసే ఆస్పత్రుల ఏర్పాటుపై హెల్త్ హబ్స్‌లో ప్రత్యేక దృష్టిని పెట్టాలన్నారు.హెల్త్ హబ్ ద్వారా ఏర్పాటయ్యే ఆస్పత్రుల్లో కనీసం యాభైశాతం బెడ్లను ఆరోగ్యశ్రీ రోగులకు కేటాయించాలన్నారు.వైద్యం కోసం ప్రజలు ఇతర రాష్ట్రాలకు వెళ్ళే అవసరం లేకుండా హబ్స్‌లో ఆస్పత్రులు ఉండాలన్నారు.లాభాపేక్ష లేకుండా ఆస్పత్రులు నిర్వహిస్తున్న సంస్ధలకు ప్రాధాన్యత ఇవ్వాలన్నారు.పిల్లలకు ఆధునీక వైద్యసేవలను అందించేందుకు మూడు సెంటర్లను ఏర్పాటు చేయాలన్నారు.ఇక్కడ అత్యుత్తమ సేవలు అందించే విధంగా ప్రణాళికను సిద్ధం చేసుకోవాలన్నారు,కృష్ణా,గుంటూరు జిల్లాల ప్రాంతంలో ఒకటి,తిరుపతిలో ఒకటి,విశాఖలో ఒకటి ఉండే విధంగా పీడీయాట్రిక్(పిల్లల్) కేర్ సెంటర్లు ఏర్పాటు చేయాలన్నారు.ఒక్కో సెంటరుకు రూ.180కోట్లు వ్యయంతో నిర్మాణ ప్రణాళికను సిద్ధం చేయాలన్నారు.ఇవి అన్ని సమయాల్లోను ఇతర పిల్లల వైద్య సేవలు అందించే దిశలో చర్యలుండాలన్నారు.

బోధనాస్పత్రుల్లోను నాడు,నేడు పనులు మరింత వేగవంతంగా నిర్దిష్ట లక్ష్యాలకు అనుగుణంగా పూర్తి చేయాలన్నారు.మహిళలు,బాలికల ఆరోగ్యంపై ప్రత్యేక దృష్టి పెట్టాలన్నారు.స్వేచ్ఛ కార్యక్రమం ద్వారా బాలికల ఆరోగ్యంపై దృష్టి పెట్టాలన్నారు.బాలికల ఆరోగ్య సంరక్షణకు నెలకు ఒక్కసారి కార్యక్రమం పెడుతున్నామన్నారు.వీటిని దృష్టిలో ఉంచుకుని ప్రాథమిక ఆరోగ్యకేంద్రాల వైద్యుల నియామకాల్లో మహిళడాక్టర్ ప్రాధాన్యతనివ్వా గ్రామీణ స్ధాయి నుంచి ఇంటి ముంగిటనే వైద్యసదుపాయాలను ఏర్పాటు చేసే దిశలో ప్రభుత్వం కార్యచరణ చేపట్టిందని ఏపీ సీఎం వైఎస్ జగన్మోహనరెడ్డి అనాన్నరు.వైద్యం కోసం నగరాలకు వెళ్ళే పరిస్ధితులు లేకుండా ప్రతి గ్రామంలో విలేజీ హెల్త్ క్లినిక్‌లు అందుబాటులోకి తీసుకుని వస్తున్నామన్నారు.ఇవి రిఫరల్ కేంద్రాలుగాను ఉంటాయన్నారు.ఆరోగ్యశ్రీపై గ్రామ,వార్డు సచివాలయాల్లో హోర్డింగ్‌లు పెట్టాలనాన్నరు,ఇందులో ఎమ్‌ప్యానెల్ ఆస్పత్రులు,ఆరోగ్యమిత్రల ఫోన్‌నెంటర్లు ఉండాలన్నారు,రాష్ట్రంలో కొత్తగా ఏర్పాటు చేస్తున్న 16 వైద్యకళాశాల నిర్మాణంలో కొన్నింటి పురోగతి,స్ధలాల సేకరణ,ఇతర సాంకేతికంశాలపై ఆయన అధికారులనుంచి తాజా సమాచార నివేదికలు తీసుకున్నారు,కొత్త మెడికల్ కాలేజీల విషయంలో పెండింగ్ సమస్యల పరిష్కారానికి మార్గదర్శకాలు జారీ చేసారు. రాష్ట్రంలో ఆరోగ్యవంతమైన వ్యవస్ధను ఏర్పాటు చేసే దిశలో వైద్యరంగంలో ఖర్చులకు వెనుకంజవేయకుండా పలు కీలక మార్పులను తీసుకుని వస్తోన్నట్లు స్పష్టం చేసారు.వైద్యం అందక ఇబ్బంది పడ్డామనే పేదవారు లేకుండా చేయాలన్నదే ప్రభుత్వ లక్ష్యమన్నారు.ఇందుకు అనుగుణంగా వైద్య,ఆరోగ్యరంగంలో అనేక సంస్కరణలను చేపట్టామన్నారు.క్షేత్ర స్ధాయిలో మౌలిక వైద్య సదుపాయాలను కల్పించడంతో పాటుగా ప్రతి జిల్లా కేంద్రంలో హెల్త్ హబ్‌ను ఏర్పాటు చేస్తున్నామన్నారు.వీటితో పాటుగా రాష్ట్రంలోని నగరపాలక సంస్ధల పరిధిలో హెల్త్‌హబ్‌లు అందుబాటులోకి వస్తాయన్నారు. 258 మండలాల్లో ఫ్యామిలీ డాక్టర్ కాన్సెప్ట్ అక్టోబరులో అమలులోకి తీసుకుని వస్తున్నామన్నారు.క్రమంగా రాష్ట్రమంతా పూర్తి స్ధాయిలో అమలు చేస్తామన్నారు.ప్రతి గ్రామ సచివాలయంలో కనీసం నెలకు రెండు సార్లు 104 ద్వారా సంచార వైద్యసేవలు ఉండే విధంగా విధి విధానాలు రూపొందించుకోవాలన్నారు.వీటిలో నిర్దేశిత వైద్య సిబ్బందితో పాటుగా రోగుల అవసరతలకు అనుగుణంగా అన్ని మందులు అందుబాటులో ఉండాలన్నారు.జనభాను దృష్టిలో ఉంచుకుని ,తదనుగుణంగా 104 వైద్యసర్వీసుల వినియోగం జరగాలన్నారు.నూతన ప్రాథమిక ఆరోగ్యకేంద్రాల నిర్మాణాలు కుడా వీలైనంత త్వరగా పూర్తి చేయాలన్నారు.



## రాష్ట్ర స్థాయి కబడ్డీ పోటీల విజేత ప్రకాశం ద్వితీయ స్థానాన్ని దక్కించుకున్న విజయనగరం

**నెల్లిమర్ల, సెప్టెంబరు 6 ప్రభాతవార్త :**విజయనగరం జిల్లా పరిషత్ చైర్మన్ మజ్జి శ్రీనివాసరావు (చిన్న శ్రీను) జన్మదినోత్సవాన్ని పురస్కరించుకుని నెల్లిమర్లలో గత రెండు రోజుల పాటు నిర్వహించిన రాష్ట్ర స్థాయి ఆహ్వానపు కబడ్డీ పోటీల్లో ప్రకాశం జిల్లా జట్టు ప్రథమ బహుమతి సాధించగా,విజయనగరం జట్టు ద్వితీయ బహుమతి సాధించింది. అలాగే తృతీయ బహుమతిని కర్నూలు జట్టు కైవశం చేసుకోగా, నాలుగో బహుమతిని నెల్లూరు సాధించింది. స్థానిక తామస్‌పేట ఫుట్ బాల్ మైదానంలో మంగళవారం రాత్రి జరిగిన ముగింపు కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన ఎంఎల్ఎ బడ్డుకొండ అప్పలనాయుడు విజేతలకు బహుమతులను అందజేశారు. ప్రథమ బహుమతిగా 50 వేలు నగదును, ద్వితీయ బహుమతిగా 35 వేలు, తృతీయ బహుమతిగా 25 వేలు, నాలుగో బహుమతిగా 15 వేలు నగదును ఆయా విజేతలకు అందజేశారు.ఈ సందర్బంగా ఎంఎల్ఎ బడ్డుకొండ అప్పలనాయుడు మాట్లాడుతూ క్రీడలు జాతీయ సమైక్యతకు, మానసిక ఉల్లాసానికి , మంచి ఆరోగ్యానికి ఉపకరిస్తాయని అన్నారు. ప్రతి క్రీడాకారుడు క్రీడా నైపుణ్యాన్ని పెంపొందించుకుని జాతీయ, అంతర్జాతీయ స్థాయిలో రాణించాలని ఆయన సూచించారు. ఈ కార్యక్రమంలో జిల్లా కబడ్డీ అసోసియేషన్ అధ్యక్షుడు జి.ఈశ్వర్ కౌషిక్‌తో పాటు పోటీల నిర్వాహకులు చనమల్లు వెంకటరమణ, చిక్కాల సాంబశివరావు,కెవి సూర్యనారాయణరాజు, ఎంపీపీ అంబళ్ల సుధారాణి, దక్షిణ మధ్య రైల్వే సలహా మండలి సభ్యుడు అంబళ్ల శ్రీరాములునాయుడు,ఎపి టూరిజం కార్పొరేషన్ డైరెక్టర్ రేగాన శ్రీనివాసరావు,తుమ్మలపేట పిఎసిఎస్ చైర్మన్ కోట్ల పైడినాయుడు,నగర పంచాయితీ వైస్ చైర్మన్‌లు సముద్రపు రామారావు,కారుకొండ వెంకట కృష్ణారావు,నాగవంశం కార్పొరేషన్ డైరెక్టర్ మద్దిల వాసు, విశ్వబ్రాహ్మణ కార్పొరేషన్‌డైరెక్టర్ జనా ప్రసాద్, ఆర్‌అండ్ బి కార్పొరేషన్ డైరెక్టర్ నౌపడ శ్రీనివాసరావు,నగర పంచాయితీ చైర్‌పర్సన్ బంగారు సరోజిని, కౌన్సిలర్ మైపాడ ప్రసాద్, రిటైర్డ్ పిజికల్ డైరెక్టర్ బొమ్మన రామారావు, పోటీల నిర్వాహక కమిటి ప్రతినిధులు పతివాడ శ్రీనివాసరావు, పైడి కోటేశ్వరరావు,బూర సత్తిబాబు క్రీడాకారులు పాల్గొన్నారు.



# కెరీర్‌లోనే భారీ బడ్జెట్ మూవీ

నాగచైతన్య హీరోగా కోలీవుడ్ దర్శకుడు వెంకట్ ప్రభు దర్శకత్వంలో ఎన్‌సి 22 సినిమా రూపొందనున్న సంగతి తెలిసిందే.. ఇది చైతూ



కెరీర్‌లోనే భారీ బడ్జెట్‌తో చేస్తున్న చిత్రం.. ఫస్ బైలింగ్వల్ మూవీ ఇది.. తెలుగు, తమిళ భాషల్లో తెరకెక్కనుంది.. ఇప్పటికే పూజా కార్యక్రమాలతో లాంఛనంగా ఈచిత్రం ప్రారంభమైంది. ఇపుడు రెగ్యులర్ షూటింగ్‌కు రెడీ అవు తోంది.. తాజాగా మేకర్స్ ఈచిత్రా నికి సంబంధించిన షూటింగ్ అప్ డేట్‌ను అందించారు. ఈసినిమాప్రీ ప్రొడక్షన్ పనులు తుది దశకు చేరుకున్నాయని, సెప్టెంబర్ మూడో వారం నుంచి హైదరాబాద్‌లో రెగ్యులర్ షూటింగ్ ప్రారంభిస్తామని నిర్మాతలు తెలిపారు.. ఈ షెడ్యూల్ లో చైతూతో పాటు ఇతర ప్రధాన తారగణంపై కీలక సన్నివేశాలు చిత్రీకరించనున్నట్టు తెలిపారు. ఇది ఒక కమర్షియల్ యాక్షన్ ఎంటర్‌టైనర్‌గా రూపొందిస్తున్నట్టు తెలిపారు. నాగచైతన్య మును పెన్నడూచేయని పాత్రలో కన్పించ నున్నారని చెప్పారు. ఆయన కెరీర్‌లోనే భారీ బడ్జెట్ సినిమా గా ఉండబోతోందని అన్నారు.నాగచైతన్య సరసన యంగ్ బ్యూటీ కృతిశెట్టి హీరోయిన్‌గా నటిస్తోంది. చైతూ ఒక పోలీసు ఆఫీసర్ పాత్రలో కన్పించ నున్నారని అన్నారు. అక్కినేని అభిమానులు కోరుకునే మాస్, యాక్షన్ అంశాలన్నీ ఇందులో ఉంటాయన్నారు. ఈచిత్రానికి యువన్ శంకర్ రాజా సంగీతం అందిస్తున్నారు. అబ్బూరి రవి సంభాషణలు అందిస్తున్నారు. పవన్‌కుమార్ సమర్పణలో శ్రీనివాస సిల్వర్‌స్క్రీన్ పతాకంపై శ్రీనివాస్ చిట్టూరి భారీస్థాయిలోఈచిత్రాన్ని నిర్మించనున్నారు.

# 'అహింస' చిత్రీకరణ పూర్తి

స్టార్స్‌తోపాటు నూతన నటీనటులతో బ్లాక్‌బస్టర్లను అందించగల సామర్థ్యం దర్శకుడు తేజ సొంతం.. ఆయన తన చిత్రాలతో చాలా మంది నటులను పరిచయం చేశారు. వారిలోకొందరు స్టార్లుగా మారారు కూడ.. కంటెంట్‌యే కింగ్ అని, మంచి కంటెంట్ ఉన్న సినిమాలు బాక్సాఫీసు వద్ద అద్భుతాలు సృష్టిస్తాయని చాలా సార్లు ఆయన నిరూపించారు.. తాజాగా ఆయన 'అహింస'



అనే యూత్‌ఫుల్ ఎంటర్‌టైనర్‌తోమరో కొత్త నటుడు అభిరామ్‌ను హీరోగా పరిచయం చేస్తున్నారు.. అన్ని కమర్షియల్ హంగులతో కూడిన కథతో తేజ మార్క్ సినిమా ఇది.. ఆనంది క్రియేషన్స్ పతాకంపై పి.కిరణ్ ఈచిత్రాన్ని నిర్మిస్తున్నారు. గీతిక తివారీ హీరోయిన్‌గా నటిస్తోంది. ఈచిత్రంలో సదా, కమల్ కామరాజు కీలకపాత్రల్లో నటిస్తున్నారు.. సినిమాఫ్రీలుక్ సినిమాపై చాలా క్యూరియాసిటీని పెంచింది.. అహింసలో హై యాక్షన్ ఉంటుందనే అభిప్రాయం ఇచ్చింది.. సినిమా షూటింగ్ పూర్తికావటంతో చిత్ర బృందం ప్రమోషన్స్ కార్యక్రమాలు ప్రారంభించనుంది..ఆర్పీ పట్నాయక్ ఈచిత్రానికి సంగీతం అందించారు. త్వరలో ఈసినిమా విడుదల తేదీని మేకర్స్ ప్రకటించనున్నారు.

# 'చెడ్డీ గ్యాంగ్ తమాషా'

అబుజా ఎంటర్‌టైన్‌మెంట్స్ ప్రై.లి., శ్రీలీల ఎంటర్‌టైన్‌మెంట్స్ సంయుక్త నిర్మాణంలో సిహెచ్ క్రాంతి కిరణ్ నిర్మాతగా, వెంకట్ కళ్యాణ్ దర్శకత్వంలో తెరకెక్కుతున్న చిత్రం చెడ్డి గ్యాంగ్ తమాషా..హీరోగా వెంకట్ కళ్యాణ్, గాయత్రి పటేట్ హీరోయిన్‌గా నటిస్తోంది.. ఈసినిమా





టైటిల్ టీజర్‌ను ప్రముఖ నటుడ సునీల్ విడుదల చేశారు.. ఈసందర్భంగా ఆయన మాట్లాడారు.. అబుజా ఎంటర్‌టైన్‌మెంట్స్ ప్రై.లి. , శ్రీలీల ఎంటర్‌టైన్‌మెంట్స్ సంయుక్తంగా క్రాంతి కిరణ్‌గారి నిర్మాణంలో వెంకట్ కళ్యాణ్ దర్శకుడిగా తెరకెక్కిన ఈచిత్రాన్ని ప్రేక్షకులు థియేటర్లలో చూసి కొత్తవారిని ఎంకరేజ్ చేయాలని, చేస్తారని అనుకుంటున్నట్టు తెలిపారు. నిర్మాత సిహెచ్ క్రాంతి కిరణ్ మాట్లాడుతూ, పోస్ట్ ప్రొడక్షన్ పనులు తుది దశకు చేరుకున్నాయని, త్వరలోనే రిలీజ్ డేట్‌ను ప్రకటిస్తామని తెలిపారు.



# 'గుడ్‌బై'..రిలీజ్‌కు రెడీ

లెజండరీ నటుడు బిగ్‌బి అమితాబ్ బచ్చన్ ప్రధాన పాత్రలో, రష్మిక మందన్న , నీనా గుప్తా, సునీల్‌గ్రోవర్, పావలి గులాటీ కీలకపాత్రల్లోన నటిస్తున్న చిత్రం 'గుడ్‌బై'.. వికాస్ బహల్ దర్శకత్వం వహిస్తున్నారు.. తాజాగా ఈచిత్రానికి సంబందించి ట్రైలర్ రిలీజ్ డేట్‌ను ప్రకటించారు. ఇందులో బిగ్ బీ, రష్మిక తండ్రీకూతుళ్లుగా కన్పిస్తున్నారు. ఉద్యోగం సంపాదించిన రష్మిక మొదటి జీతం పొందటంతో తన కాళ్లమీద తాను నిలబడాలనుకుంటుంది.. ఇకపై తండ్రి నుంచి డబ్బు తీసుకోకూడదు అనుకుంటుంది..తల్లిదండ్రుల వద్ద డబ్బులు అడగటంలో తప్పేంటని, ఆలోచించే ఓ పొసిసివ్ తండ్రి బిగ్‌బి .. ఇవి చిన్న సమస్యలే. కానీ బిగ్‌బి రష్మిక ప్రతి సిల్లీ రీజన్ కోసం గొడవ పడుతుంటారు.వాటిని వినోదభరితంగా హైలెట్ చేశారు. అనుకోకుండా రష్మిక తల్లి పాత్రలో నటించిన నీనా గుప్తా మృతిచెందటంతోతండ్రి కూతురు ఇద్దరూ అంత్యక్రియల గురించి గొడవ పడతారు. అంత్యక్రియల్లో సంప్రదాయాలు , ఆచారాలను పాటించాలని బిగ్‌ఇ పట్టుదల, అయితే రష్మిక అన్ని ఆచారాలను చూసి చిరాకుపడటం కన్పించింది..ఈ సన్నివేశాలను కూడ వినోదభరితంగా మలిచినట్టు కన్పిస్తోంది. అన్నిపనులు పూర్తిచేసి అక్టోబర్ 7న ఈచిత్రాన్ని రిలీజ్ చేస్తు న్నారు.. బాలాజీ మోషన్ పిక్చర్స్, సరస్వతి ఎంటర్‌టైన్‌మెంట్స్ సంయుక్తంగా నిర్మిస్తున్నాయి..




**ఆర్య హీరోగా నటించిన తాజా చిత్రం 'కెప్టెన్'.. ఐశ్వర్యలక్ష్మి, సిమ్రాన్, హరీష్ ఉత్తమన్, కావ్యశెట్టి, గోకుల్ నాథ్ తదితరులు ఇతర తారగణం... శక్తి సౌందర్ రాజన్ దర్శకత్వం వహించారు. థింక్ స్టూడియోస్ అసోసియేషన్‌తో నిర్మాణ సంస్థ ది స్నో పీపుల్ పతాకంపై ఆర్య నిర్మించారు.. సెప్టెంబర్ 8న ఈచిత్రం విడుదల కానుంది.. తెలుగులో ఈసినిమాను శ్రేష్ఠ్ మూవీస్ ద్వారా ప్రముఖ నిర్మాత, డిస్ట్రిబ్యూటర్, హీరో నితిన్ తండ్రి సుధాకర్‌రెడ్డి విడుదల చేస్తున్నారు. ఈసందర్భంగా హైదరాబాద్‌లో హీరో ఆర్య మీడియాతో మాట్లాడారు.**

**కెప్టెన్.. కథ మీదగ్గరకు ఎలా వచ్చింది..? విన్న తర్వాత మీ స్పందన ఏంటి?**

శక్తి సౌందర్ రాజన్ దర్శకత్వంలో నేను టెడ్డీ సినిమా చేశాను. ఆ సినిమా తర్వాత కెప్టెన్ కథతో ఆయన నా వద్దకు వచ్చారు. బహుశా.. వేరే దర్శకుడు ఈ కథ చెప్పి ఉంటే నేను చేసేవాడిని కాదు.ఆల్‌రెడీ శక్తితో పనిచేసి ఉండటం, ఆయనకు విఎఫ్ ఎక్స్ పై అవగాహన ఉండటంతోఓకే చెప్పాను. ఫస్ట్ ఐడియా విన్నాక ఏడాది పాటు ప్రీ ప్రొడక్షన్ వర్క్ చేశాం.. ఆర్మీ నేపథ్యంలో సినిమా ఉంటుంది.. సాధారణంగా ఆర్మీ నేపథ్యం అనగానే. పాకిస్థాన్ లేదా తీవ్రవదాఉలతో ఫైట్ ఉంటుంది. కానీ మా సినిమాలో ఒక వింత జీవి ఉంటుంది.మనుషులకు ఎలాంటి ప్రమాదం ఉంది? దాన్ని ఏం చేశాం. అనేదే సినిమా.

**ఇపుడు తెలుగు, తమిళం అని డిఫరెన్స్‌లు లేవు.**



**కెప్టెన్ షూటింగ్ చేసేటపుడు ప్రొడ్యూస్ చేసేటపుడు మీకు ఛాలెంజింగ్ అన్పించిన విషయాలు ఏంటి?**

విఎఫ్‌ఎక్‌స వర్క్స ..ఇటువంటి సినిమాలు హాలీవుడ్‌లో వచ్చాయి.. మన విఎఫ్‌ఎక్స్ వర్క్‌ను అక్కడి సినిమాలతో పోలుస్తారు. మనకి బడ్జెట్ లేదు కాబట్టి ఆ స్థాయిలో చేయలేకపోయామని చెప్పలేం. అందుకని ఆ విసయంలో చాలా ప్రీ ప్రొడక్షన్ వర్క్ చేశాం. ఇపుడు మన ఇండియాలో కూడ మంచి టెక్నీషియన్లు ఉన్నారు. వాళ్లు చాలా బాగా చేశారు. నటుడిగా ఛాలెంజింగ్ అంటే. క్లైమాక్స్ పార్ట్ షూట్ చేయటం కానీ ఊహించుకుని షూటింగ్ చేయాలి.. ఇంకొక విషయం ఏంటంటే.. భూమికి వంద అడుగుల ఎత్తులో, నీటిలో 20 అడుగులు లోతులో సన్నివేశాలు ఉన్నాయి. అవి షూటింగ్ చేయటానికి కష్టపడ్డాను..ఆ మూడు రోజులు కష్టపడ్డాను..

**కెప్టెన్..కు సీక్వెల్ ఉంటుందా?**

టెడ్డీ సిఇమా చివర్లో టెడ్డీ కన్ను తెరుస్తుంది కదా..అ లా ఈసినిమాలో కూడ సీక్వెల్ చేసే విధంగా చిన్న హింట్ ఇచ్చాం.. కెప్టెన్ మంచి విజయం సాధిస్తే తప్పకుండా సీక్వెల్ ఉంటుంది..

**మళ్లీ తెలుగులో ఎపుడు చేస్తారు?**

అవకాశం వస్తే తెలుగులో చేయటానికి నేను ఎపుడూ రెడీ. ఇపుడు తెలుగు, తమిళం అని డిఫరెన్స్‌లు లేవు.. మన దగ్గర కొరియన్ టివి సీరియల్స్ కూడ చాలా మంది పిల్లలు చూస్తున్నారు. అందువల్ల మంచి సినిమా తీస్తే అందరూ చూస్తారు

**ప్రస్తుతం చేస్తున్న సినిమాలు, ఇతర ప్రాజెక్టులు?**

సిద్ధార్థ్ 'గృహం' తీసిన మిలింద్ రావు దర్శకత్వంలో అమెజాన్ కోసం 'విలేజ్' వెబ్‌సిరీస్ చేశా..షూటింగ్ పూర్తయింది.. నెక్ట్స్ ఇయర్ రిలీజ్ కావచ్చు.. కార్తీ హీరోగా విరుమాన్ తీసిన ముత్తయ్య దర్శకత్వంలో ఒక సినిమా చేస్తున్నారు. కథలు వింటున్నాను. ఓకే అయ్యాక చెబుతా..

**మీకు డ్రీమ్ రోల్స్ ఏమైనా ఉన్నాయా?**

డ్రీమ్ రోల్ ఏదీ లేదు.. నా దగ్గరకు వచ్చిన క్యారెక్టర్‌ను పర్ఫెక్ట్‌గా చేయాలని అనుకుంటున్నాను.. ఒకవేళ ఆ క్యారెక్టర్‌కు మరొకరు సూట్ అవుతారని అనుకుంటే ఆ విషయం చెబుతాను.. కాగా మాళవికా ఆవినాష్, గోకుల్ ఆనంద్, భరత్ రాజ్ , ఆదత్యామీనన్, సురేష్ మీనన్ తదతరులు నటించిన ఈచిత్రానికి కె.మాధవన్ ఎగ్జిక్యూటివ్ నిర్మాతగా వ్యవహరిస్తున్నారు.

# రొమాంటిక్ ఎంటర్‌టైనర్...

నైట్రోస్టార్ సుధీర్‌బాబు, కృతిశెట్టి, మోహనకృష్ణ ఇంద్రగంటి, మైత్రీ మూవీ మేకర్స్, బెంచ్‌మార్క్ స్టూడియోస్ పతాకంపైరూపొందిన చిత్రం 'అ అమ్మాయి గురించి మీకు చెప్పాలి' ఈచిత్రం ట్రైలర్‌ను సూపర్‌స్టార్ మహేష్‌బాబు లాంచ్ చేశారు. కాగా ఈచిత్రం రొమాంటిక్ ఎంటర్‌టైనర్‌గా రాబోతోంది.. నిర్మాతలు బి.మహేంద్రబాబు, కిరణ్ బళ్లపల్లి బెంచ్‌మార్క్ స్టూడియోస్‌పై మైత్రీ మూవీ మేకర్స్‌తో కలిసి ఈచిత్రాన్ని నిర్మిస్తున్నారు. గాజులపల్లి సుధీర్‌బాబు సమర్పిస్తున్నారు.. ఈచిత్రంలో



డార్లింగ్ బ్యూటీ కృతిశెట్టి హీరోయిన్‌గా నటిస్తోంది. ఇప్పటికే విడుదలైన టీజర్, పాటలు సినిమాపై మంచి అంచనాలు పెంచాయి. మంగళవారం సూపర్‌స్టార్ మహేష్‌బాబు ఈసినిమా థియేట్రికల్ ట్రైలర్‌ను విడుదల చేసి యూనిట్‌కు శుభాకాంక్షలు తెలిపారు. ట్రైలర్‌ను గమినిస్తే, వృత్తిరీత్యా డాక్టర్ అయిన కృతిశెట్టి సినిమాలో నటించటానికి అంగీకరించటం, సక్సెస్‌ఫుల్ ఫిల్మ్‌మేకర్ సుధీర్‌బాబు ఆమె నిర్ణయంతో సంబరంలో ఉన్నట్టుగా ట్రైలర్ ప్రారంభమైంది. సుధీర్‌బాబు యంగ్ ఫిల్మ్ మేకర్‌గా చార్మింగ్‌గా కన్పించారు. భావోద్వేగాలను కూడ అద్భుతంగా చూపించారు. నటిని కావాలని తపన పడే అమ్మాయిగా కృతిశెట్టి అందంగా ఉంది.. ఆమెపాత్ర కథపై ఆసక్తి పెంచుతోంది.. వీరిద్దరి మధ్య కెమిస్ట్రీ అద్భుతంగా కుదిరింది.. అవసరాల శ్రీనవాస్, వెన్నెల కిశోర్, రాహుల్ రామకృష్ణ, శ్రీకాంత్ అయ్యంగార్, కళ్యాణి నటరాజన్ ఇతర ముఖ్యపాత్రల్లో నటిస్తున్నారు. సెప్టెంబర్ 16న ఈచిత్రం ప్రేక్షకుల ముందుకు రాబోతోంది..

# అలరించనున్న 'శాకిని డాకిని'

సురేష్ ప్రొడక్షన్స్, గురు ఫిలిమ్స్, క్రాస్ పిక్చర్స్‌బ్యానర్లపై సౌత్ కొరియా యాక్షన్ కామెడీ చిత్రం మిడ్‌నైట్ రన్నర్స్‌కు అధికారిక రీమేక్‌గా నిర్మాతలు డి.సురేష్‌బాబు, సునీత తాటి, హ్యున్వూ థామస్ కిమ్ సంయుక్తంగా నిర్మిస్తున్న చిత్రం శాకిని డాకిని.. విడుదలకు సిద్ధమవుతోంది.. రెజీనా కసాండ్రా, నివేదా థామస్ ప్రధాన పాత్రలు పోషిఉన్న ఈ చిత్రాన్ని టాలెంటెడ్ డైరెక్టర్ సుధీర్ వర్మ దర్శకత్వం వహిస్తున్నారు.శాకిని డాకిని సెప్టెంబర్16న థియేటర్లలో విడుదల కానున్న నేపథ్యంలో చిత్ర యూనిట్ మీడియాతో మాట్లాడింది.. రెజీనా మాట్లాడుతూ, ఈచిత్రం కొరియన్



చిత్రానికి రీమేక్ అన్నారు. తెలుగు నేటివిటీకి తగ్గట్టు అద్భుతంగా మలిచామన్నారు.. ఈసినిమా తన కెరీర్‌లోనే ఒకమైలు రాయిగా ఉంటుందన్నారు. యాక్షన్ కామెడీ తపాటు సమాజానికి మంచి సందేశం ఉంటుందన్నారు. ఇద్దరు హీరయిన్లు ఉండటం కచ్చితంగా కొత్తగా ఉందన్నారు. నివేదా థామస్ మాట్లాడుతూ, ఈ కథ చర్చల్లో పాల్గొన్నపుడే మంచి విజయం సాధిస్తుందని నమ్మకం కలిగిందన్నారు.. టీజర్‌కు అద్భుమత్తైన స్పందన రావటం ఆనందంగా ఉందన్నారు. సునీతతాటి మాట్లాడుతూ, ఈచిత్రంలో ఇద్దరు మహిళా ట్రైనీ పోలీసులు ఒక క్రైమ్‌ని డీల్‌చేస్తారనేది కథ అన్నారు.ఈ కథ మొదటి నుంచి చాలా బాగా నచ్చిందన్నారు. సెప్టెంబర్ 16న సినిమాను విడుదల చేస్తున్నామన్నారు. అందరికీ నచ్చుతుందనే నమ్మకం ఉందన్నారు.

# 'కృష్ణ వ్రింద విహారి' సాంగ్

యంగ్ హీరో నాగశౌర్య తాజా చిత్రం కృష్ణ వ్రింద విహారి... ఈచిత్రానికి అనీష్ ఆర్ కృష్ణ దర్శకత్వం వహిస్తున్నారు.. ఐరా క్రియేషన్స్ నిర్మిస్తోంది.. నాగశౌర్యకు జోడీగా షిర్లీ సెటియా నటిస్తోంది.. ప్రస్తుతం సినిమాప్రమోషన్స్ జోరుగా సాగు తున్నాయి.. సోమవారం ఈచిత్రం నుంచి ' తారా నా తార..' అనే ఫన్ నంబర్ విడుదలైంది.. మహతి స్వరసాగర్ సంగీతం అందించారు.. హైదరాబాద్ నైట్‌విజువల్స్, లీడ్ పెయిర్ మధ్య కెమిస్ట్రీ చాలా బాగా కుదిరింది..




# రామ్‌కు తండ్రి పాత్రలో బాలీవుడ్ హీరో!



ప్రముఖ యాక్షన్ డైరెక్టర్ బోయపాటి శ్రీను, హీరో రామ్ కాంబినేషన్‌లోఓ పాన్ ఇండియా మూవీ గురించి ఓ సమాచారం బయటకు వచ్చింది. ఈ సినిమాను హిందీలో కూడ డైరెక్ట్గు రిలీజ్ చేయనున్నారని తెలిసింది. ఈ క్రమంలో ఇపుడు ఈచిత్రంలో ఓ కీలక పాత్ర కోసం బాలీవుడ్ స్టార్ నటుడు అనిల్‌కపూర్‌ను సంప్రదించారట, అనిల్ కపూర్ రామ్‌కు తండ్రి పాత్ర గురించి తెలిసింది.. తండ్రి,కొడుకు మధ్య సాగే ఎమోషనల్ యాక్షన్ డ్రామాగా ఈచిత్రం ఉండబోతోందని తెలిసింది.. ఈచిత్రంలో తండ్రి పాత్ర చాలా కీలకంగా ఉంటుంది. అందుకనే అనిల్ కపూర్ కూడ ఈపాత్ర చేయటానికి ఆసక్తిగా ఉన్నారని తెలిసింది.. కాగా ఈచిత్రంలో రామ్ డబుల్‌రోల్‌లో కన్పిస్తారని సమాచారం.. ఆయనకు సరిపడా కొత్త స్టోరీతో బోయపాటి ఈచిత్రాన్ని ప్లాన్ చేస్తున్నారని తెలిసింది.

# పచ్చి బఠాణీ వంటకాలు



## పచ్చి బఠాణీ కట్‌లెట్

**కావలసినవి :** సగ్గుబియ్యం- ఒక కప్పు, పచ్చి బఠాణీలు - అరకప్పు, బొంబాయి రవ్వ - ఒక కప్పు, జీలకర్ర పావు టీ స్పూను, సోడా - చిటికెడు, ఉల్లితరుగు - అర కప్పు, పచ్చి మిర్చి ముద్ద - తగినంత, అల్లం వెల్లుల్లి ముద్ద - తగినంత, నూనె -తగినంత , ఉప్పు-తగినంత, ఉడికించిన బంగాళ దుంప ముద్ద - అర కప్పు, కొత్తిమీర - తగినంత

**తయారీ :** సగ్గు బియ్యంలో నీళ్లు పోసి శుభ్రంగా కడిగి, ఒంపేసి, సగ్గు బియ్య మునిగేవరకు మంచి నీళ్లు పోసి గంటసేపు నాన బెట్టాక, నీళ్లు వడబోయాలి. బఠాణీలను తగినన్ని నీళ్లలో గంటసేపు నానబెట్టాక, నీళ్లు తీసేసి, మిక్సీలో వేసి కచ్చాపచ్చాగా చేయాలి. బొంబాయి రవ్వలో సగ్గుబియ్యం + బఠాణీ ముద్ద, బంగాళదుపం ముద్ద వేసి బాగా కలిపి, నూనె తప్ప మిగతా పదార్థాలన్నీ వేసి పకోడీల పిండిలా కలపాలి. స్టౌ మీద పెనం వేడయ్యాక, తడి వస్త్రం మీద ఈ మిశ్రమాన్ని చిన్న ఉండగా పెట్టి కట్‌లెట్ సైజులో ఒత్తి, పెనం మీద వేసి రెండు వైపులా నూనె వేసి బాగా కాలాక, తేసేసి, ఉల్లిపాయ ముక్కలతో కలిపి తింటే బాగుంటుంది.

## పచ్చి బఠాణీ ఖీర్

**కావలసినవి :** పచ్చి బఠాణీలు - ఒక కప్పు, కోవా - అరకప్పు, ఆనపకాయ తురుము - ఒక కప్పు, పంచదార - ఒక కప్పు, పచ్చి కొబ్బరి తురు ము - పావు కప్పు, నెయ్యి - 3 టీ స్పూన్లు, పాలు - 5 కప్పులు, జీడిపప్పు+ బాదం పప్పులు-గుప్పెడు, ఎండు ద్రాక్ష-15, ఏలకుల పొడి- చిటికెడు, కర్బూజి గింజలు-టీ స్పూను



**తయారీ :** పచ్చిబఠాణీలను గంటసేపు నానబెట్టి, ఉడికించి మెత్తగా గ్రైండ్ చేసి పక్కన ఉంచాలి. అనపకాయ తురుముకి కొద్దిగా పాలు జత చేసి, కుకర్‌లో ఉంచి, ఒక విజల్ రాగానే దించేయాలి. స్టౌ మీద బాణలి వేడయ్యాక నెయ్యి వేసి కరిగిన తర్వాత పచ్చి బఠాణీ ముద్ద వేసి పది నిమిషాలపాటు ఆపకుండా కలు పుతుండాలి. ఆనపకాయ తురుము జతచేసి ఐదు నిమిషాలు కలిపి ఆ తరు వాత కోవా, పాలు, పంచ దార వేసి బాగా కలపాలి. ఏలకుల పొడి, డ్రైఫ్రూట్ జత చేసి, బాగా కలిపి రెండు నిమిషాలు ఉంచి దించేయాలి. వేడివేడిగా తింటే రుచిగా ఉంటుం ది. ఎండాకాలం ఫ్రిజ్ లో ఉంచి చల్లగా తింటే హాయిగా ఉంటుంది.

## పచ్చి బఠాణీ పరోఠా



**కావలసినవి :** గోధుమ పిండి-3 కప్పులు, పచ్చి బఠాణీలు - ఒక కప్పు, పచ్చి మిర్చి ముద్ద - తగినంత, నువ్వులు - అరటీ స్పూను, నూనె -తగినంత, కొత్తిమీర, కరివేపాకు-తగినంత, నెయ్యి-టీస్పూను, జీలకర్ర- అరటీ స్పూను, ఉప్పు-తగినంత

**తయారీ :** పచ్చి బఠాణీలను గంటసేపు నానబెట్టి, కుక్కర్‌లో ఉంచి ఒక విజల్ వచ్చాక దించే యాలి. చల్లారాక మెత్తగా గ్రైండ్ చేయాలి. గోధుమ పిండికి పచ్చి బఠాణీ ముద్ద జత చేసి, నూనె తప్ప మిగ తా పదార్థాలన్నీ వేసి బాగా కలిపి, నీళ్లు వేస్తూ చపాతీ పిండిలా కలిపి, అరగంటసేపు నాననివ్వాలి. ఉండలు చేసుకుని చపాతీ మాదిరిగా ఒత్తాలి.
పెనం మీద వేసి రెండు వైపులా నూనె వేస్తూ, కాల్చాలి. పెరుగుతో తింటే రుచిగా ఉంటాయి.

## పచ్చి బఠాణీ రైస్

**కావలసినవి:** బాస్మతి బియ్యం - 2 కప్పులు, పచ్చి బఠాణీ - అరకప్పు, టొమాటో తరుగు - ఒక కప్పు, బంగాళ దుంప ముక్కలు - ఒక కప్పు, ఉల్లి తరుగు - అరకప్పు, పచ్చి మర్చి తరుగు - టీ స్పూను, పసుపు - అర టీస్పూను, అల్లం వెలులల్లి ముద్ద - అర టీ స్పూను, ధనియాల పొడి అర టీస్పూను,



మిరపకారం - ఒక టీస్పూను, ఉప్పు - తగినంత.

**తయారీ :** స్టౌమీద బాణలిలో నూనె వేసి కాగాక, గరం మసాలా, అల్లం వెల్లుల్లి ముద్దవేసి వేయించాలి. ఉల్లి తరుగు జత చేసి బంగారు రంగులోకి వచ్చేవరకు వేయించి, కొద్దిసేపు మూత ఉంచి తీసేయాలి. పచ్చిమిర్చి తరగుగు, బంగాళదుపం ముక్కలు జత చేసి మరోమారు వేయించాలి. టొమాటో తరుగు జతచేసి ముక్కలు మెత్తబడే వరకు వేయించి, కొద్దిసేపు మూత ఉంచి తీయాలి. పసుపు, మిరపకారం జత చేసి మరోమారు కలపాలి. ఉప్పు, ధనియాల పొడి జతచేసి బాగా కలిపాక, పుదీనా ఆకులు జతచేసి మరోమారు కలపాలి. వచ్చి బఠాణీ జతచేసి అన్నీ బాగా కలిసేలా కలియ బెట్టాలి. మూత ఉంచి సన్నని మంట మీద రెండు నిమిషాలు ఉడికించి మూత తీసేయాలి. తగినన్ని నీళ్లు జత చేసి మరిగించాక, కడిగిన బియ్యంవేసి కలియబెట్టి, ఉడికించిదింపేయాలి. కొత్తిమీరతో అలంకరించి వేడివేడిగా అందించాలి. ❑

# చేప చర్మంతో అంతర్జాతీయ వ్యాపారం !



చేప చర్మంతో యాక్సెసరీసా? మొదటి సారి దీని గురించి విన్నప్పుడు **మయూర** కూడా ఇలా, ఆశ్చర్యపోయింది. తర్వాత దీని గురించి తెలుసుకుని, వ్యాపారం ప్రారంభించింది. ఇప్పుడామె ఉత్పత్తులు దేశవిదేశాల్లో అమ్ముడవడమే కాదు.. ఫ్యాషన్ వీక్‌ల్లోనూ మెరుస్తున్నాయి ఆ విశేషాలేంటో తెలుసుకుందాం..

2015.. మయూరా షా ఐస్‌ల్యాండ్‌లో ఉద్యోగం చేస్తోంది. ఆఫీసులో థాంక్స్ గివింగ్ ఈవెంట్! తోటి ఉద్యోగులు, స్నేహితులకు బహుమతుల కోసం స్థానిక మార్కెట్‌కి వెళితే అక్కడో బ్రేస్‌లెట్ ఆమెను ఆకర్షించింది. లెదర్‌లా ఉంది కానీ కాదు. అదే విషయాన్ని షాపు యజమానితో అంటే.. అది సాల్మన్ చేప చర్మంతో చేసిందన్నాడు. దాంతో తయారు చేసిన కొన్ని రకాల పర్సులు, బ్యాగులూ చూపించాడు. అవి ఆమెకు ఆశ్చర్యం కలిగించాయి. పూర్తిగా తెలుసుకోవాలనిపించి పరిశోధించింది. ఈ విధానాన్ని ఇక్కడ దశాబ్దాలుగా ఉపయోగిస్తున్నారని తెలిసింది. దాన్నే మన దేశంలోనూ ఎందుకు పరిచయం చేయకూడదు అనిపించిందామెకు. మయూరది



మహారాష్ట్రలోని సోలాపూర్. ఇంజినీరింగ్ అయ్యాక ఉద్యోగం కోసం ఐస్‌ల్యాండ్ వెళ్లింది. 'లెదర్ అంటే అప్పటివరకూ నాకు తెలిసింది జంతువుల చర్మమే. పైగా వీటి ప్రాసెసింగ్‌కి రసాయనాలు వాడాల్సి ఉంటుంది. చేప చర్మం సస్టెయినబుల్, రసాయనాల ప్రమేయం ఉండదు. ఇంకా పర్యావరణహితం, మన దేశంలోనూ దీన్ని పరిచయం చేయాలని.. ఉద్యోగానికి రాజీనామా ఇచ్చి 2018లో 'మయూ'ని చెన్నైలో ప్రారంభించా. చేపల ప్రాసెసింగ్ యూనిట్లతో ఒప్పందం చేసుకుని చిన్న చిన్న ఆక్సెసరీలు, పర్సులు, హ్యాండ్ బ్యాగులు తయారు చేయడం ప్రారంభించా. చర్మం స్థిరంగా, గట్టిగా ఉండదు. పైగా చిన్నచిన్నవే తప్ప పెద్దవాటిని తయారు చేయలేకపోవడం వంటి సమస్యలు ఎదుర్కొన్నా పరిష్కారంగా చేప చర్మాల్ని ఒకదానితో ఒకటి జతచేస్తూ వెళ్లాం. దీంతో కావాల్సిన పరిమాణంలో తయారు చేసే వీలు దొరికింది. ఈ చర్మం కావాల్సిన పద్ధతిలో స్థిరంగా ఉండటానికి సస్టెయినబుల్ ఫిల్లర్ బోర్డులను సిద్ధం చేసుకున్నా. జీరో వేస్ట్ విధానాన్ని అనుసరిస్తున్నా. తయారీలో వృథా అయ్యే వాటిని ఎరువుగా మారుస్తున్నాం. కాలుష్య రహిత ఉత్పత్తులుగానూ మావి గుర్తింపు పొందాయి. అందుకే మా ఉత్పత్తులు మన దేశంలోనే కాదు..యూరప్, అమెరికాల్లోనూ గుర్తింపు తెచ్చుకున్నాయి' అని ఆనందంగా చెబుతోంది మయూరా.

లెదర్ ఉత్పత్తుల తయారీ అనగానే మగవాళ్లే గుర్తొస్తారు. దాన్నీ మార్చాలనుకొని తన సంస్థలో 90 శాతం మహిళలకే అవకాశమిస్తోంది. ఎంత కాలుష్య రహితమైనా చేపా జీవే అని ఆలోచించే వారికోసం వీగన్ ఉత్పత్తులపైనా దృష్టిపెట్టింది. అందరూ త్వరగా మట్టిలో కలిసిపోయే వాటికి ప్రాధాన్యమిస్తే కాలుష్యాన్ని తగ్గించొచ్చని హితవు పలుకుతోంది. ❑

# ఇవి తింటే.. బరువు తగ్గొచ్చు



శరీరంలో క్యాలరీలు పెరగాలంటే ప్రత్యేకంగా ఆహారం తీసుకుంటాం. కొన్ని రకాల ఆహారంతో క్యాలరీలు తగ్గుతాయంటున్నా నిపుణులు. ఈ నెగెటివ్ క్యాలరీ ఫుడ్.. రెండు రకాలు.. క్యాలరీలు రెండు రకాలు. ఆహారం ద్వారా పెరిగే క్యాలరీల్లో మొదటి రకంలో పోషక గుణాలు తక్కువగా ఉండి బరువును మాత్రమే పెంచడానికి సహకరిస్తాయి. రెండో రకంలో పీచు, నీరు అత్యధికంగా ఉంటాయి. ఇవి జీర్ణం కావడానికి ఎక్కువ శక్తి అవసరం. శరీరానికి వచ్చే క్యాలరీల కన్నా జీర్ణమవడానికి ఎక్కువ ఖర్చు అవుతాయి. ఈ నెగెటివ్ క్యాలరీ ఫుడ్ మాత్రమే బరువు సమస్యను దూరంగా ఉంచుతుంది.

**ఆకుకూరల్లో..** సెలరీ ఆకు కూరలో పీచు ఎక్కువ. ఎ,సి విటమిన్లు, ఫోలేట్ పుష్కలం. జీర్ణం కావడానికి ఎక్కువ శక్తి ఖర్చు అవుతుంది. తద్వారా శరీరం అతితక్కువ క్యాలరీలు పొందు తుంది. అలాగే బ్లూ, స్ట్రా, రాస్‌బెర్రీస్‌ను అరకప్పు తీసుకుంటే వీటిలోని తక్కువస్థాయి గ్లైసెమిక్ ఇండెక్స్ (జిఐ), ప్రొటీన్లు క్యాలరీలను పెంచవు. వీటిలోని యాంటీ ఆక్సిడెంట్లు క్యాన్సర్ కారకాలను దరిచేరనివ్వవు.

**కాయగూరలు..** పీచు, పొటాషియం, సి విటమిన్, లైకోపిన్ యాంటీ ఆక్సిడెంట్లు ఉండే టొమాటోతో బరువు తగ్గొచ్చు. క్యారట్‌లో పీచు అధికం, తక్కువ తీసుకున్నా కడుపు నిండినట్టుంది. ఎక్కువ ఆకలి వేయదు. బ్రకలీలోని క్యాల్షియం, ఫాస్ఫరస్, విటమిన్ కె.ఐరన్ ఎముకలను ఆరోగ్యంగా ఉంచుతాయి. ఐరన్, ఫోలిక్ యాసిడ్ రక్తహీనత రాకుండా కాపాడతాయి. మెదడును చురుకుగా ఉంచుతాయి. ముఖ్యంగా బరువు సమస్యను దూరం చేస్తుంది. కీరదోసలో నీటిశాతంతోపాటు విటమిన్లు, ఖనిజాలు, పీచు ఎక్కువ. ఇది జీర్ణమవడానికి అధిక శక్తి అవసరం.

**పండ్లు :** పెచ్చుకాయలో నీటిశాతం ఎక్కువ ఎ, బి6, సి విటమిన్లు లైకోపిన్ ఉండా వ్యాధి నిరోదక శక్తిని పెంచుతాయి. హృద్రోగాలను దరి చేరనివ్వదు. రక్తపోటును అదుపులో ఉంచుతుంది. రక్తహీనతను తగ్గిస్తుంది. ❑

## చెలి చిట్కా

కళ్ల కింద నలుపు పోవాలంటే గులాబీ నీళ్లలో నలుపుదనాన్ని తగ్గించే గుణాలున్నాయి. ఇందులోని యాంటీ ఆక్సిడెంట్లు చర్మపు కణాలను గట్టిగా ఉంచడమే కాక, చర్మానికి నిగారింపునూ ఇస్తాయి. అందుకే రోజూ గులాబీ నీళ్ల కళ్ల చుట్టూ రాస్తూ ఉండాలి. ఇలా రోజుకు రెండుసార్లు చేస్తే సరిపోతుంది. ❑



ఏదైనా వేడుకకు హాజరు కావాలంటే అప్పటికప్పుడు ముఖాన్ని మెరిసేలా చేసేశక్తి అవిశగింజల జెల్‌లో ఉంది. ఇంట్లోనే నిమిషాల్లో తయారు చేసుకోగలిగే ఈ జెల్‌తో మ్యాజిక్ ఎలా చేయొచ్చో తెలుసుకుందాం.

**తయారీ :** పావుకప్పు అవిశగింజలకు రెండు కప్పుల నీటిని కలిపి పదినిమిషాలు ఉడికించాలి. చాల్లారాక చిక్కగా వచ్చిన జెల్‌ను విడిగా వడకట్టి పొడి సీసాలో భద్ర పరచుకోవాలి. దీన్ని అవిశగింజ లను మిక్సీలో మెత్తగా పొడిగా చేయాలి. ఇందులో జెల్‌ను రెండు చెంచాలు వేసి పేస్టులా చేసుకొని ముఖానికి పట్టించాలి. మృదువుగా 5 నిమిషాలు మర్దనా చేసి కడిగేస్తే చాలు. చర్మ రంధ్రాల్లోని మురికి పోతుంది.

# ముఖ చర్మంపై మ్యాజిక్



ఫ్రిజ్‌లో పెట్టుకుని వారం పాటు వినియోగించుకోవచ్చు.

**మొదటి దశలో ..** ముఖాన్ని శుభ్రపరచుకున్నాక రెండు చెంచాల ఆవిశ జెల్‌ను తీసుకుని, చెంచా తేనె/పాలు వేసి, అప్లై చేసి, మర్దన చేయాలి. తర్వాత చల్లనినీటితో కడిగేయాలి. దీంతో చర్మంపై మురికి పోతుంది.

**రెండో దశలో..** స్క్రబ్బింగ్ కోసం రెండు చెంచాల

**మూడో దశలో ..** చర్మ రంధ్రాలను మూయడానికి ఓ గిన్నెలో చెంచా జెల్‌ను తీసుకోవాలి. దీనికి సమాన పరిమాణంలో గ్లిజరిన్/కలబంద గుజ్జు/రోజ్‌వాటర్‌ను కలపాలి. ఈ మిశ్రమాన్ని ముఖానికి మృదువుగా రాసి మర్దన చేయాలి. దీంతో చర్మం బిగుతుగా మారుతుంది.

**నాలుగువ దశలో..** రెండు చెంచాల గోధుమపిండికి సరిపడినంత జెల్ వేసి మెత్తని పేస్టులా చేసుకోవాలి. దీన్ని ముఖానికి పట్టించి అయిదు నుంచి పది నిమిషాలు ఆరనివ్వాలి. ఆ తర్వాత చేతివేళ్లను తడిచేశౌసుకుని మృదువుగా మర్దనా చేసి, చల్లని నీటితో శుభ్రం చేసుకుంటే మెరిసే మోము మీ సొంతమవుతుంది. నలుగురిలోనూ మిమ్మల్ని ప్రత్యేకంగా కనిపించేలా చేస్తుంది. ❑

# చిన్న పొరపాట్లతో.. పెద్ద అనారోగ్యం


ఉరుకుల పరుగుల జీవితంలో పడి ఆరోగ్యానికి సంబంధించిన కొన్ని పొరపాట్లు చేస్తుంటాం. వీటితో జ్ఞాపక శక్తి క్రమంగా తగ్గిపోవడం, మెదడు కణజాలం దెబ్బతినడం, అల్జీమర్ లాంటి సమస్యలు ఉత్పన్నం కావొచ్చు. కొన్ని అలవాట్ల వల్ల మెదడు, శరీరం రెండూ దెబ్బ తినే ప్రమాదం ఉంది. మరి ఆ అల వాట్లు ఏంటో, వాటిని ఎలా నియంత్రించు కోవాలో చూద్దామా.

**అల్పాహారం :** మనలో చాలామంది ఉదయం అల్పా హారం తినరు. ఇలా చేయడం వల్ల రక్తంలో చక్కెర స్థాయులు పడిపోతాయి. దాంతో మెదడుకు కావాల్సిన పోషకాలు అందవు. ఫలితంగా మెదడు అభివృద్ధి, అది చేసే పనుల్లో ఆటంకాలు ఏర్పడతాయి.

**తీపి :** కొందరు తీపి పదార్థాలు అతిగా తింటుంటారు. అధికంగా తీపి తింటే మెదడుపై తీవ్ర ప్రభావం పడుతుంది. ఊబకాయం, మధుమేహం, చర్మ సంబంధ, ఇతర అనారోగ్య సమస్యలు చుట్టుముడతాయి.

**శారీరక శ్రమ :** ఒకే చోట ఎక్కువ గంటలు కూర్చొని ఉండటం వల్ల మెదడు స్తబ్దుగా మారి పోతుంది. ఒత్తిడి పెరుగు తుంది. వీటిని ఆపా లంటే రోజూ తప్పనిసరిగా ఓ అరగంట యోగా లేదా వ్యాయామం చేయాలి. దీంతో మెదడు ప్రశాంతంగా, ఆరోగ్యంగా ఉంటుంది. మెదడు కణాలు ఆరోగ్యంగా ఉన్నప్పుడు అది చక్కగా పనిచేస్తుంది.


**నిద్రలేమి:** రాత్రి నిద్ర పోయాక మన శరీరం మరమ్మతులు చేసుకుంటుదని నిపుణులు చెబుతారు. దీంతో తర్వాత రోజు మెదడు బాగా పని చేస్తుంది. ఆందోళనలు తగ్గుతాయి. నిద్రలేమితో వ్యక్తులు అలసిపోతారు. బలహీనపడతారు. రోజంతా నిరుత్సాహంగా ఉంటారు. చేసే పనిపై శ్రద్ధ పెట్టలేరు. అంతేకాదు నిద్రలేమి వల్ల మెదడు, గుండెకు సంబంధించిన జబ్బులు వస్తాయి. కాబట్టి రోజుకు ఏడెనిమిది గంటలు నిద్ర పోవాల్సిందే. ❑



# నెలసరి బాధకు జామ

అన్ని కాలాల్లోనూ చవకగా దొరికే పోషకాల పండు జామ. నెలసరి సమస్యలకు, గర్భిణులకు జామ చేసే మేలెంతో.. మరిన్ని ప్రయోజనాలు తెలుసుకుందామా !


- ఈ పండు, ఆకుల్లో... విటమిన్ సి, లైకోపిన్, యాంటీ ఆక్సిడెంట్లు విరివిగా లభిస్తాయి. ఇవి క్యాన్సర్ కణాల వృద్ధిని అడ్డుకుంటాయి. వ్యాధి నిరోధక శక్తి తక్కువగా ఉండేవారు రోజూ ఓ పండు తింటే ఎంతో మేలు.
- జామకు ఇన్సులిన్ రెసిస్టెన్స్ గుణం ఉంది. రక్తంలో చక్కెర స్థాయుల్నీ సమన్వయం చేసే శక్తి ఎక్కువ. అందుకే వీలైతే వీటి ఆకుల్నీ తినండి.
- నెలసరి సమయంలో చాలా మంది మహిళలు డిస్మెనోరి యాతో బాధ పడుతుంటారు. వీరు జామ ఆకులు, పండ్లను తరచూ తింటుంటే.. సమస్య దూరమవుతుంది. వీటిలోని మెగ్నీ షియం ఇతర పోషకాలను శరీరం సరిగా స్వీకరించేలా సాయ పడు తుంది. పీచు జీర్ణ ప్రక్రియను మెరుగు పరుస్తుంది. సోడియం, పొటాషియం నిల్వలు.. రక్తపోటుని అదుపులో ఉంచుతాయి.
- జామ ఉండే విటమిన్ 'ఎ' కంటి చూపుని మెరుగుపరుస్తుంది. క్యాటరాక్ట్ సమస్య రాకుండా అదుపు చేస్తుంది. ఇందులో గర్భిణులకు మేలు చేసే ఫోలిక్ యాసిడ్ కూడా ఎక్కువే. ❑



# పార్వతీదేవి ముద్దుల తనయుడు

గణనాధుడు విశ్వ శాంతి స్వరూపుడు కనుక మనం వినాయక చవితి సందర్భంగా భక్తి శ్రద్ధలతో వినాయకు డిని పూజించాలి పరమ నిష్టతో ఆరాధిం చాలి. చదువుకున్న వారు గణపతినే పూజిస్తే మంచి ఫలితం కలుగుతుంది. 'ఓమ్ గం గణపతి' అన్న నామస్మరణతో గణపతిని ప్రసన్నం చేసుకోవాలి.

శుభకార్యాలు జరిగే ముందు వినాయకుడినే ప్రార్థిస్తారు చిత్తూరు జిల్లా కాణిపాకంలో వెలసిన నిజరూప గణపతి దర్శనం అవురూపం. ఈ ఆలయం అత్యంత ప్రసిద్ధి వహించినది. ఈ దైవం ముందు అనేకమంది ప్రమాణాలు చేసి మంచికి స్వాగతం పలుకుతారు మన దేశంలో గణపతి ఆలయాలు అనేకం వున్నాయి. తమిళనాడులో వీధి వీధికో గణపతి విగ్రహాలు మనకు కనిపిస్తాయి. అక్కడివారు ఉదయం లేవగానే గణపతిని ఆరాధిస్తారు. వినాయక చవితి పర్వదినం రోజు భక్తి శ్రద్ధలతో గణపతి పూజిస్తే సకల సౌభాగ్యములు సంప్రాప్తించగలవు. హేరంషభ గణపతి, విశ్వ గణపతి, దశభుజగణపతి, విద్యా గణపతి, మూషిక వాహనుడు, ఏక దంతాయ, ఇలా ఎన్నో నామదేయాలు గణపతికి అనేకం వున్నాయి. వాడవాడలా వినాయక చవితి విగ్రహాలు ఏర్పాటు చేసి రంగ రంగ వైభవంగా ఈ వేడుకలు జరుపుకోవడం మన తెలుగు వారి అనవాయితీ తెలుగువారి తొలి పండుగ ఈ వినాయక చవితి శ్రావణమాసంలో వచ్చే శుభ మంగళ కరమైన పండుగ ఈ వినాయక చవితి ఈ పండుగ చేసుకునే వారికి సకల శుభములు కలుగుతాయి. ఈ పండుగనాడు 'వినాయక వ్రతకల్పం' అనే పుస్తకం ప్రతీ ఒక్కరూ చదవాలి తెలుగింటి శుభకార్యాలలో ముందుగా పసుపుతో గణపతి ముద్ద చేసి పూజిస్తారు.దేవతల గణనాధుడు వినాయకుడు ఎక్కడైనా సరే శుభ కార్యములు జరిపితే



ముందుగా వినాయకుడిని ప్రార్థించాలి. పూజించాలి. మన ప్రాచీన సంస్కృతికి నిదర్శనం గణేష్ ఉత్సవాలు ప్రతీ ఏటా వైభవంగా జరిగే ఖైరతాబాద్ వినాయక చవితి వేడుకలు తెలంగాణా సంస్కృతికి మణిదీపం. ❑

ఆధ్యాత్మికం

ఆట



# యుఎస్ ఓపెన్‌లో రఫెల్ నాదల్ ఓటమి

**ఫ్రాన్సిస్ టియఫో చేతిలో పరాజయం**

**సిడ్నీ:** యుఎస్ ఓపెన్2022లో సంచలనం నమోదయింది. 22 గ్రాండ్‌స్లామ్స్ విజేత స్పెయిన్ బుల్ రఫెల్ నాదల్‌కు చుక్కెదురయింది. కెరీర్‌లో 23వ గ్రాండ్‌స్లామ్‌కోసం బరిలోకి దిగిన ఈప్రపంచరెండో ర్యాంకర్‌కు నాలుగోరౌండ్‌లో అనూహ్య ఓటమి ఎదురయింది. మంగళవారం జరిగిన పురుషుల ప్రీక్వార్టర్స్‌లో రఫెల్ నాదల్ 4:6, 6:4, 4:6, 3:6 తేడాతో అమెరికాకు చెందిన ఫ్రాన్సిస్ టియఫో చేతిలో పరాజయం పాలయ్యాడు. ఈ ఏడాది రుసగా రెండు గ్రాండ్‌స్లామ్స్ గెలిచి జోరుమీదున్న నాదల్‌కు ప్రధాన టోర్నీల్లో ఇదే తొలి ఓటమి. పేవమైన సర్వీసులతో పాటు అనవసర తప్పిదాలతో నాదల్‌మూల్యం చెల్లించాడు. తొలిసెట్‌నే కోల్పోయిన నాదల్ రెండోసెట్‌గెలిచి సమంచేసాడు. కానీ మూడోసెట్‌లోప్రత్యర్థిజోరును కట్టడిచేయలేకపోయాడు. దాంతో ఐదోసారి నాదల్‌సర్వీస్‌బ్రేక్‌చేసిన టియాఫో తన కెరీర్‌లో అతిపెద్ద విజయం సాధించాడు. వయసుమీదపడి కెరీర్ చివరిలో ఉన్న నాదల్ తిరిగి వచ్చే ఏడాది జరిగే ఆసీస్ ఓపెన్‌వరకూ ఉంటాడా అన్నది అనుమానమే. వరుసగాయాల బారినపడుతున్న నాదల్‌వరీరం కూడా అందుకు సహకరించడం లేదు.ఇక తన ఓటమిపై స్పందించిననాదల్ స్థాయిక తగ్గప్రదర్శన ఇవ్వలేకపోయానన్నాడు. తన ఓటమికి సాకులు వెదకాలనుకోవడం లేదన్నాడు. ప్రత్యర్థి తనకంటేమెరుగ్గా ఆడి విజయంసాధించాడన్నాడు. యుఎస్ ఓపెన్‌గెలిచి కెరీర్‌లో సెరెనా విలియమ్స్ 23 గ్రాండ్‌శ్లామ్‌లు సాధించిన ఆమెతో పాటుగా ఉండాలని భావించినా నాదల్‌కల కలగానే మిగిలిపోయింది. నాదల్‌పై విజయం సాధించిన డియఫో ఆనందంతో ఉక్కిరిబిక్కిరయ్యాడు. ఈ విజయానికి తన కళ్లల్లోనీళ్లు తిరుగుతున్నాయని, నేను ఇప్పటికీ నమ్మలేకపోతున్నానని, నాదల్‌ను నేను ఓడించానన్న విషయం చూస్తే నాకెరీర్‌లోనే ఇది తనకు అద్భుతమైన మ్యాచ్ అని భావోద్వేగానికి గురయ్యాడు.

# భారత్‌పై లంక విజయం

**ఫైనల్స్ అవకాశాలు సంక్లిష్టమే**

**ఆరు వికెట్ల తేడాతో శ్రీలంక విక్టరీ**



**దుబాయి:** పాకిస్తాన్‌తో జరిగిన ఉత్కంఠభరితమైన మ్యాచ్‌తరహాలోనే మంగళవారం భారత్ శ్రీలంక జట్లమధ్య జరిగిన మ్యాచ్ తీవ్ర ఉత్కంఠభరితంగా సాగింది. చిట్టచివరి ఓవర్‌లో మూడు బంతుల్లో మూడు పరుగులు అవసరమైన శ్రీలంక జట్టుకు ఒకేసారి బౌండరీసాధించడంతో మొత్తం లక్ష్యం ఛేదించింది. 195.5 ఓవర్లలో ఒక బంతి మిగిలి ఉండగానే నాలుగు వికెట్ల నష్టానికి 174 పరుగులుచేసి భారత్‌పై ఆరు వికెట్ల తేడాతో విక్టరీ నమోదుచేసింది. ఈ ఓటమితో ఇపుడు భారత్ భవిష్యత్తు అగమ్యగోచరంగా తయారయింది. చివరి ఓవర్‌లో దసున్ షనక, భానుక రాజపక్షలు జట్టును విజయతీరాలకు చేర్చారు. 18 బంతుల్లో 33 పరుగులుచేసిన దసున్‌శనక నాలుగు బౌండరీలు, ఒక సిక్స్‌కూడా సాధించాడు. అదేక్రమంలో భానుక రాజపక్ష 17 బంతుల్లో 25 పరుగులుచేసాడు. రెండు సిక్స్‌లు కూడా ఆయన ఖాతాలో వేసుకున్నాడు. ముందు బ్యాటింగ్‌కు దిగిన భారత్ జట్టు 8 వికెట్లనష్టానికి 173 పరుగులుచేసి శ్రీలంకకు 174 పరుగుల లక్ష్యం విధించింది. ఈ మ్యాచ్‌లోకూడా బౌలింగ్ వైఫల్యం కొట్టొచ్చినట్లు కనిపిస్తోంది. భారత్ బౌలర్ల ధాటికి శ్రీలంక బ్యాటర్లు చెదిరిపోతారనుకున్న ఫాన్స్‌కు భారత్ జట్టు నిరాశనే మిగిల్చింది. బౌలర్లు అర్షదీప్‌సింగ్, భువనేశ్వర్‌కుమార్‌లు తమ ప్రతిభకు పదునుపెట్టలేదన్న టాక్ వినిపించింది. శ్రీలంక ఓపెనర్లు నిశాంక 52 పరుగులు, కుశాల్ మెండిస్ 57 పరుగులుచేసి జట్టుస్కోరును ఓపెనర్లే సెంచరీ దాటించేసారు. కానీ ఒకే ఓవర్‌లో నిశాంకతోపాటు అసలంకను కూడా చాహల్ ఔట్‌చేసాడు. 110 సోకరువద్ద కుశాల్‌మెండిస్‌ను బోల్తాకొట్టించాడు. చివరిలో భానుక రాజపక్సె 25 పరుగులుచేసి నాటౌట్‌గా నిలిచాడు. దసున్‌షనక 33 పరుగులుచేసాడు. ఒక్క బంతి మిగిలి ఉండగానే నాలుగు వికెట్లనష్టానికి 174 పరుగులుచేసి జట్టును గెలిపించారు. కాగా ఈ మ్యాచ్‌లో చివరి ఓవర్‌లో శ్రీలంక విజయానికి ఏడు పరుగులు అవసరం అయితే అర్షదీప్‌సింగ్ వరుస యార్కర్లతో ఐదో బంతివరకూ మ్యాచ్‌ను తీసుకెళ్లాడు. డూ ఆర్ డై అన్నట్లు సాగిన ఈమ్యాచ్‌లో ముందు టాస్ ఓడి బ్యాటింగ్‌కుదిగిన భారత్‌జట్టులోకేవలం కెప్టెన్ రోహిత్‌శర్మ ఒక్కడే రాణించాడు. 41 బంతేలెకలపూ 72 పరుగులుచేసాడు. ఐదుఫోర్లు, నాలుగు సిక్స్‌లు సైతం తన ఖాతాలో వేసుకున్నాడు. రోహిత్‌కు తోడుగా సూర్యకుమార్ యాదవ్ 29 బంతుల్లో 34 పరుగులుచేసాడు. చివరిలో రవిచంద్రన్ అశ్విన్ ఏడు బంతుల్లో 15పరుగులుచేసి నాటౌట్‌గా నిలిచాడు. కొంతవరకూ భారత్‌మెరుగైన స్కోరునే రాబట్టింది. ఓపెనర్లుగా రోహిత్‌శర్మ, కెఎల్‌రాహుల్‌లు వచ్చినా ఆరుపరుగులకే రాహుల్ ఔట్ అయ్యాడు. ఎల్బీగా వెనుదిరిగాడు. విరాట్‌కోహ్లిని మధుశంక ఒక్కపరుగు చేయనీయకుండానే క్లీన్‌బౌల్డ్‌చేసాడు. దీనితో 13 పరుగులకే భారత్‌రెండు వికెట్లునష్టపోయింది. రోహిత్, సూర్యకుమార్‌లు ఇరువురూ కలిసి జట్టుకు 97 పరుగుల భాగస్వామ్యం ఇచ్చారు. అక్కడినుంచే భారత్ గాడితప్పింది. శ్రీలంక కెప్టెన్ దాసున్ షనక సూర్యకుమార్‌యాదవ్‌ను పెవిలియన్‌కు చేర్చాడు. ఒకదశలో భారత్ 200 పరుగుల మార్కు అందుకోగలదని భావించారు. ఇద్దరూ ఔట్ అయిన తర్వాత భారత్ ఇన్నింగ్స్ మొత్తం కుప్పకూలింది. పాండ్యా 17, రిషబ్‌పంత్ 17,. దీపక్ హుడా మూడు పరుగులతో ఘోరంగా విఫలం అయ్యారు. పంత్ ఆరంభంలో మూడుఫోర్లుకొట్టి టచ్‌లోకి వచ్చినా భారీ షాట్‌యత్నించి పెవిలియన్‌కు చేరాడు. ఇక చివరిలో రవిచంద్రన్ అశ్విన్ కొన్ని షాట్లు ఆడటంతో భారత్ 173 పరుగులుచేసింది. ఫైనల్‌కు చేరాలంటే తప్పక గెలవాల్సిన మ్యాచ్‌లో భారత్ ఓటమి పాలయింది. శ్రీలంక బౌలర్లలో దిల్షాన్ మధుశంక మూడు వికెట్లు తీయగా దసున్‌షనక చమిక కరుణరత్నెలు చెరో రెండు, మహీష్ థీక్షణ ఒక వికెట్ తీసారు. ఇక ఆసియాకప్ ఫైనల్‌రేసునుంచి భారత్ జట్టు దాదాపుగా నిష్క్రమించినట్లేనని చెప్పాలి. సూపర్‌ఫోర్‌లో వరుసగా పాకిస్థాన్, శ్రీలంకచేతిలో ఓడిన టీమిండియా ఇక ఆఫ్ఘనిస్థాన్‌తోమాత్రమే మ్యాచ్ ఆడాల్సి ఉంది.

## లంకమ్యాచ్‌కు ముందు కోహ్లి తికమకపోస్ట్!

**దుబాయి:** ఆసియాకప్‌కు ముందు ఫామ్‌లో లేని కోహ్లిటోర్నీలో మాత్రం దుమ్మురేపుతున్నాడు. వరుసగా రెండు అర్థశతకాలతో కమ్‌బ్యాక్ ఇచ్చినట్లే కనిపిస్తున్న కోహ్లిప్రస్తుతం టీమిండియా తరపునలీడింగ్‌రన్ స్కోరర్‌గా ఉన్నాడు. అయితే పాక్‌తో మ్యాచ్ ఓటమి అనంతరం మీడియాతోమాట్లాడుతూ పలు ఆసక్తికర వ్యాఖ్యలుచేసాడు. తాను కెప్టెన్సీ నుంచి పక్కకు తప్పుకున్నపుడు ధోనీ మినహా ఇతరులెవ్వరూ మెసేజ్‌చేయలేదని, ధోనితో తనకున్న ప్రత్యేక అనుబంధం వల్లనే ఇదిజరిగిందని అన్నాడు. కోహ్లి వ్యాఖ్యలు దుమారంరేపాయి. బిసిసిఐని టార్గెట్‌చేస్తూ కోహ్లి ఈవ్యాఖ్యలుచేశాడని కొందరు వెల్లడించారు. అయితే ఆతని వ్యాఖ్యలను కొందరు సమర్థిస్తే మరికొందరు విమర్శించారు. ఆ విమర్శించినవారిలో మాజీ క్రికెట్లు కూడా ఉన్నారు. ఇంకా ఏంమెసేజ్‌కావాలి అంటూ గవాస్కర్ కోహ్లిపై ధ్వజమెత్తాడు. అయితే ఈసమస్య ముగిసిపోకముందే కోహ్లి మంగళవారం లంకతో మ్యాచ్‌కు ముందు తన ఇన్‌స్టావేదికగా మరో పోస్టుచేసాడు. నువ్వు సంతోషంగా ఉన్నపుడు నీపక్కనున్నవాళ్లలో ఎవరు సంతోషించారో, నువు బాధలో ఉన్నసమయంలో నీబాధను ఎవరైతే పంచుకున్నారో వాళ్లకుమాత్రమే నీ గుండెల్లో పదిలమైన స్థానం ఉంటుందంటూ పేర్కొన్నాడు. కోహ్లి ఎవరిని ఉద్దేశించి ఈపోస్టుచేసాడో అర్థం కాలేదంటూ ఫాన్స్ తెగ తికమకపడ్డారు. భిన్నరీతుల్లో స్పందిస్తూ పోస్టులు వెల్లువెత్తించారు.





## పెళ్లితో ఒక్కటి కానున్న ప్రేమికులు

**రాహుల్ అతియాల వివాహానికి ఓకే**

**ముంబయి:** టీమిండియా క్రికెటర్‌కెఎల్‌రాహుల్ త్వరలోనేతన ప్రియురాలు అతియా శెట్టి ని పెళ్లాడుతున్నాడు. రాహుల్ అతియాలు ఎక్కడ పెళ్లాడాలన్న అంశంపై ఇప్పటికే ఒక నిర్ణయానికి వచ్చినట్లు సమాచారం. ఖండాలాలో సునీల్‌శెట్టికి చెందిన బంగ్లా జహాన్‌లో వీరిద్దరూ పెళ్లిబంధంతో ఒక్కటి కానున్నారని తెలుస్తోంది. స్టార్‌హోటల్‌లో వీలున్నప్పటికీ వీరిద్దరూ సొంత బంగ్లాలోనే వివాహంచేసుకోవాలనినిర్ణయించుకున్నట్లున్నారు. బాలివుడ్ నటుడు సునీల్‌శెట్టి కుమార్తె అయిన అతియాశెట్టి 2015లో హీరోసినిమాద్వారా బాలివుడ్‌లోకి వచ్చింది. మూడేళ్లకుపైగా రాహుల్‌తో ఆమె డేటింగ్‌చేస్తున్నారు. అతియాపుట్టినరోజు సందర్భంగా రాహుల్ తన అనుబంధాన్ని ఇన్‌స్టాద్వారా అధికారికంగా ప్రకటించాడు. రాహుల్ అతియాలుప్రస్తుతం బాంద్రా అపార్టుమెంట్‌లో కలిసి ఉంటున్నారు. రాహుల్‌వర్క్ షెడ్యూలుపరంగా స్పష్టత వచ్చాక పెళ్లి తేదీని ఫిక్స్‌చేసే అవకాశం ఉంది. ప్రస్తుతం ఆసియాకప్ జరుగుతుండగా తర్వాత ప్రపంచకప్ దక్షిణాఫ్రికా టూర్ ఆస్ట్రేలియా టూర్‌లున్నాయి. అయితే డిసెంబరుచివరివారంనుంచి జనవరి తొలివారం వరకూ ఎలాంటిపనులు పెట్టుకోవద్దని రాహుల్ అతియాలు తమ బంధువులు సన్నిహితులకు చెప్పారని తెలుస్తోంది.

# క్రికెట్ అన్నిఫార్మాట్లకు మిస్టర్ ఐపిఎల్ గుడ్‌బై!



**ముంబయి:** భారత క్రికెట్‌జట్టు సీనియర్‌ప్లేయర్ మిస్టర్ ఐపిఎల్‌గా గుర్తింపు పొందిన సురేష్ రైనా సంచలననిర్ణయం ప్రకటించాడు. క్రికెట్‌కు మొత్తంగా వీడ్కోలు చెప్పాడు. అన్ని ఫార్మాట్లక్రికెట్‌నుంచి తప్పుకుంటున్నట్లు వెల్లడించాడు. తన అధికారిక మైక్రో బ్లాగింగ్ ప్లాట్‌ఫామ్ ట్విట్టర్‌పై మంగళవారం ఈసమాచారం పోస్టుచేసాడు. ఐపిఎల్‌లోకూడా ఇకపై తాను ఆడటంలేదన్నాడు. ఐపిఎల్‌లో తనకు అవకాశం ఇచ్చిన సిఎస్కేకు కృతజ్ఞతలు చెప్పాడు. సచిన్ టెండూల్కర్, సౌరభ్ గంగూలీ, గౌతమ్ గంభీర్‌వంటి మాజీ క్రికెటర్లు ఆడుతున్న రోడ్‌సేఫ్టీ వరల్డ్‌సిరీస్‌కు తాను అందుబాటులో ఉంటానని సురేష్‌రైనా తేల్చిచెప్పాడు. ఈనెల 10వ తేదీ రోడ్‌సేఫ్టీ వరల్డ్‌సిరీస్ ఆరంభం అవుతుంది. దక్షిణాఫ్రికాలోజరిగే టి20 సిరీస్, శ్రీలంక యునైటెడ్ అరబ్ ఎమిరేట్స్ టోర్నమెంట్స్‌ఫ్రాంచైజీలు తనను సంప్రదిస్తున్నాయని, వాటిలో ఆడాలా వద్దా అనేది ఇంకా నిర్ణయించుకోలేదని తెలిపాడు. ఐపిఎల్‌లో సురేష్‌రైనాకు మంచి రికార్డు ఉంది. సిఎస్కేకు ఆతడుప్రాతినిధ్యం వహించాడు.2008లో తొలిసీజన్‌నుంచి ఆడాడు. 2020లో తప్పఅన్ని సీజన్లలో ఆతడు భాగస్వామి అయ్యాడు. వివాదాస్పద కారణాలతో యుఎఇనుంచి 2020లో స్వదేశానికి తిరిగి వచ్చేసాడు. ఐపిఎల్‌కెరీర్‌లో 205 మ్యాచ్‌లు 5528 పరుగులుచేసాడు. ఒక సెంచరీ, 39 అర్థశతకాలున్నాయి. 2013 ఐపిఎల్‌సీజన్‌లో అత్యధికంగా 548 పరుగులుచేసాడు. 13 ఏళ్లకెరీర్‌లో 18 టెస్ట్, 226 వన్డే ఇంటర్నేషనల్స్, 78 టి20 ఇంటర్నేషనల్స్ ఆడాడు. వన్డేల్లో 5615, టి20 ఇంటర్నేషనల్‌లో 1605 పరుగులుచేసాడు. కొంతకాలంగా క్రికెట్‌కు దూరంగా ఉంటూ వస్తున్నాడు. ఆతడు త్వరలోనే అన్ని ఫార్మాట్లక్రికెట్‌కు గుడ్‌బై చెప్పవచ్చంటూ వార్తలు వచ్చాయి. అందుకు అనుగుణంగానేతన నిర్ణయం ప్రకటించాడు.



## టి20 ప్రపంచకప్‌కు శక్తివంతమైన దక్షిణాఫ్రికా టీమ్

**15 మంది సభ్యులను ప్రకటించిన క్రికెట్ సౌతాఫ్రికా బోర్డు**

**జోహాన్స్‌బర్గ్:** టి20 ప్రపంచకప్ టోర్నీకి దక్షిణాఫ్రికా 15 మందితోకూడిన బలమైన జట్టునుప్రకటించింది. ఈఏడాది అక్టోబరు నవంబరునెలల్లో ఆస్ట్రేలియాలో టి20 ప్రపంచకప్ జరగనున్నది. అన్రిచ్‌నోర్జ్, కగిసోరబాడ, లుంగి ఎన్‌గిడి లాంటి భయంకరమైన పేసర్లను భాగంచేసింది. స్పిన్ విభాగంలో కేశవ్‌మహరాజ్, తబ్రైజ్ షమ్సీలతో ప్రత్యర్థిజట్లను బురిడీ కొట్టించాలనిచూస్తోంది. కెప్టెన్ టెంబా బవుమా ఎడమమోచేయి గాయం కారణంగా కొన్నాళ్లపాటు జట్టుకు దూరం అయిన సంగతి తెలిసిందే. గాయం నుంచి కోలుకున్న బవుమా తిరిగి జట్టులోకి వచ్చాడు. హిట్టింగ్ కుర్రాడు త్రిస్టన్ స్టబ్స్ టి20 వరల్డ్‌కప్‌లో చోటు దక్కించుకున్నాడు. మిడిల్ ఆర్డర్ మాస్ట్రో రాస్స వాన్‌డర్‌డుస్సేన్ ఈ జట్టుకు దూరం అయ్యాడు. ఇంగ్లండ్‌తోజరిగిన వన్డే సిరీస్‌లో గాయపడ్డ డుస్సేన్‌కు ఆరువారాల విశ్రాంతి అవసరం కావడంతో ఆతడు జట్టులోకి రాలేదు. లెఫ్టార్మ్ పేసర్ వేన్ పార్నెల్‌ను ఎంపికచేసారు. టి20 ప్రపంచకప్‌కు ముందు భారత్‌తో టి20 సిరీస్‌ను దక్షిణాఫ్రికా ఆడుతుంది. ఇండియాలోజరిగే ఈసిరీస్‌జట్టుకు మంచి సన్నాహకం అవుతుంది. టెంబా బవుమా, క్వింటన్ డీకాక్, రీజా హెండ్రిక్స్, హెన్రిచ్ క్లాసెన్, ఐడెన్ మార్క్‌రమ్, డేవిడ్‌మిల్లర్, కేశవ్‌మహరాజ్, డ్వైన్ ప్రియోటరియస్, త్రిస్టన్ స్టబ్స్, లుంగీ ఎన్కిగడి, అన్రిచ్‌నోర్జ్, వేన్ పార్నెల్, కగిసో రబాడా, రిలీ రొసొబ్సి, తబ్రెజ్ షమ్సీ, జోర్న్ ఫోర్టుయిన్, మార్కో జాన్సెన్, ఆండిలే ఫెహ్లుక్వాయోలు జట్టులో ఉన్నారు.

# సెన్స్‌హాక్‌లో రిలయన్స్ పెట్టుబడి

**ముంబై, సెప్టెంబరు 6:** వ్యాపార దిగ్గజం రిలయన్స్ ఇండస్ట్రీస్ మరో విదేశీ సంస్థతో భారీ డీల్ కుదుర్చుకుంది. అమెరికాలోని కాలిఫోర్నియాకు చెందిన సెన్స్ హాక్‌లో 79.4శాతం మెజారిటీ వాటాను కొనుగోలు చేసింది. దీని విలువ 32 మిలియన్ డాలర్లు. సెన్స్‌హాక్ ఇంక్ కంపెనీతో ఒప్పందాలు కుదుర్చుకున్నట్లు ఆర్‌ఐఎల్ మంగళవారం ప్రకటించింది. కాలిఫోర్నియాకు చెందిన సెన్స్‌హాక్, 2018లో స్థాపించబడింది. ఇది సౌరశక్తి ఉత్పత్తి పరిశ్రమకు సాఫ్ట్‌వేర్ బేస్డ్ మేనేజ్‌మెంట్ టూల్స్‌ను అందించే సంస్థ. ఆటోమేషన్‌ను ఉపయోగించడం ద్వారా సౌర ప్రాజెక్టు ఉత్పత్తిని వేగవంతం చేయడంలో సహాయపడుతుందని, ఎండ్-టు-ఎండ్ సోలార్ అసెట్ లైఫ్ సైకిల్‌ను నిర్వహించేలా నిరంతరమైన సేవలందించే సోలార్ డిజిటల్ ప్లాట్‌ఫారమ్‌ను అందిస్తుందని స్టాక్ ఎక్స్ఛేంజీలకు రెగ్యులేటరీ ఫైలింగ్‌లో రిలయన్స్ తెలిపింది. గ్రీన్ ఎనర్జీ రంగంలో విప్లవాత్మక మార్పులు తీసుకొచ్చేందుకు కట్టుబడి ఉన్నాయని రిలయన్స్ చైర్మన్, మేనేజింగ్ డైరెక్టర్ ముఖేష్ అంబానీ తెలిపారు. 2023 నాటికి 100 జిడబ్ల్యూ సౌరశక్తిని ప్రారంభించాలనే లక్ష్యంతో ఉన్నట్లు తెలిపారు. సెన్స్‌హాక్ సహకారంతో ఖర్చులను తగ్గించుకుని ఉత్పాదకతను పెంచుతామన్నారు. అలాగే రిలయన్స్ మద్దతుతో సెన్స్‌హాక్ అనేక రెట్లు వృద్ధి చెందుతుందని విశ్వసిస్తున్నామని అంబానీ పేర్కొన్నారు. మరోవైపు ఈ వార్తలతో మంగళవారం రిలయన్స్ షేర్లు పుంజుకున్నాయి.



## ఇన్‌స్టాగ్రామ్‌కు 32 బిలియన్ డాలర్ల ఫైన్



**న్యూఢిల్లీ, సెప్టెంబరు 6:** పిల్లల గోప్యత కోసం ఐర్లాండ్ రెగ్యులేటర్లు ఇన్‌స్టాగ్రామ్‌పై భారీ జరిమానా విధించారు. పిల్లల గోప్యత నిబంధనలను ఉల్లంఘించినందుకు ఇన్‌స్టాగ్రామ్‌కు 32 బిలియన్ డాలర్ల జరిమానా విధించింది. ఇన్‌స్టాగ్రామ్ పిల్లల ఫోన్ నంబర్‌లు, ఇ-మెయిల్ చిరునామాలకు సంబంధించిన నిబంధనలను ఉల్లంఘించిందని ఆరోపించారు. ఇది చాలా కాలంగా నడుస్తుండగా, దీనిపై ఇన్‌స్టాగ్రామ్‌కు భారీ షాక్ తగిలింది. నివేదికల ప్రకారం, కొంత మంది వ్యక్తులు ప్రొఫైల్ సందర్శనల వంటి విశ్లేషణాత్మక సాధనాలను యాక్సెస్ చేయడానికి వ్యాపార ఖాతాలను అప్‌గ్రేడ్ చేశారని ఆరోపించారు. ఇది వారి వ్యక్తిగత డేటాలో ఎక్కువభాగాన్ని పబ్లిక్‌గా చేసింది. ఇందులో ఫోన్ నంబర్‌లు, ఇ-మెయిల్ చిరునామాలు కూడా ఉంటాయి. ఇప్పుడు ఇన్‌స్టాగ్రామ్ మాతృ సంస్థ మెటా ఈ జరిమానాపై అప్పీల్ చేసేందుకు సిద్ధమైంది. అయితే రెగ్యులేటర్ల జరిమానాలను కంపెనీ ఎదుర్కోవడం ఇది మూడో సారి.

### వెన్‌కాబ్ ధరలు

Mobile No. 9849219870

| (రూ. కిలోకు) | (Rs. Per Kg) | |
|---|---|---|
| ఫామ్‌గేట్ | (Farmgate) | 106 |
| డ్రెస్స్‌డ్ | (Dressed) | 128 |
| విత్ స్కిన్ | (with skin) | 186 |
| స్కిన్‌లెస్ | (Skinless) | 211 |

# టాటా స్టాక్స్ దూకుడు

**ముంబై, సెప్టెంబరు 6:** దేశంలో టాటా గ్రూప్ అనేక వ్యాపారాలను నిర్వహిస్తోంది. సాధారణంగా మార్కెట్లో ఉన్న ఒక నానుడి ఏమిటంటే, ఏదైనా స్టాక్ కొంటే చాలా అది దీర్ఘకాలంలో తప్పకుండా మంచి రాబడులను అందిస్తుందని అంటారు. గత 6నెలల కాలంలో స్టాక్ మార్కెట్ హెచ్చుతగ్గులను చూస్తున్నాయి. కానీ ఈ కాలంలో టాటా గ్రూప్‌లోని కొన్ని షేర్లు మాత్రం అద్భుతమైన రాబడులను ఇచ్చాయి.టాటా పవర్ గత 6 నెలల్లో ఈ షేరు ధర 12శాతానికిపైగా పెరిగింది. ఈ కాలంలో కంపెనీ షేరు ధర రూ.216 నుంచి రూ.244 స్థాయికి చేరుకుంది. గత నెలో కంపెనీ షేర్ల ధరలు 6.90శాతం పెరిగాయి. కంపెనీ షేరు ధర రూ.341 పెరిగింది. ఈ సమయంలో కంపెనీ షేరు ధర రూ.1064 నుంచి రూ.1400 స్థాయికి చేరుకుంది. అంటే 6 నెలల్లో క్రితం ఈ స్టాక్‌లో ఇన్వెస్ట్ చేసిన పెట్టుబడిదారులకు దాదాపు 32శాతం రాబడి లభించింది. టాటా కెమికల్ లిమిటెడ్ గత కొంత కాలంగా తమ పెట్టుబడిదారులకు మంచి రాబడిని అందించాయి. అలా 6 నెలల్లో 30శాతానికిపైగా రిటర్న్లుల ఇచ్చిన కంపెనీల జాబితాలో టాటా కెమికల్స్ షేర్లు కూడా నిలిచాయి. పొజిషనల్ ఇన్వెస్టర్లకు కంపెనీ 32 శాతం రాబడిని ఇచ్చింది. అదే సమయంలో కంపెనీ షేర్లు 17శాతం పెరిగాయి. టాటా మోటార్స్ గత ఆరు నెలల్లో ఈ సంస్థ షేర్లు 16.66 శాతం పెరిగాయి. కంపెనీ షేరు ధర రూ.394 నుంచి రూ.459 స్థాయికి చేరుకుంది. అయితే గత నెల రోజులుగా ఇన్వెస్టర్లకు మేలు జరగలేదు. ఈ క్రమంలో కంపెనీ షేర్లు దాదాపు 2శాతం పడిపోయాయి. టాటా కన్స్యూమర్ షేరు కూడా పెట్టుబడిదారులకు 25శాతం కంటే ఎక్కువ రాబడిని ఇచ్చింది. కంపెనీ షేరు ధర రూ.659 నుంచి రూ.830కి పెరిగింది.



## వాణిజ్యం

# నష్టాల్లో ముగిసిన సెన్సెక్స్, నిఫ్టీ

**ముంబై, సెప్టెంబరు 6:** దేశీయ స్టాక్ మార్కెట్లు మంగళవారం స్వల్ప నష్టాల్లో ముగిసాయి. ఉదయం ఉత్సాహంగా ప్రారంభమైన సూచీలు కాసేపటికే నష్టాల్లోకి జారుకొని ఇంట్రాడే కనిష్టాలను నమోదు చేశాయి. అక్కడ కొనుగోళ్ల మద్దతుతో కోలుకున్న సూచీలు దాదాపు చివరి గంట వరకు స్వల్ప లాభాల్లో కొనసాగాయి. చివర్లో తిరిగి అమ్మకాలు జోరందుకున్నాయి. దీంతో చివరికి సెన్సెక్స్ 48.99 పాయింట్లు క్షీణించి 59,196.99 పాయింట్ల వద్ద నిలిచింది. నిఫ్టీ కూడా 10.20 పాయింట్లు పడిపోయి 17,665.80 పాయింట్ల నిలిచింది. డాలరుతో మారకంలో రూపాయి విలువ రూ.79.83 వద్ద స్థిరపడింది. ఎన్‌టిపిసి, భారతీఎయిర్‌టెల్, టాటా స్టీల్, రిలయన్స్, పవర్‌గ్రిడ్ కార్పొరేషన్, డాక్టర్ రెడ్డీస్, ఐసిఐసిఐ బ్యాంకు, సన్‌ఫార్మా, హెచ్‌సిఎల్ టెక్నాలజీ వంటి షేర్లు లాభాల్లో ముగిసాయి. బజాజ్ ఫిన్‌సర్వ్, మహీంద్రా అండ్ మహీంద్రా, బజాజ్ ఫైనాన్స్, కోటక్ మహీంద్రా బ్యాంకు, ఏసియన్ పెయింట్స్, నెస్లే ఇండియా, యాక్సిస్‌బ్యాంకు, మారుతి సుజుకి, ఐటిసి, అల్ట్రాటెక్ సిమెంట్స్, హెచ్‌డిఎఫ్‌సి వంటి షేర్లు నష్టాల్లో ముగిసాయి. డ్రీమ్ ఫోక్స్ షేర్లు మంగళవారం మార్కెట్లో లిస్టయ్యాయి. ఇష్యూ ధర రూ.326తో పోలిస్తే 56శాతం లాభంతో నమోదు కావడం విశేషం. ఇంట్రాడేలో 68శాతం పెరిగి రూ.550 వద్ద గరిష్టానికి చేరింది. చివరికి 41.84 శాతం దూసుకెళ్లి రూ.462.40 వద్ద నిలిచింది. తమిళనాడు మర్కంటైల్ బ్యాంకు ఐపిఒ షేర్లు రెండోరోజు 100 శాతం సబ్‌స్క్రైబ్ అయ్యాయి. మొత్తంగా ఇప్పటి వరకు 1.22 రెట్ల షేర్లను ఇన్వెస్టర్లు సబ్‌స్క్రైబ్ చేసుకున్నారు. దామోదర్ వ్యాలీ కార్పొరేషన్‌తో కలిసి ఎన్‌టిపిసి అనుబంధ సంస్థ ఎన్‌టిపిసి రెన్యూవబుల్ ఎనర్జీ, గ్రీన్ వ్యాలీ రిన్యూవబుల్ ఎనర్జీ అనే జాయింట్ వెంచర్‌ను ఏర్పాటు చేసింది. భవిష్యత్తులో ఇది పునరుత్పాదక ఇంధన పార్కులు, ప్రాజెక్టులను ఏర్పాటు చేసి నిర్వహించనుంది.



# డీమ్యాట్ ఖాతాలు 10 కోట్లు

**న్యూఢిల్లీ, సెప్టెంబరు 6:** డీమ్యాట్ ఖాతాల సంఖ్య దేశంలో శరవేగంగా పెరిగిపోతోంది. మరింత మంది రిటైల్ ఇన్వెస్టర్లు స్టాక్ మార్కెట్లోకి ప్రవేశిస్తున్నారనేందుకు నిదర్శనంగా మొత్తం డీమ్యాట్ ఖాతాల సంఖ్య 10 కోట్లను దాటింది. ఆగస్టులో కొత్తగా 22 లక్షల డీమ్యాట్ ఖాతాలు తెరుచుకోవడంతో వీటి సంఖ్య 10.05 కోట్లకు చేరింది. మన దేశంలో డీమ్యాట్ ఖాతాలు 2020 మార్చి నాటికి 4.09 కోట్లుగానే ఉన్నాయి. అదే సమయంలో కరోనా వైరస్ మహమ్మారి రాకతో స్టాక్ మార్కెట్లు భారీగా పతనం కావడం విశేషం. స్టాక్స్ చౌకగా లభిస్తుండడంతో పెట్టుబడులకు ఎక్కువ మంది ఇన్వెస్టర్లు ముందుకు వచ్చారు. ఫలితంగా నాటి నుంచి డీమ్యాట్ ఖాతాలు పెరుగుతూ పోతూనే ఉన్నాయి. దేశంలో డీమ్యాట్ ఖాతాలను ఆఫర్ చేసే డిపాజిటరీలు రెండే ఉన్నాయి. సిడిఎస్‌ఎల్, ఎన్ఎస్ డీఎల్. వీటిల్లో సిడిఎస్‌ఎల్ 7.16కోట్ల ఖాతాలో అతిపెద్ద సంస్థగా ఉంది. కరోనా మహమ్మారి కట్టడి నిమిత్తం విధించిన లాక్‌డౌన్‌ల సమయంలో చాలా మంది స్టాక్ మార్కెట్లపై మక్కువ పెంచుకున్నారు. ఖాళీ సమయం దొరకడం, ఇంటి నుంచి పని, బయటకు వెళ్లేందుకు అవకాశం లేకపోవడం, ఇంటర్నెట్ డేటా చౌకగా అందుబాటులోకి రావడం, బ్రోకరేజీ ఛార్జీలు తగ్గడం వంటి అంశాలు డీమ్యాట్ ఖాతాలు పెరగడానికి దోహదం చేశాయి. కుటుంబాల్లో పొదుపు పెరిగిన నేపథ్యంలో సెక్యూరిటీ మార్కెట్లను మదుపు మార్గంగా ఎంచుకుంటున్నారనడానికి డీమ్యాట్ ఖాతాలు పెరగడం ఓ నిదర్శనం అని సిడిఎస్‌ఎల్ ఎండీ, సిఇఒ నెహాల్ వోరా తెలిపారు.



# ఐపిఒకు వైభవ్ జ్యుయెల్లర్స్

**న్యూఢిల్లీ, సెప్టెంబరు 6:** దక్షిణాదిలో కార్యకలాపాలు సాగిస్తున్న ప్రముఖ జ్యుయెల్లరీ సంస్థ వైభవ్ జెమ్స్ అండ్ జ్యుయెల్లరీ లిమిటెడ్ త్వరలో ఐపిఒకు రానుంది. రూ.210 కోట్ల నిధులను సమీకరించేందుకు మార్కెట్ నియంత్రణ సంస్థ సెబీకి దరఖాస్తు చేసుకుంది. ఐపిఒలో భాగంగా ప్రమోటర్ సంస్థ అయిన గ్రంధి భరత మల్లిక రత్న కుమారికి చెందిన 43 లక్షల ఈక్విటీ షేర్లను ఆఫర్ ఫర్ సేల్ పద్ధతిన విక్రయించనున్నారు. ఐపిఒ ద్వారా సమీకరించిన మొత్తాన్ని 2023-24 ఆర్థిక సంవత్సరంలో 8 కొత్త షోరూమ్‌లు తెరిచేందుకు, వాటిలో వస్తువులు సమకూర్చుకునేందుకు ఉపయోగించనున్నట్లు డ్రాఫ్ట్ ప్రాస్పెక్టస్‌లో ఆ సంస్థ పేర్కొంది. విశాఖపట్నంలో కేంద్రంగా వ్యాపారం నిర్వహిస్తున్న వైభవ్ జ్యుయెల్లర్ సంస్థ 1994లో ప్రారంభమైంది. గ్రంధి భరత మల్లిక రత్నకుమారి, ఆమె తనయ గ్రంధి సాయి కీర్తన ప్రస్తుతం దీనికి యజమానులుగా వ్యవహరిస్తున్నారు. వైభవ్ జ్యుయెల్లర్స్ పేరిట బంగారు, వెండి, వజ్రాభరణాలను విక్రయిస్తున్నారు. 2021 ఆర్థిక సంవత్సరంలో కంపెనీ మార్కెట్ వాటా 14 శాతంగా ఉందని టెక్నోపాక్ నివేదిక పేర్కొంది.




Printed and Published by Gireesh Sanghi, CMD and Managing Editor on behalf of AGA Publications Ltd., at D.No. 396, Lower Tankbund, Hyderabad - 500 080 Phone : 2764 4999. Fax: 040-27642512, RNI No. 62142/95, Editor : *Damerla Sai Baba, *Responsible for selection of News under the PRB Act. Regd.: No.HSD/337/21-22 **Air Surcharge:** Delhi : 40 Ps.